RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్

తెలుగు దినపత్రిక

17 వ వసంతంలోకి దిగ్విజయంగా..

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు:8341110143 - 8919586239

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 206 | ఎడిటర్ : బి. వెంకటేశం | గురువారం, అక్టోబర్, 31, 2024 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

## గాంధీ కుటుంబం మాట ఇస్తే..

# నెరవేర్చి తీరుతుంది

## సీఎం రేవంత్ ఆసక్తికర వ్యాఖ్యలు...

- గాంధీ కుటుంబం హామీ శిలాశాసనమేనని వ్యాఖ్య
- అందరూ కష్టపడితేనే తనకు ఈ బాధ్యత వచ్చిందన్న సీఎం
- కుల గణనపై అవగాహన సమావేశంలో రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

***హైదరాబాద్,అక్టోబర్,30, తెలంగాణ పత్రిక: తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మరోసారి గాంధీ కుటుంబంపై పొగడ్తల వర్షం కురిపించారు. గాంధీ కుటుంబం మాట ఇస్తే హరిహరాదులు అడ్డు వచ్చినా అది నెరవేర్చి తీరుతుందని వ్యాఖ్యానించారు. గాంధీ కుటుంబం హామీ ఇస్తే అది వంద శాతం నెరవేరుతుందని, మాట ఇచ్చాక మరో చర్చకు తావుండదని అన్నారు. చర్చకు అవకాశం ఇచ్చారంటే వారు కాంగ్రెస్ పార్టీ ద్రోహులేనని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఎన్నో దశాబ్దాల ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చి సోనియా గాంధీ సఫలీకృతం అయ్యారని, ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా జనాలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని కొనియాడారు. తామంతా మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను నిలబెట్టే వారసులమని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.***

అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ కండువా కప్పుకున్న ప్రతి ఒక్కరిపైనా ఉందని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్టీ అజెండాతోనే ప్రజల్లోకి వెళ్లామని, పార్టీ విధానాన్ని అమలు చేయడమే ప్రభుత్వ విధానమని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. తనకంటూ ప్రత్యేక గుర్తింపు ఏమీ లేదని, కాంగ్రెస్ పార్టీనే గుర్తింపు ఇచ్చిందని అన్నారు. అందరూ కష్టపడితేనే తనకు సీఎం బాధ్యత వచ్చిందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. బాధ్యతగా పని చేస్తే కృషికి తగ్గ ఫలితం లభిస్తుందని పార్టీ శ్రేణులకు హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీని ఆచరించే క్రమంలో అభ్యంతరకరంగా వ్యవహరించిన ఎవరినైనా పార్టీ క్షమించబోదనిహెచ్చరించారు. పనిచేయాల్సిన బాధ్యత అధికారులపై కూడా ఉన్నప్పటికీ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు కూడా ప్రతీ క్షణం సమన్వయం చేసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ మేరకు గాంధీ భవన్‌లో బుధవారం జరిగిన కుల గణనపై



అవగాహన కార్యక్రమంలో రేవంత్ రెడ్డి మాట్లాడారు.

**తెలంగాణ నుంచే మోదీపై యుద్ధం**

నవంబర్ 31లోగా రాష్ట్రంలో కులగణన పూర్తి చేసి భవిష్యత్ యుద్ధానికి సిద్ధం కావాలని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. కుల గణనపై తెలంగాణ మోడల్ రాహుల్ గాంధీని ప్రధానిని చేసేలా ఉంటుందని సీఎం రేవంత్ విశ్వాసం వ్యక్తం చేశారు. తెలంగాణ నుంచే ప్రధానిమోదీపై యుద్ధం ప్రకటించాలని అన్నారు.తెలంగాణలో ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చాక సామాజిక,ఆర్థిక,రాజకీయ కులగణనచేస్తామని సెప్టెంబర్ 17న తుక్కుగూడ సభలో సోనియాగాంధీ కూడా ప్రజలకు మాటిచ్చారని ప్రస్తావించారు.




## కొండా సురేఖపై కేటీఆర్, నాగార్జున పిటిషన్ల కేసు...

# విచారణ వాయిదా

**కొండా సురేఖపై కేటీఆర్, నాగార్జున వేర్వేరుగా పరువునష్టం పిటిషన్ల దాఖలు**
**కొండా సురేఖ తరఫున న్యాయవాది గుర్మీత్ సింగ్ కోర్టుకు హాజరు**
**తదుపరి విచారణను నవంబర్ 13కు వాయిదా వేసిన కోర్టు**



**హైదరాబాద్,అక్టోబర్,30, తెలంగాణ పత్రిక:** నాగచైతన్య, సమంత విడాకులు,తదితర అంశాలపై తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యల మీద బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హీరో నాగార్జున వేర్వేరుగా దాఖలు చేసిన పరువు నష్టం దావా పిటిషన్లపై నాంపల్లి ప్రత్యేకకోర్టులో విచారణ జరిగింది. కొండా సురేఖ తరఫున ఆమె న్యాయవాది గుర్మీత్ సింగ్ కోర్టుకు హాజరయ్యారు. కోర్టు తదుపరి విచారణను రెండువారాలు వాయిదా వేసింది.తదుపరి విచారణ నవంబర్ 13వతేదీన జరగనుంది. తనపై నిరాధారఆరోపణలు చేసిన కొండా సురేఖపై చర్యలు తీసుకోవాలని కేటీఆర్ రూ.100 కోట్ల పరువు నష్టం దావా వేశారు. గత విచారణ సందర్భంగా నాంపల్లి ప్రత్యేకన్యాయస్థానంకేటీఆర్ వాంగ్మూలాన్ని నమోదు చేసింది.కేటీఆర్ మొత్తం23 రకాల ఆధారాలను కోర్టుకు అందించారు. అంతకుముందు,నాగార్జున, ఆయన కుటుంబ సభ్యులు వాంగ్మూలం నమోదు చేశారు.

## 25 లక్షల దీపాలతో.. దేదీప్యమానంగా వెలిగిపోతున్న అయోధ్య రామాలయం..



అయోధ్య,అక్టోబర్,30 : దీపావళి పండగకు ముందు ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య రామాలయం దేదీప్యమానంగా వెలిగిపోతోంది. దీపోత్సవ వేడుకల్లో భాగంగా ఇవాళ (బుధవారం) ఏకంగా 25 లక్షల మట్టి ప్రమిదల్లో దీపాలను వెలిగించారు. గిన్నీస్ రికార్డు సృష్టించాలనే లక్ష్యంతో ఇంత పెద్ద సంఖ్యలో దీపాలను వెలిగించారు. దీపోత్సవ్ వేడుకలతో పవిత్ర అయోధ్య నగరం ఆధ్యాత్మిక, సాంప్రదాయ, సాంస్కృతిక శోభను సంతరించుకుంది. మయన్మార్, నేపాల్, థాయ్‌లాండ్, మలేషియా, కాంబోడియా, ఇండోనేషియా ఈ ఆరు దేశాలకు చెందిన కళాకారులు పలు ప్రదర్శనలు చేశారు.

## పక్కనున్న వాళ్లు తనను ఫినిష్ చేయకుండా

# రేవంత్ రెడ్డి జాగ్రత్త పడాలి

- రేవంత్ రెడ్డి తన కుర్చీని కాపాడుకోవాలని సూచించిన హరీశ్ రావు
- మూసీ సుందరీకరణకు బీఆర్ఎస్ వ్యతిరేకం కాదని వెల్లడి
- రియల్ ఎస్టేట్ వ్యాపారానికి, పేదల ఇళ్ల కూల్చివేతకు వ్యతిరేకమన్న హరీశ్ రావు

**హైదరాబాద్,అక్టోబర్,30, తెలంగాణ పత్రిక:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుతన కుర్చీని కాపాడుకోవాలని... పక్కనున్న వాళ్లు తనను ఫినిష్ (రాజకీయంగా) చేయకుండా జాగ్రత్తపడాలని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు సూచించారు. తనసుదించేయ కుండా ఆయన అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ... మూసీసుందరీకరణకు తాము వ్యతిరేకం కాదని, కానీ రియల్ ఎస్టేట్ వ్యాపారానికి, పేదల ఇళ్ల కూల్చివేతకు వ్యతిరేకమన్నారు. మల్లన్నసాగర్ నిర్వాసితుల కాలనీని చూస్తే రాజమౌళి సినిమాను తలపిస్తుందన్నారు. మూసీ పరీవాహక బాధితులకు మల్లన్నసాగర్ బాధితులకు మించిన పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గచ్చిబౌలి భూముల్లో ఇళ్లు కట్టివ్వాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డిచెప్పినట్లు పాదయాత్రకు సిద్ధమని,హైదరాబాద్ నుంచి వాడపల్లి వరకు పాదయాత్ర చేద్దామని,అయితే రేవంత్ రెడ్డి సెక్యూరిటీ లేకుండా రావాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ పెట్టిన భిక్షతోనే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని పేర్కొన్నారు.



## జన్వాడ ఫామ్ హౌస్ కేసులో

# కీలక పరిణామం..

- విచారణకు హాజరైన రాజ్ పాకాల
- మోకిల పోలీసుల ఎదుట విచారణకు హాజరైన రాజ్ పాకాల
- జన్వాడ ఫామ్ హౌస్‌లో జరిగిన పార్టీ కేసు విషయమై ఆయనకు పోలీసుల నోటీసులు
- శనివారం రాత్రి తన ఫామ్ హౌస్‌లో పార్టీ నిర్వహించిన రాజ్ పాకాల...



**హైదరాబాద్,అక్టోబర్,30, తెలంగాణ పత్రిక:** జన్వాడ ఫామ్ హౌస్ కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల మోకిల పోలీసుల ఎదుట విచారణకు హాజరయ్యారు. తన న్యాయవాదితో పాటు ఆయన విచారణకు వచ్చారు. ఇటీవల పోలీసులు ఆయనకు పార్టీ కేసుకు సంబంధించి విచారించాలని నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. జన్వాడలోని రిజర్వ్ కాలనీలోని తన ఫామ్‌హౌస్‌లో రాజ్ పాకాల శనివారం రాత్రి పార్టీ నిర్వహించారు. అయితే, పెద్ద శబ్దాలతో ఈవెంట్ నిర్వహిస్తున్నట్లు సమాచారం మేరకు పోలీసులు ఫామ్‌హౌస్‌కు చేరుకుని సోదాలు నిర్వహించారు. ఆ సమయంలో 21 మంది పురుషులు, 14 మంది మహిళలను అదుపులోకి తీసుకున్నారు. 35 మందితో నిర్వాహకులు మద్యం పార్టీ నిర్వహించారు. దాంతో పోలీసులు డ్రగ్స్ పరీక్షలు నిర్వహించారు. ఆ పరీక్షల్లో రాజ్ పాకాల స్నేహితుడు విజయ్ మద్దూరి కొకైన్ తీసుకున్నట్లు తేలింది.

## జీఎస్టీ రిటర్న్‌లో మార్పులు.. వచ్చే ఏడాది నుంచి కొత్త రూల్స్..!

వచ్చే ఏడాది నుంచి జీఎస్టీ రిటర్న్‌లకు సంబంధించి నిబంధనలలో మార్పులు రానున్నాయి. ఇందులో భాగంగా 2025 ప్రారంభం నుండి జీఎస్టీ పన్ను చెల్లింపుదారులు రిటర్న్ దాఖలు చేసిన గడువు తేదీ నుండి మూడు సంవత్సరాల తర్వాత నెలవారీ, వార్షిక జీఎస్టీ రిటర్న్ ఫైల్ చేయలేరు. గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ నెట్‌వర్క్ (జీఎస్‌టీఎన్) తాజాగా జరిగిన సంప్రదింపులలో ఈ విషయాన్ని తెలిపింది. జీఎస్టీ అమ్మకాల రిటర్న్‌లతో పాటు, బకాయిల చెల్లింపు, వార్షిక రిటర్న్‌లు, టీసీఎస్ వసూలుకు సంబంధించిన రిటర్న్‌లకు కొత్త నిబంధన వర్తిస్తుందని పేర్కొంది.

## మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు...
## కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో రేవంత్ రెడ్డి

*మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్ జాబితాలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరు ఉంది. నవంబర్‌లో మహారాష్ట్ర, జార్ఖండ్ రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు ఒకే దఫాలో జరుగుతుండగా, జార్ఖండ్ ఎన్నికలు రెండు దఫాల్లో జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్ల జాబితాను విడుదల చేసింది.*

# బుడ్డాయిపల్లిలో గంజాయి కలకలం

- గంజాయి దొరకడం మొదటిసారి కాదు
- యువత పెడదారి పడతారు
- బంగారు భవిష్యత్తులో నాశనం అవుతాయి
- ఇలాంటి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**బుడ్డాయిపల్లి,అక్టోబర్,30,తెలంగాణ పత్రిక:** బుడ్డాయిపల్లి మండలంలోని బిజిలిపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని బుడ్డాయిపల్లి గ్రామంలో తెనుగు గోపాల్ అనే వ్యక్తి దగ్గర దాదాపుగా 300 గ్రాములు ఎండు గంజాయి పట్టుబడింది పక్క సమాచారం తో ఎక్సైజ్ అధికారులు సి.ఐ.బి. సాగర్ రెడ్డి దాడులు నిర్వహించారు ఎస్.ఐ.డి.విజయ్ కుమార్ ఎక్సైజ్ కానిస్టేబులు యం. సందీప్ రెడ్డిమరియు విక్రమ్ కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు సీ.ఐ. బి సాగర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఈ గంజాయి దొరికిన వ్యక్తిఎవరైతే ఉన్నారో తె నుగు గోపాల్ అతనిపై కేసు బుక్ చేస్తున్నట్టు సీ.ఐ.బి. సాగర్ రెడ్డి చెప్పుకొచ్చారు.వట్టిపల్లి మండలంలో దాదాపుగా ఈ నెల వ్యవధిలోనే అధిక సంఖ్యలో గంజాయి మొక్కలు లభిస్తు న్నాయి దీనిపై దృష్టి పెట్టిఎక్సైజ్ శాఖదాడులు నిర్వహించాలని ఈ గంజాయివల్ల యువత చెడిపోయే అవకాశాలు ఉన్నాయి యువత జీవితాలకు సంబంధించిన విషయం కాబట్టి ఎక్సైజ్ అధికారులు దీనిపై దృష్టి సారించి ఇలాంటి వ్యక్తులను కఠినంగా శిక్షించాలని మండలంలోని ప్రజలు కోరుకుంటున్నారు

ఇలా గంజాయి దొరకడం ఇదేమి మొదటిసారి కాదని అదే విధంగా విచ్చలవిడిగా గంజాయి పండి స్తున్న వారి సంఖ్య కూడా తగ్గకపోలేదు అలా ంటి వారిపై దృష్టి పెట్టి ఇలాంటి సంఘటనలు జరగకుండా చూసుకోవాలని పలు గ్రామాల ప్రజలు పిల్లల తల్లిదండ్రులు కోరుకుంటున్నరు గ్రామాల్లోని పిల్లలు సైతం గంజాయికి అలవాటు పడి వల్ల బంగారు భవి ష్యత్తును నాశనం చేసుకునే అవకాశాలు ఉంది ఇలాంటి వ్యక్తులను కఠినంగా శిక్షించి తగిన చర్యలు తీసుకోవాలి



# రైతులు దగా అవుతున్న పట్టించుకోని ప్రభుత్వం

-420అబద్దపు హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్..
- 60శాతం వరి ధాన్యం దళారుపాలవుతున్న నిర్లక్ష్యం ఎలా..
-రుణమాఫీ ఏది...రైతు భరోసా ఎక్కడ..?
-చిగురుమామిడి తహసిల్దార్ కార్యాలయం ముందు వరి ధాన్యం కుప్పలు పోసి బీఆర్ఎస్ నాయకుల మహా ధర్నా...



**చిగురుమామిడి,అక్టోబర్30(తెలంగాణ పత్రిక):**420అబద్దపు హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పూటకో మాట మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తుందని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి ధ్వజమెత్తారు. బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి తహసిల్దార్ కార్యాలయం ముందు టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో వరి ధాన్యం కుప్పలు పోసి మహాధర్న నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతులు కష్టించి పండించిన వరి ధాన్యాన్ని మిల్లులకు తరలించకుండా పరోక్షంగా దళారులకు వతస్తు పలుకుతున్నారని,దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రైతు ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలో 2లక్షల రుణమాఫీ, రైతు భరోసా అమలు ఏమైందని వారు ప్రశ్నించారు. వరి పంట చేతికి వచ్చిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తూతూ మంత్రంగా ప్రారంభించి వదిలేసారని, దీంతో రైతులు అరిగోస పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే 60శాతం వరి ధాన్యం దళారుల పాలైందని, మంత్రులు,అధికారులు,కాంగ్రెస్ నాయకులు ఏం చేస్తున్నారని వారు ప్రశ్నించారు.అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో పూర్తి వ్యతిరేకత మొదలైంది అన్నారు. మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ గత ప్రభుత్వంలో మంజూరు చేసిన రోడ్డుపనులకు మంత్రి భూమి పూజ చేశారని అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం నుండి రూపాయి కూడా రిలీజ్ కాలేదని స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఏమైనా నిధులు మంజూరు చేస్తే స్వేత పత్రం విడుదల చేయాలని, తాము చర్చకు వస్తామని వారు సవాల్ విసిరారు. ఎన్నికలకు ముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రశ్నిస్తే అర్థం లేని మాటలు మాట్లాడుతున్నారని కాంగ్రెస్ నాయకుల తీరుపై మండిపడ్డారు. విద్యుత్ రేట్లను పెంచాలని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తే, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో ఎక్కడికక్కడ ప్రజలతో కలిసి అడ్డుకున్నామని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇప్పటికైనా రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని లేనిపక్షంలోరైతులతో కలిసి రోడ్డు ఎక్కుతామని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, మండల రైతు సంఘం అధ్యక్షులు కొమ్మెర భూపతి రెడ్డి,సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి,మాజీ రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు పెనుకుల తిరుపతి,మాజీ కో ఆప్షన్ సభ్యుడు మక్బుల్ పాష,మండల నాయకులు దుడ్డేల లక్ష్మీనారాయణ,పెసరి రాజేశం,రాజిరెడ్డి,గ్రామ శాఖల అధ్యక్షులు ఆకవరం శివప్రసాద్, బోయిని రమేష్,బుర్ర తిరుపతి గౌడ్,పిల్లి వేణు, ఎస్కే సిరాజ్, కొమ్ము కొమురయ్య, శ్యామకూర సంపత్ రెడ్డి,తోడేటి శ్రీనివాస్,రావుల వెంకన్న,మాజీ సర్పంచులు జక్కుల రవీందర్, సన్నీల్ల వెంకటేష్,బోయిని శ్రీనివాస్,బెజ్జంకి లక్ష్మణ్,కొత్త కైలాసం,నాయకులు అన్నాడి మల్లికార్జున్ రెడ్డి,మహంకాళి కొమురయ్య,నాగెల్లి రాజిరెడ్డి, ఎండి సర్వర్ పాషా,సందీప్ రెడ్డి,ముక్కెర సదానందం,ఆకుల శ్రీనివాస్,చింతపుల తిరుపతి, బరిగేల సదానందం,సర్వవ్వలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ కు ఘన సన్మానం



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక):**–జిల్లా కేంద్రంలో లైంగిక నేరాలకు వ్యతిరేకంగా పిల్లలపై హత్యాచారం, రక్షణ (పోక్సో ) చట్టం కేసులను వేగవంతమైన విచారణ చేయడానికి ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక న్యాయస్థానానికి ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా బాధ్యతలు చేపట్టిన ఏ రాంబావ్ ను బుధవారం సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం సంఘం ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ కార్యాలయంలో ఆయనకు శాలువా కప్పి, స్వాతంత్ర సమరయోధుడు, నిజమైన దేశభక్తుడైన సుభాష్ చంద్రబోస్ చిత్రపటాన్ని బహుకరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బండవరపు జగన్, ఎస్ఆర్ఏ అధ్యక్షులు న్యాయవాది డా, రాజలింగు మోతె, సీనియర్ న్యాయవాదులు ఎండి సంధాని, మురళీకృష్ణ, ముల్కల కనకయ్య, జూనియర్ న్యాయవాదులు మోతె రవికుమార్, శ్రీలత, ఎస్ఆర్ఏ సభ్యులు ఆడెపు సురేందర్, డి వెంకట్, హనుమండ్ల రమేష్, వేల్పుల వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పత్తి మార్కెట్ ను సందర్శించిన వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం




గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, అక్టోబర్ 30, (తెలంగాణ పత్రిక): గజ్వేల్ పట్టణ శివారులో నిర్మించిన పత్తి మార్కెట్ ను బుధవారం గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు సందర్శించారు. ఈ సందర్భంగా గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, ఏఎంసి సెక్రటరీ జాన్ వెస్లీ, డైరెక్టర్లు కర్ణాకర్ రెడ్డి, నరసింహారెడ్డి, వహీద్, మహంకాళి శ్రీనివాస్, యాదయ్య, శ్రీనివాస్ గౌడ్, రామా గౌడ్, సూపర్వైజర్ మహిపాల్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్కెట్ ప్రహారిగోడ నిర్మాణాన్ని ఫినిషింగ్ చేసి మార్కెట్ భూమిని కాపాడి ఈ మార్కెట్ను త్వరలో పూర్తి స్థాయిలో వినియోగానికి తెచ్చే ప్రయత్నం చేస్తామని తెలిపారు. అలాగే రైతులు తాము పండించిన పత్తిని సిసిఐ కేంద్రంలోనే, వరిని ఐకెపి సెంటర్లో అమ్ముకోవాలని, దళారులను నమ్మి మోసపోవద్దని తెలిపారు. గజ్వేల్లో త్వరలో సీసీఐ కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు వారు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చాలి

- ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలి
- పోలీసులు రోడ్లపై ధర్నా చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గుచేటు
- రోజుకో నిరసనతో అట్టడుగుతున్న తెలంగాణ రాష్ట్రం
- సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్న రాష్ట్రం
- ప్రజా సమస్యలు రేవంత్ రెడ్డికి పట్టడం లేదు
- రేవంత్ రెడ్డిపై మండిపడ్డ వంటేరు ప్రతాప్ రెడ్డి



**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, అక్టోబర్ 30, (తెలంగాణ పత్రిక)** :ఎన్నికలప్పుడు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని బిఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి మండిపడ్డారు. బుధవారం గజ్వేల్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను, ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఎటుచూసిన ధర్నాలతో, రాస్తారోకోలతో, నిరసనలతో ప్రజలు రేవంత్ రెడ్డిపై మండిపడుతూ నిప్పులు కక్కుతున్నారని అన్నారు. భారతదేశ చరిత్రలో ఎప్పుడు కూడా పోలీస్ డిపార్ట్మెంట్ రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేయలేదన్నారు. అంతే కాకుండా సచివాలయాన్ని ముట్టడి దేశ చరిత్రలో ఎప్పుడు కాలేదన్నారు. కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్థ విధానాల వలన పోలీసులు రోడ్డు మీదికి వచ్చి ధర్నాలు నిరసనలు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గుచేటు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులకు ఇచ్చిన ఏక్ పోలీసు విధానం అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. పోలీసుల భార్యలు కూడా రోడ్డుమీదికి వచ్చి ధర్నాలు చేయడం రేవంత్ రెడ్డికి కనిపించడం లేదా అని ఆయన ప్రశ్నించారు. గత పది నెలల కాలంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని విధాలుగా విఫలమైందని అన్నారు. రాష్ట్రంలో రోజుకో ధర్నాతో, రోజుకో నిరసనతో తెలంగాణ రాష్ట్రం అట్టడుగుతుందన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్ రాక విద్యార్థులు రోడ్డు నెక్కడం, గురుకుల పాఠశాలలో బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ కోసం అభ్యర్థులు ధర్నాలు చేయడం, ఏఈఓలు ఉద్యోగులు ధర్నాలు చేయడం, హైడ్రా భయంతో నిరుపేద ప్రజలు రోడ్ల మీదికి రావడం, గ్రూప్ వన్ విద్యార్థులు ట్రిబుల్ ఆర్ నిర్వాసితులు రోడ్లకెక్కడం, ఇలా అన్ని వర్గాల ప్రజలు రోడ్లమీదకి వచ్చి ఆందోళన చేయవలసిన పరిస్థితి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని ఆయన మండిపడ్డారు. రేవంత్ రెడ్డి అనాలోచిత విధానాలు, ప్రణాళికల రూపకల్పన విఫలం కావడం వల్ల తెలంగాణ రాష్ట్రం సమస్యల సుడిగుండంలో పడిందన్నారు. రోజుకో డ్రామాతో డైవర్షన్ రాజకీయాలు చేస్తూ రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ లబ్ధి పొందుతూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందన్నారు. ప్రజా సమస్యలు రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టడం లేదని అన్నారు. డిఏలు రాకా ఉపాధ్యాయులు, రైతు రుణమాఫీ కాక రైతు భరోసా రాక అన్నదాతలు ఆవేదనలో ఉన్నారని ప్రతాప్ రెడ్డి అన్నారు. మసిపూసి మారేడు కాయ చేసేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ రేవ్ పార్టీ అనే కొత్త డ్రామాను తెరమీదికి తీసుకొచ్చి కేసీఆర్ కుటుంబాన్ని బద్నాం చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండ కడుతున్న హరీష్ రావుని, కేటీఆర్ ను ఎదుర్కొనే దమ్ము లేక రేవ్ పార్టీల పేరుతో మసిపొస్తూ రాజకీయ లబ్ధి పొందాలని రేవంత్ రెడ్డి చూస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ తెలంగాణ రాష్ట్ర ప్రజలు అన్ని గమనిస్తున్నారని తగిన సమయంలో కాంగ్రెస్ పార్టీకి రేవంత్ రెడ్డికి తగిన గుణపాఠం ప్రజలు చెప్తారని హెచ్చరించారు.

# ఆరోగ్య అవగాహన కల్పించాలి.. పరీక్షలు నిర్వహించాలి

## వైద్య ఆరోగ్య శాఖ సమీక్షలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక అక్టోబర్ 30:**రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల జిల్లాలోని ప్రజలకు ఆరోగ్య అవగాహన కల్పించాలని, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ దవాఖానల్లో డెలివరీలు, ఎయిడ్స్, టీబీ, కుష్టు తదితర కేసులపై క్షుణ్ణంగా చర్చించారు. జిల్లాలో ఎన్ని కేసులు నమోదు అయ్యాయి? వారికి ఎలాంటి వైద్య సేవలు, మందులు అందిస్తున్నారో ఆరా తీశారు. ఎయిడ్స్, టీబీ, కుష్టు నిర్ధారణకు కావాల్సిన కిట్లు, మందుల పై ఆరా తీశారు. జిల్లాలో మొత్తం టీబీ కేసులు 831, ఎయిడ్స్ కేసులు 550, కుష్టు కేసులు 14 ఉన్నాయని కలెక్టర్ దృష్టికి జిల్లా వైద్య అధికారి వసంత రావు తీసుకెళ్లారు.కేసులు ఎక్కడ నమోదు అవుతున్నాయి? కారణాలు ఏమిటి? నియంత్రణకు ఏమి చర్యలు తీసుకుంటున్నారో అడిగి తెలుసుకున్నారు. ప్రతి నెలా సమీక్ష నిర్వహించి, పురోగతి తెలుసుకోవాలని జిల్లా వైద్య అధికారిని కలెక్టర్ ఆదేశించారు. సాంస్కృతిక కళాకారులతో విద్యాలయాలు, రద్దీ ప్రాంతాలు, జాతర ప్రదేశాల్లో ఎయిడ్స్, టీబీ, కుష్టు వ్యాప్తి, డ్రగ్స్ వాడడంతోహా కలిగే ఇబ్బందులు, వ్యాధులు రాకుండా ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా ప్రభుత్వ దవాఖాన, ఏరియా ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లలో నిర్ధారణ పరీక్షలు చేయాలని ఆదేశించారు.ఇక్కడ జిల్లా వైద్య అధికారి వసంత రావు, డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ ఓలు రాజగోపాల్, రజిత తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ ను రద్దు చేయాలనీ బాన్సువాడ సబ్ కలెక్టర్ కు మెమోరాండం ఇచ్చిన మాల మహానాడు నాయకులు





**బాన్సువాడ ఆర్ సి అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక)**కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణ ప్రభుత్వ అతిథి గృహంలో సమావేశం అయిఅక్కడి నుండి బాన్స్ వాడ సబ్ కలెక్టర్ ఆఫీస్ కు వెళ్లిన నాయకులు ఎస్సీ వర్గీకరణ వెతిరేక పోరాట సమితి, మాలమహానాడు,నాయకులు ఎస్సీ ల వర్గీకరణ చేయాలంటూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును వెంటనే రద్దు చేయాలంటూ,అన్నదమ్ములు గా ఉన్న ఎస్సీ ఉప కులాలను వీడదీసి ఎస్సీ లు ఐక్యంగా ఉండకూడని రాజకీయ కుట్రలో భాగంగా సుప్రీం కోర్టు ను పక్కదోవ పట్టించే విదంగా కేంద్ర ప్రభుత్వం చేసిందని మాల మాలల ఉపకులాలకు అన్యాయం చేసిందంటూ మాలమహానాడు నాయకులు ఆరోపిస్తూ బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి కొప్పి శెట్టి ఎస్సీ వర్గీకరణ ను వెంటనే రద్దు చెయ్యాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర నాయకులు గైని ప్రవీణ్ కుమార్ బాన్సువాడ పట్టణ మాల మహానాడు అధ్యక్షులు మల్లూర్ సాయిలు నాయకులు దొనకంటి వినోద్ కుమార్,మేకల సాయిలు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నేర్రె నర్సింలు బాన్సువాడ మండల మాలమహానాడు నాయకులు దేశాయ్ పేట్ ప్రశాంత్ మన్నె చిన్న సాయిలు,ఇబ్రహీంపేట్ శివయ్యబేగరి డాక్టర్ సాయిలు,మన్నె,నాగభూషణం,పోచారం సాయిలుదొన,కంటి జగన్ మోహన్ నసుర్లబాద్మండల మాలమహానాడు నాయకులు తిమ్మాపూర్ నర్సింలు మద్దెల్ చెర్వు,గైని రవి బాలసాయిలు సంగేమ్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల నాయకులను కార్యకర్తలను సమానంగా చూసే నాయకుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్




**తెలంగాణ పత్రిక (వెల్గటూర్)** 30.10.2024 బుధవారంవెల్గటూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు పత్రికా సమావేశంలో మాట్లాడుతూ నిన్న సామాజిక మాధ్యమాల్లో ఒక గ్రామ మాజీ సర్పంచ్ భర్త తనను లక్ష్మణ్ కుమార్ పట్టించుకోవడంలేదని, పార్టీకి పనిచేసిన నాయకులకు తగిన గుర్తింపు లేదని సోషల్ మీడియా లో వీడియోను పోస్ట్ చేయడాన్ని తీవ్రంగా కాంగ్రెస్ నాయకులు ఖండించారు. లక్ష్మణ్ కుమార్ గతంలో ఓడిపోయిన, ఇప్పుడు గెలిచి ప్రభుత్వ విప్ గా ఉండి కూడా, అప్పుడు ఇప్పుడు ఒకేలా ఉండి పార్టీలో ఉన్నటువంటి అన్ని వర్గాల నాయకులను సమానంగా చూస్తూ ఎవరికి ఏ ఆపద వచ్చినా అర్ధరాత్రి అపరాత్రి అనకుండా స్పందించేటువంటి నాయకుడు లక్ష్మణ్ కుమార్ గారు, అలాంటి నాయకుడి మీద, మీ స్వార్థ రాజకీయాల కోసం, గ్రూపు రాజకీయాలకు తెరలేపే విధంగా కొంతమంది నాయకులు ప్రవర్తించడాన్ని వ్యతిరేకిస్తూ ఇంకోసారి ఇలాంటి చర్యలకు పాల్పడితే పార్టీ నుండి బహిష్కరిస్తామని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి, మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్, గుండాటి సందీప్ రెడ్డి ,పూదరి రమేష్, బందెల ఉదయ్ ,గంద్ర శ్రీకాంత్ రావు, మెరుగు నరేష్, గుమ్ముల వెంకటేష్, వేల్పుల రవి, జూపాక ప్రవీణ్, జనార్ధన్ ,నరేష్ ,తదితరులు పాల్గొన్నారు

# జన్మదినం సందర్భంగా 11వ సారి రక్తదానం చేయడం అభినందనీయం..

సంవత్సరానికి రెండుసార్లు రక్తదానం చేస్తూ
ఆదర్శంగా నిలుస్తున్న క్యాతం వెన్నెల సృజన్...
ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ మరియు రెడ్ క్రాస్
జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 30. తెలంగాణ పత్రిక**కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు క్యాతం వెన్నెల సృజన్ బుధవారం జన్మదిన సందర్భంగా 11వసారి ఏ పాజిటివ్ రక్తాన్ని ప్రభుత్వ రక్తనిధి కేంద్రంలో అందజేయడం జరిగిందని ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ప్రతి జన్మదినానికి రక్తదానం చేస్తూ ప్రాణదాతగా నిలుస్తున్న రక్తదాత క్యాతం వెన్నెల సృజన్ కు ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరఫున అభినందనలు తెలియజేశారు.ప్రతి ఒక్కరూ వారి జీవితాల్లో ప్రత్యేకమైన రోజులను పురస్కరించుకొని రక్తదానానికి ముందుకు రావాలని,ఒక రక్తదాత ఇచ్చే రక్తంతో ముగ్గురి ప్రాణాలను కాపాడవచ్చునని రక్తదానం ప్రాణదానం అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తు ఎరగాలని అన్నారు. దేశవ్యాప్తంగా సకాలంలో రక్తం అందక చాలామంది ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని మానవతా దృక్పథంతో రక్తదానానికి ముందుకు వచ్చి ప్రాణదాతలుగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది క్యాతం సిద్ధ రాములు,బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్ ప్రమోద్ కుమార్ లు పాల్గొనడం జరిగింది.

# తెలంగాణ పత్రిక

## సంపాదకీయం

### కృత్రిమ సంక్షిప్తం..

పుస్తకం మొత్తం చదవనక్కరలేకుండా కేవలం అట్టల వెనుక ఉన్నది చదివి కూడా 'సమీక్ష' రాయొచ్చునని... సాహిత్య ప్రపంచంలో ఒక జోక్. చదవడానికి బద్ధకించడం అనేది సర్వ మానవ సమస్య. మన సినిమా రూపొందుతున్నది దీని ఆధారంగానే కాబట్టి దీన్నొకసారి చదవమని 'ఎ కాక్ అండ్ బుల్ స్టోరీ'లో సినిమా నటుడి పాత్రధారికి దర్శకుడి పాత్రధారి ఒక పుస్తకం ఇస్తాడు. ఆ నూరు పేజీల భారీ పుస్తకాన్ని చదవలేక, అందులోని సారాంశం ఏమిటో తన భార్యను చెప్పమంటాడు నటుడు. అలాంటివాళ్ల కోసమే కాబోలు, పుస్తకాలు సంక్షిప్తంగా రావడం మొదలైంది. కాలం తెచ్చిన మార్పుల్లో వేగం ఒకటి. దేనిమీదా ఎక్కువసేపు ఎవరూ నిలబడటం లేదనేది అందరూ అంగీకరిస్తున్న మాట. ప్రయాణ సాధనాలు పెరిగి జీవితం వేగవంతం కావడానికీ, పాఠకులు చదవడం తగ్గిపోవడానికీ సంబంధం ఉంది. ఆ పెరిగిన వేగానికి తగినట్టుగా పాఠకులను శ్రోతలుగా మార్చడానికి ఆడియో బుక్స్ మార్కెట్ ప్రయత్నించింది. గంటల తరబడి ఉండే నవలలు యథాతథంగా రికార్డు చేస్తే ఖర్చుతో పాటు అసలుకే మోసం రావొచ్చు. అలా పుట్టినవే అబ్రిడ్జ్‌డ్ ఆడియో బుక్స్. హెలెన్ కెల్లెర్, ఎడ్గార్ అలెన్ పో, డైలాన్ థామస్ లాంటివారి రచనలు అమెరికాలో తొలుదొలుత ఆడియో బుక్స్‌గా వచ్చాయి. అలాగే అచ్చు పుస్తకాలు ఎన్నో కుదించుకుని అందుబాటులోకి వచ్చాయి. అలా కుదించడం వల్ల కొత్త పాఠకులు సాహిత్యంలో అందుబాటులోకి వచ్చారు. ఉదాహరణకు ఇలా వచ్చిన 'ఏడు తరాలు', 'గాన్ విత్ ద విండ్' లాంటి నవలల అనువాదాలు తెలుగులో ఎంతో ఆదరణ పొందాయి. ఎన్నో మేలిమి రచనలను 'పీకాక్ క్లాసిక్స్' ప్రత్యేకించి సంక్షిప్తంగా తెలుగులోకి అనువదింపజేసి ప్రచురించింది. సచిత్ర బొమ్మల భారతం, సచిత్ర బొమ్మల రామాయణం లాంటి పుస్తకాలు మనకు తెలియనివి కావు. పిల్లల కోసం, పిల్లలంత ఓపిక మాత్రమే ఉన్న పెద్దల కోసం ఎన్నో పుస్తకాలు ఇలా పొట్టిరూపాల్లో వచ్చాయి. పుస్తకాలను సంక్షిప్తం చేయడం దానికదే ఒక ఎడిటింగ్ స్కిల్. సారం చెడకుండా, టోన్ మారకుండా, 'అనవసర' వివరాలు లేకుండా కుదించడం చిన్న విషయమేమీ కాదు. రచయిత ఒక పదం వాడటానికి ఎంతగా ఆలోచిస్తాడో, దాన్ని తొలగించడానికి సంశ్లేషకుడు అంతే గింజుకుంటాడు. అలాంటి రంగంలోకి కృత్రిమ మేధ జొరబడటమే ఇప్పుడు సాహిత్య లోకంలో సంచలనమైంది. ఐఫోన్, ఐప్యాడ్ యూజర్ల కోసం జూలై నుంచి కొత్త ఏఐ యాప్ 'మాజీబుక్' అందుబాటులోకి వచ్చింది. ఆంగ్ల క్లాసిక్ రచనలను కుదించడం ఈ యాప్ ప్రత్యేకత. మాబీ డిక్, ఎ టేల్ ఆఫ్ టు సిటీస్, ద కౌంట్ ఆఫ్ మాంటె క్రిస్టో, క్రైమ్ అండ్ పనిష్మెంట్, డ్రాకులా, రాబిన్‌సన్ క్రూసో, ద త్రీ మస్కటీర్స్, ద పిక్చర్ ఆఫ్ డోరియన్ గ్రే, ద గ్రేట్ గాట్స్‌బీ లాంటి రచనలు ఇందులో ఉన్నాయి. ఇందులో అత్యధికం తెలుగులోకి అనువాదమైనవే. ఉదాహరణకు చార్లెస్ డికెన్స్ రాసిన 'ఎ టేల్ ఆఫ్ టు సిటీస్' ప్రారంభ వాక్యాలు ఉద్విగ్నభరితంగా ఉంటాయి. 'ఇట్ వాజ్ ద బెస్ట్ ఆఫ్ టైమ్స్, ఇట్ వాజ్ ద వరస్ట్ ఆఫ్ టైమ్స్.' ('అది ఒక వైభవోజ్జ్వల మహాయుగం, వల్లకాటి అధ్వాన్న శకంబీ రెండు మహానగరాలు– తెన్నేటి సూరి అనువాదం.) వీటిని, 'ఇట్ వాజ్ ఎ టైమ్ వెన్ థింగ్స్ వర్ వెరీ గుడ్ అండ్ వెరీ బ్యాడ్' ('అదొక చాలా మంచి చాలా చెడ్డల కాలం') అని ఏఐ కుదించిందని విమర్శకులు ఎత్తిపొడుస్తున్నారు. సంక్లిష్టమైన వాక్య సంచయనానికి లోనుకావడం బౌద్ధిక వృద్ధికి కీలకం అంటారు యూనివర్సిటీ ఆఫ్ బఫెలోకు చెందిన లింగ్విస్టిక్స్ ప్రొఫెసర్ కసాండ్రా జాకబ్స్. రచయితలు తమ పదాలను ఉద్దేశపూర్వకంగా ఎంచుకుంటారనీ, ఏఐ సరళీకృతం చేయడంలో అవి నష్టపోతాయనీ ఆమె చెబుతారు. కథకు సంబంధించిన అసలైన అంతరార్థం పోయి, అది తప్పుడు భావనకు దారితీయవచ్చని హెచ్చరిస్తారు. మరో రకమైన విమర్శ భాషకు సంబంధించినది. పొలిటికల్ కరెక్ట్‌నెస్, తటస్థ మాటల వాడకం పెరుగుతున్న నేపథ్యంలో, అలాగే శిక్షణ పొందివుండే ఏఐ 'సహజంగానే' రచనలోని అసలు మాటల స్థానంలో బోలు మాటలు చేర్చవచ్చు. కొన్నింటిని వివాదాస్పదమైన అంశాలుగా అది చూడవచ్చు. దాంతో రచనలోని భావోద్వేగ తీవ్రతకు తీవ్రనష్టం వాటిల్లుతుంది. అయితే, 'పుస్తకాలను, వాటి ఆలోచనలను ప్రజాస్వామీకరించడమే' తమ మిషన్ అని మాజీబుక్ సమర్థించుకుంటోంది. ఆంగ్లం నేర్చుకుంటున్నవారు, పిల్లలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఇంకా డిస్‌లెక్సియా, తీవ్ర ఏడీహెచ్‌డీ ఉన్నవారికి ఇవి ఉపకరిస్తాయని చెబుతోంది. 'రోబో' సినిమాలో 'చిట్టి రోబో' వందల పుస్తకాలను ఇట్టే స్కాన్ చేయగలుగుతాడు. పుస్తకాలు చదవాలి అనుకుంటూనే చదవలేకపోయే అందరి కల అది. తలగడగా పెట్టుకుంటే వాటికవే అక్షరాలు తలలోకి వెళ్లిపోతే బాగుంటుందని చిన్నతనంలో అనుకోనివాళ్లెవరు? అదంతా 'కృత్రిమ' ప్రపంచం. సహజ ప్రపంచంలో మనమే చదువుకోవాలి. సహజంగా చదవలేనప్పుడే కృత్రిమ సాయం అవసరం అవుతుంది. అయితే, రామాయణాన్ని ఆసాంతం చదవనూవచ్చు. కట్టె కొట్టె తెచ్చె అనేలా విషయమేమిటో తెలుసుకోనూవచ్చు.

# స్కాలర్ షిప్స్ ప్రభుత్వం పెట్టె బిక్ష కాదు - విద్యార్థుల హక్కు

**- ఏబీవీపీ కరీంనగర్ జిల్లా కన్వీనర్ పూసల విష్ణు**

**- అఖిల భారతీయ విద్యార్థి పరిషత్**



**హుజురాబాద్ అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక)**రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్స్ విడుదల చేయాలని ఏబీవీపీ హుజురాబాద్ నగర శాఖ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద విద్యార్థులతో కలిసి భిక్షాటన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా కన్వీనర్ పూసల విష్ణు మాట్లాడుతూ సంవత్సరాల తరబడి ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్స్ విడుదల చేయని కారణంగా దాదాపు 7,500 కోట్లకు పైగా పెండింగ్ లో ఉన్నాయని, నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దాటుతున్న పెండింగ్ బకాయిలను చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తూ పేద విద్యార్థుల జీవితాల పట్ల శాపంగా మారిందని మండిపడ్డారు. పేద విద్యార్థులకు సంజీవని వంటి ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ పథకానికి తూట్లు పొడుస్తూ విద్యార్థుల హక్కు అయినటువంటి రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను విడుదల చేయకపోవడం అనేది సిగ్గుచేటు,పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే దిశగా ప్రభుత్వం కుట్ర చేస్తుంది అన్నారు. డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ పూర్తిచేసిన వేలమంది విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ రాని కారణంగా యాజమాన్యాలు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లిస్తే కానీ సర్టిఫికెట్స్ ఇవ్వమంటూ విద్యార్థులను ఒత్తిడికి గురి చేస్తుంటే విద్యార్థులు మానసికంగా ఇబ్బందికి గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్న ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం బాధాకరం, ఒకవైపు రియంబర్స్మెంటు బకాయిలు చెల్లిస్తే తప్ప మేము కళాశాలలు నడపలేని స్థితిలో ఉన్నామని ప్రైవేటు యాజమాన్యాలు మొర పెట్టుకుంటున్నా రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందని మండి పడ్డారు తక్షణమే ఫీజు రియంబర్స్మెంట్స్ మరియు స్కాలర్ షిప్స్ విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులందరినీ కలుపుకొని మంత్రులను,ఎమ్మెల్యేలను ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు ఫీజు రియంబర్స్మెంట్ పైన ఆధారపడి నడిపిస్తున్న కళాశాలలు , మధ్యలోనే కళాశాల యాజమాన్యాలు చేతులెత్తే పరిస్థితి కనిపిస్తుంది. ఇటు యాజమాన్యానికి అటు ప్రభుత్వానికి మధ్యలో బలవుతున్నది మా విద్యార్థులే. డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ పూర్తి అయిన తర్వాత కూడా సర్టిఫికెట్ రాక ఒకవైపు ఉన్నత విద్యకు మరోవైపు ఉద్యోగ అవకాశాలు వచ్చినా కూడా సర్టిఫికెట్స్ లేని కారణంగా విద్యార్థుల జీవితాలు అంధకారంలోకి నెట్టి వేయబడుతున్నాయి. ప్రభుత్వాలు మారుతున్న విద్య వ్యవస్థ తీరు మారడం లేదు విద్యార్థుల జీవితాలు బాగుపడటం లేదు.ఉన్న విద్యాలయాలను విద్యావ్యవస్థను పటిష్ఠ పర్చాల్సిన ప్రభుత్వమే విద్యను అంధకారంలోకి నెట్టి వేస్తూ నూతనంగా ఇంటర్నేషనల్ స్కూల్స్ అంటూ యూనివర్సిటీలు అంటూ కొత్త హామీలతో చేతులు దులుపుకుంటుంది తప్ప ఇచ్చిన హామీలు మాత్రం అమలు చేయడం లేదు. ప్రభుత్వానికి విద్యారంగం పట్ల ఉన్న చిత్తశుద్ధి ఏంటో విద్యారంగానికి కేటాయించిన బడ్జెట్ లోనే అర్థం అవుతుంది. సంవత్సరాల తరబడి అధికారులకు వినతి పత్రాలు ఇస్తున్న, అనేక కార్యక్రమాలు చేస్తున్న ప్రభుత్వానికి మాత్రం చీమకుట్టినట్టు కూడా లేదు. ప్రభుత్వం ఇప్పటికైనా ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విద్యార్థుల యొక్క హక్కు అని గ్రహించి తెచ్చుకొని ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోస్కుల అజయ్, నగర సంయుక్త కార్యదర్శి రాయుడు, శివ, నగర ఉపాధ్యక్షులు అనురాగ్ అంజి నగర హాస్టల్స్ కన్వీనర్ అఖిలేష్ కో కన్వీనర్ జశ్వంత్ , రాజ్ కుమార్ , మనీ, రాఘవ, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ నగర్ కాలనీ పేదలకు పట్టాలు ఇవ్వండి,

**భగత్ సింగ్ నగర్ పేదలందరికీ పట్టాలు ఇవ్వాలి కాలనీకి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలి..సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు,**



**మేడ్చల్ జిల్లా (ప్రతినిధి/ ఉప్పల్ అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక**)మేడిపల్లి మండలం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ భగత్ సింగ్ నగర్ కాలనీలో సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో జె లక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి%ఒ% కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు పాల్గొనడం జరిగినది. సిపిఐ పార్టీ జెండా ఆవిష్కరణ చేసి గుడిసె గుడిసె సందర్శించి గుడిసె వాసులు పడుతున్న సమస్యలు తెలుసుకోవడం జరిగినది.తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ సర్వే నెం 48, భగత్ సింగ్ నగర్ కాలనీలో దాదాపు 20 సంవత్సరాల నుండి దాదాపు 150 పేద కుటుంబాలు నివాసం ఉంటున్నారని. వారిలో కొంతమందికి పట్టాలు ఇచ్చారని మిగతా వారికి సైతం తక్షణమే పట్టాలి ఇవ్వాలని కాలనీ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. మేడిపల్లి మండలంలో ప్రభుత్వ భూముల్లో కబ్జాలు చేసినటువంటి వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని మరియు మండలంలో ఉన్న చెరువుల వాటి యొక్క విస్తీర్ణము మరియు బఫర్ జోన్ మరి ఎఫ్ టి ఎల్ గుర్తించి కబ్జాలు చేసినటువంటి వాటిపై చర్యలు తీసుకోవాలని నాలాలపై కబ్జాలు చేసిన వారిని చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. మేడిపల్లి మండలంలో ఉన్న వక్ఫ్ బోర్డ్ సమస్యను సత్వర పరిష్కారం చేయాలని. ఆయన డిమాండ్ చేశారు. మండలంలో అనేక పార్క్ స్థలములు కబ్జాకి గురి అయ్యాయని వాటిని వెంటనే గుర్తించి ప్రజాప్రయోజనాలకు ఉపయోగించాలని కోరారు. సిపిఐ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్.బాలమల్లేష్ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని మరియు రాష్ట్రంలో బీసి కులగణన సర్వే చేయాలని జంట కార్పొరేషన్లలో మున్సిపల్ కార్మికుల జీతాలు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. మేడ్చల్ జిల్లా కార్యదర్శి డి జి



సాయిల్ గౌడ్ సహాయ కార్యదర్శి ఉమా మహేష్, డి హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఏసురత్నం,జిల్లా కార్యవర్గ సభ్యులు సిహెచ్ దశరథ, రచ్చ కిషన్, తోటపల్లి శంకర్, ఎస్ వెంకటేష్, జిల్లా ఏఐటీసి అధ్యక్షులు వి శ్రీనివాస్,ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ల లక్ష్మణ్, మండల కార్యదర్శి లు లొట్టి ఈశ్వర్, టీ యాదయ్య, బాచుపల్లి శ్రీనివాస్, డి.జి నరేంద్ర ప్రసాద్, జె రాములు గౌడ్, జైచంద్ర, సిపిఐ పార్టీ మండల నాయకులు వి.బి బాలరాజ్, దండు రమేష్, బాపరాజు, సిహెచ్ మాధవి, కే ప్రమీల, కే మహాలక్ష్మి, రొయ్యల గిరిజ, యూసుఫ్ బాబా, వి. స్వరూప, జి నాగరాజు, ఎండి అన్వర్, దండు మదర్, ఇస్తారి, సోమరాజు, ఎం కనకయ్య, పి ఆండాలు, సైదమ్మ, జ్యోతి, మహేశ్వరి, కమలమ్మ, రాజమ్మ, లక్ష్మమ్మ, భారతి, రమ, నాగమణి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నల్ల పోచమ్మ ఆలయ భూమిని కాపాడండి

**- గుండన్నపల్లి గ్రామస్తుల విజ్ఞప్తి**

**- ఆందోళన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు**

**- ఆలయ భూమిని దళారులు కబ్జా చేస్తున్నట్లు ఆరోపణ**

**- దశాబ్దాలుగా అదే భూమిలో నల్ల పోచమ్మకు పూజలు నిర్వహిస్తున్న గ్రామస్తులు**



**గజ్వేల్ నియోజకవర్గం (ప్రతినిధి, అక్టోబర్ 30, (తెలంగాణ పత్రిక)**:గజ్వేల్ మండల పరిధిలోని గుండన్నపల్లి గ్రామస్తులు తమ గ్రామ నల్ల పోచమ్మ ఆలయ భూమిని కాపాడాలంటూ బుధవారం ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన బీదరమైన తిరుపతమ్మ తన భూమిలోని కొంత భాగాన్ని నల్ల పోచమ్మ ఆలయానికి విరాళంగా ఇచ్చిందని, దశాబ్దాలుగా తిరుపతమ్మ వంశస్తుల నిర్వయం మేరకు నల్ల పోచమ్మ గ్రామ దేవతను అదే భూమిలోని ఓ ఉడుగు చెట్టు కింద ఏర్పాటు చేసి పూజలు చేస్తూ ప్రతి ఏటా మొక్కులు చెల్లించుకుంటున్నామని అన్నారు. ఇటీవల కొందరు దళారులు తిరుపతమ్మ భూమిని కరీంనగర్ కు చెందిన విద్యాసాగర్ కు విక్రయింపజేశారని, నల్ల పోచమ్మ ఆలయ భూమి కూడా తిరుపతమ్మ విక్రయించిందంటూ దళారులు గ్రామస్తులను ఇబ్బంది పెడుతున్నారన్నారు. వంద సంవత్సరాల నుండి తిరుపతమ్మకు చెందిన భూమిలోనే నల్ల పోచమ్మనూ పూజిస్తున్నామని, భూమిని విక్రయింపజేసిన రియల్ ఎస్టేట్ ఏజెంట్లకు కూడా ఈ విషయం తెలుసని, వారు కూడా ఇక్కడ పూజలు చేశారని చెప్పారు. తిరుపతమ్మ భూమి ఇచ్చిన కారణంగా ఆలయాన్ని పటిష్టంగా నిర్మించడం కోసం బేస్మెంట్ వరకు ఆలయ పనులు జరిగాయని, దళారులు వెంకటయ్య, వెంకటేశ్వరరావు, వేణు నల్ల పోచమ్మ భూమిని కబ్జాచేయాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. గజ్వేల్ సిఐ నల్ల పోచమ్మ ఆలయంలో ఉన్న ప్రదేశంకి వచ్చి గ్రామస్తులను భయభ్రాంతులకు గురి చేశారని, ప్రజా ప్రతినిధులు, నాయకులు నల్ల పోచమ్మ గ్రామ దేవత భూములను కాపాడాలని మాదగారి కుమార్, రంగయ్య, ఫణింద్రరావు, భీములు, హనుమంత్, సాయిలు గ్రామస్తులు కోరుతున్నారు.

# యువకుడిపై స్నేక్ గ్యాంగ్ అటాక్...

**కత్తితో చంపుతామని బేదిరింపు...**

**గాయాలతో ఆసుపత్రిలో చేరిన యువకుడు...**



**నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) అక్టోబర్ 30**నిజామాబాద్ నగరంలో యువకుడిపై స్నేక్ గ్యాంగ్అటాక్ చేసింది.తన అనుమతి లేకుండా గల్లిలోతిరగవద్దు అని పాతకక్షలతో యువకుడి పై స్నేక్‌గ్యాంగ్ లీడర్, మరి కొంతమంది కత్తి తీసికొపుతా అని బేదిరించి దాడి చేశారు.ఈ దాడిలో యువకుడు తీవ్రంగా గాయపడి పారిపోయి ప్రాణాలతో బతికి బయటపడ్డారు. యువకుడి తండ్రి ఫిర్యాదు మేరకు ఒకటవ టౌన్‌పోలిస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనమంగళవారం రాత్రి హబీబ్ నగర్ లో జరిగింది.నగరంలోని హబీబ్ నగర్ కు చెందిన యాసీన్‌పాషా స్థానిక ఒక ప్రైవేట్ ఒకేషనల్ కాలేజీలోచదువుతున్నాడు. మంగళవారం రాత్రి స్నేక్‌నోమాన్ మరో నలుగురు యాసీన్ పాషాను అడ్డుకున్నారు. అతనిని కత్తితో పోడిచింది దాడి చేశారు. యువకుడిని తల్లిదండ్రులు జిల్లాఆసుపత్రికి తరలించారు. యువకుడి తండ్రి పోలిసులకు ఫిర్యాదు చేశారు.

# పెళ్లి చేసుకుంటానని మోసం చేసిన ప్రియుడు

**ప్రియుడి ఇంటి ముందు ప్రియురాలు ధర్నా**



**బాన్సువాడ ఆర్ సి అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక)**నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గం లో ప్రేమించి పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి మోసం చేశాడంటూ ప్రియుడి ఇంటి ముందు ప్రియురాలు ధర్నాకు దిగింది నిజామాబాద్ కు చెందిన షేక్ ఫౌజియా సనా,రుద్రూర్ మండలం బొప్పాపూర్ కు చెందిన ముజ్జు గత కొన్ని నెలల నుంచి ఇరు కుటుంబాలకు తెలియకుండా ప్రేమించుకుంటున్నారు.ప్రియురాలు ఇటీవల ప్రియునితో పెళ్లి ప్రస్తావన తీసుకురావడంతో ముఖం చాటేయడమే కాకుండా ఏం చేసుకుంటావో చేసుకో పెళ్లి మాత్రం చేసుకోను అని చెప్పడంతో ప్రియురాలు తన కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం రుద్రూర్ మండలంలోని బొప్పాపూర్ గ్రామంలో ప్రియుడి ఇంటి వద్ద ధర్నాకు దిగింది.ప్రియురాలు చెబుతున్న వివరాల ప్రకారం తనకు ఇదివరకే పెళ్లయిందని తన భర్త దుబాయ్ కి వెళ్లి అక్కడే వేరొకరిని పెళ్లి చేసుకున్నాడన్న విషయం తెలుసుకుని ఆయనతో విడాకులు తీసుకున్నానని.ఇదివరకే నాకు ఇద్దరు పిల్లలు ఉన్నారని ఈ విషయం కూడా ముద్దుగు చెప్పానని పిల్లలను,నిన్ను తానే చూసుకుంటానని పెళ్లి చేసుకుందామని మాయ మాటలు చెప్పడంతో శారీరకంగా కూడా కలిసామని తీరా ఇప్పుడు ప్రెగ్నెన్సీ కన్ఫామ్ అయినతరువాత పెళ్లి చేసుకోను అని అంటున్నాడని న్యాయం జరిగేంతవరకు ఇక్కడి నుంచి కదిలేది లేదని ప్రియురాలు చెబుతుంది.పోలీసులు తమకు న్యాయం చేయాలని ఆమె కోరారు.

# మత్తు పదార్థాల వల్ల భవిష్యత్తు నాశనం చేసుకోకండి

**.ఐపీఎస్ చైతన్య**



శంషాబాద్ (ప్రతినిధి, అక్టోబర్ 30,తెలంగాణ పత్రిక..యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తు గురించి పునాదులు వేసుకోవాలని ఐపీఎస్ చైతన్య సూచించారు.శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ హౌస్ ఇన్స్పెక్టర్ కె.నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాచారం గ్రామ పరిధిలో గల ఒక ప్రైవేటు కాలేజీ లో యువత డ్రగ్స్, గంజాయి,ఇతర మత్తు పదార్థాలకు బానిసలు అవ్వడం వల్ల జరిగే దుష్పరిణామాలు వాటి గురించి అంటి డ్రగ్ అవేర్నెస్ ప్రోగ్రామ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పి. సాయి చైతన్య, ఐపీఎస్ , బి రాజేష్, డీసీపీ శంషాబాద్, కె. రామ్ కుమార్ అడిషనల్ డీసీపీ శంషాబాద్, కె ఎస్.రావు ఏసీపీ శంషాబాద్, హరిశ్చంద్ర రెడ్డి డీసీపీ , సుబ్బిరామిరెడ్డి డీసీపీ , శ్రీనివాస రావు ఇన్స్పెక్టర్, ఇతర పోలీస్ స్టేషన్ సిబ్బంది, కాలేజీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ విద్యార్థుల చేత డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతిజ్ఞ చేయించారు.

# కరెంటు చార్జీలను పెంచుద్దన్న టి జి ఈ ఆర్ సి,,,బిఆర్ఎస్ పార్టీ సంబరాలలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి /ఉప్పల్ అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక)** తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి హైదరాబాద్ వర్గాలకు కరెంట్ చార్జీలను పెంచుదిక్కరించడంతో పాటు, వివిధ వర్గాలకు కొత్తగా వేసే ఫిక్స్‌డ్ చార్జీలను పెంచాలని.. విద్యుత్ పంపిణీ సంస్థలు చేసిన ప్రతిపాదనలను టి జి ఈ ఆర్ సి తిరస్కరించింది. ఈ నిర్ణయం వివిధ వర్గాల ప్రజలకు ఊరటనిచ్చే నిర్ణయం, ఇది బి ఆర్ ఎస్ పార్టీ విజయం అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మల్లాపూర్ పార్టీ కార్యాలయం వద్ద సంబరాల్లో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బి సి లకు అన్యాయం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

### బి సి లకు అన్యాయం చేస్తే యుద్ధమే
### ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్

**హన్మకొండ జిల్లా ప్రతినిధి : అక్టోబర్ 30(తెలంగాణ పత్రిక)**ఇడబ్ల్యుఎస్, జి ఓ 29 రద్దు చేసి, కుల జనగణనపై స్పష్టత కోరుతూ హన్మకొండలో నిరసన దీక్షలో సంఘాల నాయకులుతర తరాలుగా అణచి వేయబడుతున్న బి సి సమాజాన్ని మరింత అణచి వేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో కుట్రలు చేస్తున్నారని, ఆ కుట్రలో భాగమే ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన ఇడబ్ల్యుఎస్ కు మద్దతు చేకూరే విధంగానే తెలంగాణ ప్రభుత్వం జి ఓ 29 ను తీసుకొచ్చిందని ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ అన్నారు. జి ఓ నెం. 29 రద్దు, ఇడబ్ల్యుఎస్ రద్దు, కుల జనగణన విధి విధానాలపై స్పష్టత కోరుతూ హన్మకొండ జిల్లా కేంద్రం జయశంకర్ పార్కు ధర్నా చౌక్ వద్ద ఆల్ ఇండియా ఒబిసి జాక్, తెలంగాణ పూలే యువజన సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో ఒక్క రోజు నిరసన దీక్షలో ఆయన పాల్గొని మాట్లాడారు. బి సి ల సమస్య దేశ వ్యాప్త సమస్య అని, ప్రపంచంలోనే అత్యంత పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో 60 శాతం జనాభా కలిగిన బి సి లు రాజకీయ అవకాశాలు లేక, రాజ్యాంగ పరమైన అవకాశాలు ఎంతో నష్టపోతున్నారని, స్వాతంత్రం వచ్చి 75 ఏండ్లు దాటినా బి సి కుల జనగణన జరపకుండా దేశాన్ని ఏలిన అన్ని పార్టీలు ద్రోహం చేస్తున్నారని అన్నారు. ఈ కార్య క్రమంలో పాల్గొన్న బి.సి పొలిటికల్ జాక్ కన్వీనర్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ ఇడబ్ల్యుఎస్, జి ఓ నెం. 29 రద్దు చేసి బహుజన సమాజానికి న్యాయం చేయకుంటే రానున్న రోజుల్లో దేశ వ్యాప్తంగా బి సి ఉద్యమం చేపట్టి రాజ్యాధికారం చేపడుతామని అన్నారు. బి సి హక్కుల సాధన ఉద్యమానికి అన్ని రకాలుగా అండగా ఉంటామని, బి సి ల ఐక్యత కోసం ముందుంటానని అన్నారు. ఈ కార్య క్రమంలో పాల్గొన్న తెలంగాణ పూలే యువజన సంఘాల సమాఖ్య అద్యక్షులు తాడిశెట్టి క్రాంతికుమార్ మాట్లాడుతూ జోడో యాత్రలో సామాజిక న్యాయం కోసం రాహుల్ గాంధీ చెప్పిన మాటలను నమ్మి బహుజన సమాజం కాంగ్రెస్ కు మద్దతుగా నిలిచిందని, తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కామారెడ్డి డిక్లరేషన్ ను మరచి పాలన కొనసాగిస్తుందని, జి ఓ 29 వల్ల బహుజన ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని అన్నారు. సమగ్ర కుల జనగణనపై స్పష్టమైన విధి విధానాలను రూపొందించి ప్రజా భిప్రాయ సేకరణ చేయాలని అన్నారు. కుల జనగణన జరిపి జనాభా దామాషా ప్రకారం కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్క్రమంలో పాల్గొన్న ఆల్ ఇండియా ఒబిసి జాక్ వైస్ చైర్మన్ పటేల్ వనజ మాట్లాడుతూ భారతదేశంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి బి సి లకు అన్యాయం చేస్తుందని, కేంద్ర ప్రభుత్వం జరపాల్సిన కుల జనగణనను కావాలనే రాష్ట్రాలపైకి నెట్టి బి సి లకు అన్యాయం చేస్తుందని అన్నారు. ఇడబ్ల్యుఎస్, మహిళా బిల్లు, రైతు చట్టాల ద్వారా బిజెపి బి సి లకు తీవ్ర అన్యాయం చేస్తుందని అన్నారు. స్వాతంత్రం వచ్చి 75 ఏండ్లు అయినా బి సి లకు రాజకీయ రిజర్వేషన్లు లేకపోవడం దుర్మార్గమని అన్నారు. మహిళా బిల్లులో బి సి కోటాకై, చట్ట సభల్లో బి.సి వాటాకై జరిగే పోరాటంలో బి సి మహిళలు పెద్ద ఎత్తున కదలి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ నిరసన దీక్షలో గొల్లపల్లి వీర స్వామి, నలుబాల రవి కుమార్, నారాయణ గిరి, నలబోల అమర్, తాటికొండ సద్గుణ, కోడిపాక దేవిక, ఎలవర్తి రాధక్క, పద్మజ దేవి, సరోజన, అశ్విని, తెలంగాణ కొమురయ్య, కర్రే చంద్రశేఖర్, అనిశెట్టి సాయితేజ, మామిడి రాకేష్, మాధవి, స్వప్నరాణి, సాత్విక, స్వప్న, ప్రసన్న, ధారబోయిన సతీష్, దొమ్మాటి ప్రవీణ్, కొండి కృష్ణ గౌడ్, రాసూరి రాజేష్, పెద్దోజు వెంకటచారి తదితరులు పాల్గొనగా విసికె పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జిలుకర శ్రీనివాస్, ఉద్యోగ సంఘాల నాయకుడు ధారం జనార్ధన్ బహుజన మహనీయులు మహాత్మా జ్యోతి రావుపూలే, సావిత్రి బాయి పూలే, డాక్టర్ బిఆర్ అంబేద్కర్, బి.పి మండల్ చిత్రాలకు, దీక్ష దారులకు పూల మాలలు వేసి దీక్షను ప్రారంభించగా జాతీయ బి సి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పులి శ్రీనివాస్ గౌడ్ నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేసారు. ఈ కార్య క్రమంలో డాక్టర్ చింతం ప్రవీణ్, సోమ రామమూర్తి, బి సి జాక్ చైర్మన్ తిరునహరి



శేషు, జాతీయ బి సి సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు బుట్టి శ్యాం యాదవ్, బి.సి ఇంటలెక్చువల్ ఫోరం నాయకులు ప్రొఫెసర్ గడ్డం భాస్కర్, గౌడ సంఘం రాష్ట్ర బొనగాని యాదగిరి గౌడ్, ముస్లిం మైనార్టీ నాయకులు నయీం, కె యు విద్యార్థి నాయకులు వీరాస్వామి, బి సి ఐక్య సంఘర్షణ సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి ఎదునూరి రాజమౌళి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తరాల సందీప్, వివిధ సంఘాల నాయకులు నేదునూరి రాజమౌళి, కందికొండ వేణుగోపాల్, ఏదురబోయిన రాజు యాదవ్, వళ్ళాల జగన్ గౌడ్, సూరం నిరంజన్, డేవిడ్, యుగెందర్ గౌడ్, పోలపల్లి రామమూర్తి, మాచర్ల శరత్ చంద్ర, శ్రావణ్, న్యాయవాదులు సాంబయ్య, సూర్య ప్రకాష్, రాజేందర్ కుమార్, దేవునూరి అన్వేష్, జె జె స్వామి తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

## జమ్మికుంటలో రోడ్లపైనే వాహనాల పార్కింగ్...

### - చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు...
### - తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు చేల్పూరి రాము...

**హుజురాబాద్ అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక)**జమ్మికుంట పట్టణంలో రోడ్లపైనే వాహనాలను పార్కింగ్ చేస్తున్నారని, జమ్మికుంట ప్రధాన రహదారి లో ఉన్న ప్రైవేట్ ఆస్పత్రుల వద్ద పార్కింగ్ కు అనువైన స్థలం లేకపోవడంతో ఆసుపత్రికి వచ్చే ప్రజలు రహదారుల పైనే తమ తమ వాహనం నిలుపుతున్నారని దీంతో ఆ రహదారి గుండా వెళ్తున్న వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలంగాణ రైతు సంఘం కరీంనగర్ జిల్లా కమిటీ సభ్యులు రాము అన్నారు. జమ్మికుంటలో బుధవారం రోజున మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే జమ్మికుంట పట్టణానికి వ్యాపారం కేంద్రంగా ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. నిత్యం వందలాది గ్రామాల ప్రజలు పలు అవసరాల నిమిత్తం జమ్మికుంటకు రాకపోకలు సాగిస్తుంటారని దీంతో జమ్మికుంట పట్టణంలో ఎక్కడ చూసినా వాహనాల రద్దీ ఎక్కువగా అనిపిస్తూ ఉంటుందని అన్నారు. జమ్మికుంట గాంధీ చౌక్ నుంచి మోత్కులగూడెం చౌరస్తా వరకు వాహనాల రద్దీ మరి ఎక్కువగా ఉంటుందన్నారు. ముఖ్యంగా నిత్యం రద్దీగా ఉండే రహదారి పక్కన పార్కింగ్ సౌకర్యం లేకుండా నిర్మాణం చేసుకున్న శ్రీరామ




మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కు వచ్చే వారు తమ వాహనాలను రోడ్లపైనే నిలుపుతుండడంతో ఆ రహదారుల గుండా ప్రయాణం సాగించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. మున్సిపల్ అధికారులు రోడ్లపై వాహనాలను నిలుపుతున్న విషయంపై అంటి ముట్టనట్లు వ్యవహరించడంతో పాటు పోలీస్ అధికారులు సైతం ట్రాఫిక్ నియంత్రణను గాలికి వదిలేయడంతో వాహనదారులు ఇష్టానుసారం వాహనాలను నడిరోడ్డు పైనే పార్కింగ్ చేస్తున్నారని అన్నారు. మున్సిపల్, పోలీస్ శాఖ అధికారులు స్పందించి రహదారిపై వాహనాలను పార్కింగ్ చేయకుండా నియంత్రిస్తే ఆ రహదారి గుండా ప్రయాణం సాగించే వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండే అవకాశం ఉంటుందన్నారు...

## రాష్ట్ర ప్రభుత్వం స్కాలర్షిప్,పీజురియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని

### బాన్సువాడ పట్టణంలోని స్మశానవాటికలోని సమాదికి వినతిపత్రం అందచేసిన (ఏ ఐ.ఎస్.బి- (బివి.వి ఎస్) విద్యార్థి సంఘాం నాయకులు బైరాపూర్ రవీందర్ గౌడ్,దత్తు,నిఖిల్ గౌడ్
### రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ %డ% పీజురియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి
### స్మశాన వాటికలోని సమాదికి వినతి పత్రం అందచేసిన (ఏ ఐ.ఎస్.బి - (బివి.వి ఎస్) విద్యారిసంఘాం నాయకులు

**బాన్సువాడ ఆర్ సి అక్టోబర్ 30 ( తెలంగాణ పత్రిక)**కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలో తెలంగాణ రాష్ట్రంలో గత మూడున్నర సంవత్సరాలుగా విద్యార్థులకు రూ.6 వేల కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని,వాటిని వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని (ఏ ఐ.ఎస్.బి),(బివి.వి ఎస్) విద్యార్థి సంఘాం నాయకులు బైరాపూర్ రవీందర్ గౌడ్,నిఖిల్ గౌడ్,దత్తు వారు డిమాండ్ చేశారు.ఈ సందర్బంగా వారు బాన్సువాడ పట్టణంలోని స్మశాన వాటికలోని సమాదికి వినతివత్రం అందచేశారు.మరియు స్కాలర్షివ్ %డ% పీజురియంబర్స్మెంట్ అందకపోవడంతో ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యే పరిస్థితి ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.నిధులు విడుదల చేసినట్లు బడ్జెట్ రిలీజ్



ఆర్డర్లు (బీఆర్ఓ) టోకెన్ నంబర్లు ఇస్తున్నారు తప్ప అవి విద్యార్థులు,ప్రిన్సిపాళ్ల బ్యాంకు ఖాతాల్లో జమ కావడం లేదని వారు అన్నారు.2021-22, 2022-23 విద్యా సంవత్సరాలకు సంబంధించిన పెండింగ్ బకాయిలతోపాటు ప్రస్తుత ఏడాది ఫీజు రీఎంబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయాలని,అవి రాకపోవడం వల్ల బోధన, బోధనేతర సిబ్బందికి వేతనాలు చెల్లించలేకపోతునరని వారు పేర్కొన్నారు.లేని యెడల మా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో అసెంబ్లీని ముట్టడించగలమని వారు హెచ్చరించారు.ఈ సమావేశంలో లిఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్, బీసీ విద్యార్థి సంఘాం ఉమ్మడి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దత్తు జిల్లా నాయకులు నిఖిల్ గౌడ్,బాన్సువాడ మండల అధ్యక్షులు రాఘవ,మహేందర్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.హెచ్.ఆర్సీ కన్నాయిగూడెం మండల అధ్యక్షులుగా సునార్కని శ్యామ్

### -ప్రధాన కార్యదర్శిగా వాసంపల్లి మధుకర్
### -రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఆదేశాల మేరకు నియామకం

**తెలంగాణ పత్రిక, ఏటూరునాగారం అక్టోబర్ 30:**-జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) కన్నాయిగూడెం మండల అధ్యక్షులుగా సునార్కని శ్యామ్,మండల ప్రధాన కార్యదర్శి వాసంపల్లి మధుకర్లను బుధవారం నియమించడం జరిగింది. జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ల భద్రయ్య ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు పెట్టేం రాజు అనుమతితో జాతీయ మానవ హక్కుల కమిటీ ములుగు జిల్లా నాయకులు గంపల శివకుమార్ ఆధ్వర్యంలో కన్నాయిగూడెం మండల కమిటీని కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కన్నాయిగూడెం మండల అధ్యక్షులుగా నియమితులైన సునార్కాని శ్యామ్ మాట్లాడుతూ రాష్ట్ర,జిల్లా కమిటీల ఆదేశాల మేరకు సంస్థ బలోపేతం కోసం,పేద



ప్రజల సమస్యల పరిష్కారం కోసం రాజ్యాంగ చట్టాలకు లోబడి నీతి నిజాయితీతో తనకిచ్చిన పదవిని విజయవంతంగా నిర్వహిస్తామని అన్నారు. తనుకు ఈ పదవి రావడానికి కృషిచేసిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య,జిల్లా అధ్యక్షులు పెట్టెం రాజు,జిల్లా ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాసచారి,రాష్ట్ర కమిటీ సభ్యులు కుంట ఏడుకొండలు,ములుగు జిల్లా ఎన్నికల ఇన్చార్జి కొడిపాక రవి,జిల్లా నాయకులు ఏటూరునాగారం మండల అధ్యక్షులు గంపల శివకుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యుత్ చార్జీల పెంపును ఈఆర్సి తిరస్కరించడంలో బిఆర్ఎస్... కీలకపాత్ర - మాజీ ఎంపీ నామ

**(తెలంగాణ పత్రిక ప్రతిని అక్టోబర్ 30):**-విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదనను విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్సీ) తిరస్కరించినందుకు గాను, రాష్ట్ర ప్రజలపై రూ. 18,500 కోట్ల భారం పడకుండా ఆపినందుకు విజయ సూచికగా రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కేంద్రాలు మరియు నియోజకవర్గాల్లో సంబరాలు జరపాలని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా సంబురాలు విజయవంతమైన నేపథ్యంలో, బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యుత్ చార్జీల పెంపును ఈఆర్సి తిరస్కరించడంలో బిఆర్ఎస్ కీలకపాత్ర పోషించిందని నామ పేర్కొన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు బిఆర్ఎస్ నాయకులు విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదనలను తిరస్కరించాలంటూ విద్యుత్ నియంత్రణ మండలిని కలిసి విజ్ఞప్తి చేయడంతోనే రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై మోపే 18,500 కోట్ల రూపాయల విద్యుత్ భారాన్ని ఈఆర్సి తిరస్కరించిందని తెలిపారు. గృహ వినియోగదారు పైన కూడా స్థిర చార్జీల పేరుతో విద్యుత్ భారం వేసేలా ప్రభుత్వం ప్రయత్నాలు చేసింది అన్నారు. ప్రస్తుతానికి, వ్యవసాయ రంగం నుంచి పారిశ్రామిక రంగం వరకు అన్ని రంగాలు సంక్షోభంలో



కూరుకుపోయాయిన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలోనే రాష్ట్ర రైతాంగానికి 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్తు, అలాగే పారిశ్రామిక రంగానికి 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేయడం జరిగిందన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల అధికారంలో ఉన్న సమయంలో, విద్యుత్ సంస్థలు ఛార్జీల పెంపు ప్రతిపాదనలు తెస్తే, పేద ప్రజలపై భారం వేసేందుకు అప్పటి సీఎం కేసీఆర్ దానికి అంగీకరించలేదని ఈ సందర్భంగా గుర్తు చేసారు.


## జమ్మికుంటలో రోడ్లపైనే వాహనాల పార్కింగ్...

### - చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు...
### - తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు చేల్పూరి రాము...





**హుజురాబాద్ అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక)**జమ్మికుంట పట్టణంలో రోడ్లపైనే వాహనాలను పార్కింగ్ చేస్తున్నారని, జమ్మికుంట ప్రధాన రహదారి లో ఉన్న ప్రైవేట్ ఆస్పత్రుల వద్ద పార్కింగ్ కు అనువైన స్థలం లేకపోవడంతో ఆసుపత్రికి వచ్చే ప్రజలు రహదారుల పైనే తమ తమ వాహనం నిలుపుతున్నారని దీంతో ఆ రహదారి గుండా వెళ్తున్న వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలంగాణ రైతు సంఘం కరీంనగర్ జిల్లా కమిటీ సభ్యులు రాము అన్నారు. జమ్మికుంటలో బుధవారం రోజున మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే జమ్మికుంట పట్టణానికి వ్యాపారం కేంద్రంగా ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. నిత్యం వందలాది గ్రామాల ప్రజలు పలు అవసరాల నిమిత్తం జమ్మికుంటకు రాకపోకలు సాగిస్తుంటారని





దీంతో జమ్మికుంట పట్టణంలో ఎక్కడ చూసినా వాహనాల రద్దీ ఎక్కువగా అనిపిస్తూ ఉంటుందని అన్నారు. జమ్మికుంట గాంధీ చౌక్ నుంచి మోత్కులగూడెం చౌరస్తా వరకు వాహనాల రద్దీ మరి ఎక్కువగా ఉంటుందన్నారు. ముఖ్యంగా నిత్యం రద్దీగా ఉండే రహదారి పక్కన పార్కింగ్ సౌకర్యం లేకుండా నిర్మాణం చేసుకున్న శ్రీరామ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కు వచ్చే వారు తమ వాహనాలను రోడ్లపైనే నిలుపుతుండడంతో ఆ రహదారుల గుండా ప్రయాణం సాగించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. మున్సిపల్ అధికారులు రోడ్లపై వాహనాలను నిలుపుతున్న విషయంపై అంటి ముట్టనట్లు వ్యవహరించడంతో పాటు పోలీస్ అధికారులు సైతం ట్రాఫిక్ నియంత్రణను గాలికి వదిలేయడంతో వాహనదారులు ఇష్టానుసారం వాహనాలను నడిరోడ్డు పైనే పార్కింగ్ చేస్తున్నారని అన్నారు. మున్సిపల్, పోలీస్ శాఖ అధికారులు స్పందించి రహదారిపై వాహనాలను పార్కింగ్ చేయకుండా నియంత్రిస్తే ఆ రహదారి గుండా ప్రయాణం సాగించే వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండే అవకాశం ఉంటుందన్నారు...


## ఘనంగా కొమరం భీమ్ వర్ధంతి



**తెలంగాణ పత్రిక, కన్నాయిగూడెం అక్టోబరు30:**-కన్నాయిగూడెం మండలంలోని ఐలాపురం గ్రామంలో కొమరం భీమ్ 84వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా కొమరం భీమ్ యూవజన సంఘం ప్రధాన కార్యదర్శి ఆలం నాగేష్ మాట్లాడుతూ భీమ్ దాదా 1990 సం"లో జన్మించి ఆదివాసులు ఎదురుకుంటున్నా సమస్యలను జిర్నించుకోలేక నిజం ప్రభుత్వంపై ఆదివాసులకు ప్రత్యేక చట్టాలు, జిఓలు చెయ్యాలని జెల్ జెంగిల్ జెమిన్ నినాదంతో స్వయం పతిపతి కావాలని విరోచ్చితంగా పోరాడి మన మధ్యలో లేకపోవడం బాధకారం భీమ్ దాదా పోరాటం ద్వారా వచ్చిన శాసనాల ద్వారా మన ఆదివాసులు సంతోష్యంగా గాలి పీల్చుకుంటున్నామని అన్నారు. ఆదివాసులకు సరైన మౌలిక సౌకర్యాలు అందకపోవటం వల్ల ఆదివాసులు అభివృద్ధికి నోచుకోలేకా పోతున్నామని ముఖ్యంగా మండల జిల్లా కేంద్రాలకు వెళ్లాలంటే మా ఐలాపూర్ గ్రామానికి సరైన రోడ్డు సౌకర్యం లేక పోవటం బాధకారం. స్వాతంత్ర్యం వచ్చి 75సంవత్సరాలు గడుస్తున్నా ,మా గ్రామాన్ని పట్టించుకునే ప్రభుత్వాలే కరువైయ్యాయి. సీఎం లు పీమ్ లు మారుతున్నా కానీ..

మా గ్రామానికి కనీసం నడవటానికి కూడా రోడ్డు నిర్మించని ప్రభుత్వాలు ఎందుకునని, ఇకనైనా మా గ్రామాని మౌలిక సౌకర్యాలు కలిపించకుంటే భీమ్ దాదా స్ఫూర్తితో మా ఊళ్ళో మా రాజ్యం ప్రకటిస్తూ త్వరలో మహా ఉద్యమాన్ని చేపడుతామని ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు సురేష్ ,లక్ష్మీనారాయుణ,శివ కుమారు,సాగర్,వంశీ,సమ్మయ్య,రవి గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ చరిత్రను చెరిపివేయడం అసంభవం

**- తెలంగాణ చరిత్రలో సువర్ణఅక్షరాలతో లిఖించదగిన పేరు కేసీఆర్**
**- గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్**



**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, అక్టోబర్ 30, (తెలంగాణ ప్రతినిధి):** ప్రాణ త్యాగానికి సిద్ధపడి తెలంగాణ సాధించిన కేసీఆర్ పేరును తెలంగాణ చరిత్రలో సువర్ణఅక్షరాలతో ప్రజలు లిఖించారని, కేసీఆర్ పేరును చెరిపివేయడం ఎవరి తరం కాదని గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. గజ్వేల్ లో బుధవారం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం చేసిన వ్యాఖ్యలు ఆయన అవివేకానికి నిదర్శనం అన్నారు. దశాబ్దాల ప్రజల ఆకాంక్షను నేరవేర్చి ప్రజలకు తెలంగాణ రాష్ట్రాన్ని అందించిన కేసీఆర్ కు ప్రజలు పాలనావకాశం అందిస్తే దక్షతతో పది సంవత్సరాలు పాలన అందించిన ఆయన తెలంగాణ ప్రజల హృదయాల్లో చెరగని ముద్రను వేసుకున్నారని అన్నారు. కేసీఆర్ తెలంగాణ ఉద్యమంలో అనేక సందర్భాల్లో ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా పదవులను తృణ ప్రాయంగా వదిలి ఉద్యమాన్ని నిర్మించిన గొప్ప నాయకుడని అదే సందర్భంలో రేవంత్ రెడ్డి సమైక్యవాద నాయకులకు అడుగులకు మడుగులు ఒత్తాడని అన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించడమే కాకుండా తెలంగాణ రాష్ట్రం నిలదొక్కుకునే విధంగా బలమైన పునాదిని ఆయన ఈ రాష్ట్రంలో వేశారని అన్నారు. ఆకలి చావులకు, ఆత్మహత్యలకు నిలయంగా ఉన్న తెలంగాణ ప్రాంతాన్ని ఆకుపచ్చగా మార్చి భారత దేశానికి ధాన్యాగారంగా మార్చిన ఘనత కేసీఆర్ ది అన్నారు. కరెంట్ కోతలతో అల్లాడిన ఈ రాష్ట్రాన్ని 24గంటలు కరెంట్ ఇచ్చే వెలుగుల ప్రదేశంగా మార్చింది కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. అద్భుతమైన పరిపాలనా దక్షతతో దేశంలోనే అనేక విభాగాల్లో అవార్డులు పొందే రాష్ట్రంగా తీర్చిదిద్దిన మాట వాస్తవం కాదా ఇలా చెప్పుకుంటూ పోతే అనేక రంగాల్లో కేసీఆర్ ఆనవాళ్లు అడుగడుగునా తెలంగాణలో కనిపిస్తాయని వాటిని చెరిపివేయడం రేవంత్ రెడ్డికి కాదుకదా ఎవ్వరికీ సాధ్యం కాదన్నారు. అసలు కేసీఆర్ లేకుంటే తెలంగాణ రాష్ట్రమే లేదని రాష్ట్రం లేకుండా రేవంత్ రెడ్డి ఇంకో పది జన్మలెత్తినా ముఖ్యమంత్రి కాలేక పోయేవారని అన్నారు. తెలంగాణ చరిత్రను తొవ్వితే ప్రజల హృదయాల్లో ఆకాశం అంత ఎత్తులో కేసీఆర్ ఉంటే తెలంగాణ ప్రజల ఆకాంక్షకు వ్యతిరేకంగా ఉద్యమకారుల మీదికే రైఫిల్ పట్టుకొని తిరిగిన రేవంత్ రెడ్డి ఉద్యమ ద్రోహిగా మిగిలిపోయారని అన్నారు. ప్రజలు పాలించే అవకాశం ఇచ్చింది బాగా పనిచేస్తా అని నువ్వు ఇచ్చిన మోసపూరిత హామీలను నమ్మి తప్ప నీ మీద ప్రేమతో కాదనే విషయాన్ని రేవంత్ రెడ్డి గుర్తు పెట్టుకోవాలని, సంవత్సరం తిరగకుండానే తెలంగాణ ప్రజల్లో రేవంత్ రెడ్డి మోసాలాన్ని తెలిపోతున్నాయని అన్నారు. రేవంత్ రెడ్డి లాంటి వాళ్ళు ఎంతమంది ప్రయత్నించినా కేసీఆర్ ఆనవాళ్ళను, పేరును, చరిత్రను చెరిపివేయలేరని కేసీఆర్ ఆత్మ తెలంగాణ అని కేసీఆర్ అంటే తెలంగాణ ప్రజలకు ప్రాణమనే సత్యాన్ని రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలని వాటిని ఎవ్వరు వేరు చేయలేరని అన్నారు.

## చెడుపై మంచి సాధించిన విజయానికి దీపావళి ప్రతీక - మాజీ ఎంపీ నామ

**దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన - మాజీ ఎంపీ నామ**



**(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా అక్టోబర్ 30):-**ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి అనేది కుల, మత, వర్గాలకు అతీతంగా సమైక్యంగా జరుపుకునే దివ్య దీప్తుల పండుగ అని పేర్కొన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా దీపావళి పండుగ జరుపుకోవడం మన భారతీయ సంప్రదాయం అని ఆయన వివరించారు. ఈ దీపావళి ప్రతీ ఇంటా వెలుగులు నింపాలని, ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని, ప్రజలంతా సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రజలందరు ఈ పండుగ పర్వదినాన్ని ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని సూచించారు. టపాసులు కాల్చే సమయం లో తగు జాగ్రత్తలు పాటించాలని ఆయన ప్రజలకు సూచించారు.

## ఖమ్మం మూడవ డివిజన్ కార్పొరేటర్ మళ్ళీ ఇది జగన్ అంతిమయాత్రలో పాల్గొన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు!



**(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా అక్టోబర్ 30):-**గత రెండు రోజుల క్రితం హైదరాబాదులో గుండెపోటుతో మరణించినా ఖమ్మం కార్పొరేషన్ మూడవ డివిజన్ కార్పొరేటర్ స్వర్గీయ మలీద్ జగన్ గారి భౌతిక దేహానికి నివాళులు అర్పించి అంతిమయాత్రలో పాల్గొని పాడే మూసిన రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు మరియు జిల్లా కాంగ్రెస్ నాయకులు

# అనుమతులు లేని బహుళ అంతస్తుల నిర్మాణం

**అక్రమ నిర్మాణాలు కూల్చేది ఎన్నడో?? పట్టించుకోని కేసముద్రం గ్రామ పంచాయతీ అధికారులుసంవత్సరాలుగా సాగుతున్న అక్రమ నిర్మాణ సమస్యనోటీసులతో చేతులు దులుపుకుంటున్నారు... చేతులు తడిపినందుకేనా అనే అనుమానాలు?**




**కేసముద్రం ప్రతినిధి, అక్టోబర్ 30( తెలంగాణ పత్రిక)** కేసముద్రం మండల కేంద్రం లో అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. ఇది అధికారుల అలసత్వమా? నిర్లక్ష్యమా? లేక అక్రమ నిర్మాణదారుల బరితెగింపులా అనీ కేసముద్రం పట్టణ ప్రజలు ముక్కున వెలుసుకుంటున్న పరిస్థితి నెలకొంది. ఒక సామాన్యుడు రెండు గదుల గృహ నిర్మాణం చేపట్టాలంటే పర్మిషన్ల పేరుతో గ్రామ పంచాయతీ కార్యాలయం చుట్టూ చెప్పులు అరిగేలా తిప్పించుకునే అధికారులు అదే బడా వ్యాపారస్తుల నిర్మాణ సముదాయలకు ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే నిర్మాణాలు పూర్తి అవుతున్నాయి. యాదేచ్ఛకంగా అధికారుల కళ్ళేదుట బహుళ అంతస్తుల అక్రమ నిర్మాణాలు నిర్మించినా కూడా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల అనేక అనుమానాలకు తావిస్తుంది..వివరలోకి వెళితే కేసముద్రం మండల కేంద్రం నడిబొడ్డున మార్కెట్ రోడ్ లో భద్రకాళి టెక్స్టైల్స్ షాపింగ్ కాంప్లెక్స్ జి ప్లస్ టు అనుమతులు పొంది పంచాయతీరాజ్ చట్టం - 2018 నియమ నిబంధనలను అతిక్రమించి జి ప్లస్ టు ఉన్న నిర్మాణాన్ని బహుళ అంతస్తుల ఐదు పోర్లతో నిర్మాణం చేపట్టి ఎలాంటి ఫైర్ సేఫ్టీ రూల్స్ పాటించకుండా నిర్మాణం చేపట్టారు.అట్టి ప్రదేశంలో అంత పెద్ద బహుళ అంతస్తులు నిర్మాణానికి అనువైన ప్రదేశమేనా? అంతటి అంతస్థకు ఆ ప్రదేశంలోని నేల సరి అయినదేనా అని, అనేక ప్రశ్నలకు తావిస్తున్నది.అట్టి బహుళ అంతస్తుల నిర్మాణంతో చుట్టుపక్కల ఉన్నటువంటి నిర్మాణాలకు ప్రమాదం జరుగుతుందా అనేది చర్చ జరుగుతుంది.గతంలో ఈ షాపింగ్ కాంప్లెక్స్ అదనపు అంతస్తుల నిర్మిస్తున్న సమయంలో ఒక భవన నిర్మాణ కార్మికుడు పై అంతస్తు నుండి పడి మృతి చెందిన కూడా ఏ మాత్రం నిర్మాణం ఆపకుండా నిర్మాణాలు పూర్తి చేసిన పరిస్థితి అధికారుల కళ్లెదుటే జరిగిందని సంగతి అందరికీ తెలిసిన విషయమే అధికారులు షాపింగ్ కాంప్లెక్స్




యజమాని తో కుమ్మక్కై అయ్యారని ఆరోపణలు బాహాటంగానే వినిపిస్తున్నాయి.ఎన్నో సంవత్సరాలుగా ఈ తతంగం జరుగుతున్న కూడా అధికారులు కేవలం నోటీసులతోనే సరిపెడుతున్నారు తప్ప ఎలాంటి చర్యలు పాల్పడకపోవడం ఆంతర్యం ఏమిటో..?అనేది అంతుచిక్కని ప్రశ్నగా మారింది. అధికారులు చట్టాలను కేవలం నిరుపేదలపైనే ప్రయోగిస్తున్నారు తప్ప.బడా వ్యాపారస్థులకు కొమ్మకాస్తున్నారు అనేది ప్రజల ఆరోపణలను నిజం చేసే పరిస్థితులు నెలకొన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇట్టి అక్రమ నిర్మాణాల సమస్యపై వెంటనే స్పందించి చట్టానికి లోబడి చర్యలు తీసుకుంటారని,అలాగే ఇంకా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూస్తారని, చట్టాలపై నమ్మకం కలిగిస్తారని ప్రజలు కోరుకుంటున్నారు.

## ఘనంగా ప్రముఖ వ్యాపారవేత్త జన్మదిన వేడుకలు

చేర్యాల, అక్టోబర్ 30, (తెలంగాణ పత్రిక): చేర్యాల పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త గంప రాజు జన్మదిన వేడుకలు చేర్యాల పట్టణంలోని ఫైఫ్లవర్స్ హెూటల్లో బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో వ్యాపారవేత్తలు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, స్నేహితులు కేక్ కట్ చేసి జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలోపట్టణ ప్రముఖులు, ఆయన మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# జిల్లాలో రైతుల సౌకర్యార్థం పత్తి కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

**జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఎండి షాబొద్దీన్**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక):-** ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో రైతుల సౌకర్యార్థం పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఎండి షాబొద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా రైతులకు కనీస మద్దతు ధర అందించేందుకు అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో బెల్లంపల్లి, చెన్నూరు, లక్షెట్టిపేట మార్కెట్ కమిటీల పరిధిలోని బెల్లంపల్లి-రేపల్లెవాడలో గల శ్రీరామ జిన్నింగ్, ప్రెస్సింగ్ ఫ్యాక్టరీ, మహేశ్వరి కాట్స్, చెన్నూరు-ఎల్లక్కపేటలో గల ఆదిశంకరాచార్య కాటన్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్, చెన్నూరు లో గల చెన్నూరు కాటన్ కంపెనీ, ఆదివార్ పేటలో గల జిఆర్ఆర్ ఇండస్ట్రీస్, కోటపల్లిలో గల నవదుర్గ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్, లక్షెట్టిపేట-కన్నెపల్లిలో గల వెంకటేశ్వర కాటన్ మిల్ లలో పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పత్తి మద్దతు ధర 7 వేల 521 రూపాయలుగా ప్రకటించిందని, రైతులు మద్దతు ధర పొందాలంటే నిబంధనల ప్రకారం తేమ శాతం 8 శాతం నుండి 12 శాతం మధ్య ఉండాలని, 12 శాతం కంటే అధికంగా ఉన్నట్లయితే కొనుగోలు చేయడం జరగదని తెలిపారు. పత్తి కొనుగోలు సంబంధిత సేవలను అందించేందుకు 8897281111 నంబర్ పై వాట్సాప్ బాట్ ప్రారంభించడం జరిగిందని, తద్వారా రైతులు క్రాప్ బుకింగ్లో ఉన్న డాటాను తమ ఇంటి వద్ద నుండే తెలుసుకోవచ్చని, పత్తి అమ్మకం, విస్తీర్ణం, పత్తి సాగు, అర్హత, తక్ పట్టి వివరములు, సిసిఐ కేంద్రంలో వేచి ఉండు సమయం, కొనుగోలు ఇతర వివరాలను తెలుసుకోవచ్చని తెలిపారు. పత్తిని సిసిఐ కేంద్రాలకు తీసుకువచ్చే సమయంలో రైతులు తమ ఆధార్ కార్డు, పట్టాదార్ పాస్ పుస్తకం నకలు ప్రతులు, ఆధార్ తో అనుసంధానం కలిగి యున్న మొబైల్ నంబర్ తప్పకుండా తీసుకురావాలని తెలిపారు. రైతులు ఆధార్ సీడింగ్ బ్యాంక్ ఖాతాను ఇతర బ్యాంక్ ఖాతాకు సవరించేందుకు సంబంధిత బ్యాంక్ అధికారులను సంప్రదించాలని, దళారులకు పత్తిని విక్రయించి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను వినియోగించుకొని మద్దతు ధర పొందాలని తెలిపారు.

# ఘనంగా సంపత్ రావు పదవీ విరమణ

(తెలంగాణ పత్రిక)నెల్లికుదురు అక్టోబర్ 30మండలం లోని మేచరాజు పల్లి ప్రాథమిక పాఠశాల హెచ్ఎం మట్టపల్లి సంపత్ రావు పదవీ విరమణ వేడుక స్థానిక హై స్కూల్ హెచ్ఎం మంగాతాయ అధ్యక్షతన ఘనంగా జరిగింది. దీనికి స్థానిక ఎంఈఓ ఎ.రాందాసు తో పాటు వివిధ మండలాల ఎంఈవోలు జి రాము బి శ్రీనివాస్ జి లింగారెడ్డి ఎన్ రంగయ్య డిటిఎఫ్ మండల అధ్యక్షులు రాజు పిఆర్టియు ఇనుగుర్తి శాఖ ప్రధాన కార్యదర్శి పి రమేష్ తదితర ప్రభృతులు హాజరయ్యారు సంపత్ రావు సుకన్య దంపతులను ఆహూతులతోపాటు విద్యార్థినీ విద్యార్థులు గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రాందాస్ తదితరులు మాట్లాడుతూ.. ఉద్యోగ జీవితంలో ఎక్కడ విధులు నిర్వర్తించినప్పటికీ సంపత్ రావు సార్ లో అంకిత భావం సేవానిరతి సమయపాలనక్రమశిక్షణలవేళవింపుఉట్టిపడుతుంటాయని అభినందించారు.కార్యక్రమంలో ఎంపిపి చైర్మన్ లు మాజీ చైర్మన్లు



కవిత, సుల్తాన,కోటగిరి కిరణ్ గౌడ్,ఉపాధ్యాయులు స్వామి,మాజీ సర్పంచి వెలిశాల లక్ష్మీ దేవేందర్ రావు, రిటైర్డ్ టీచర్ కూరపాటి వెంకటేశ్వర్లు, నాయకులు దేగల వెంకన్న,జంగ వంశీ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# డ్రగ్స్,గంజాయి,మత్తు పదార్థాల నివారణ పై సాంస్కృతిక సారధుల కళా ప్రదర్శన

**కోనరావుపేట, తెలంగాణ పత్రిక అక్టోబర్ 30:**రాజన్న సిసిల్ల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో కొనరావుపేట మండలం భావుసాయిపేట గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి పొత్తూరి రాజు కళా బృందం కళా ప్రదర్శన ఇచ్చారు.డ్రగ్స్,గంజాయి, మత్తు పదార్థాలకు యువకులు బానిస కావద్దని,మత్తు పదార్థాలకు అలవాటు పడితే జీవితాలు నాశనం అవుతాయని,మరియు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీ లను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పాట,మాట ద్వారా చక్కని కళా ప్రదర్శన ఇచ్చారు. అదేవిధంగా గ్రామంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరు కూడా గ్రామపంచాయతీ సిబ్బందికి తడి పొడి చెత్తను వేరువేరు చేసి గ్రామపంచా సిబ్బందికి అందించాలని అదేవిధంగా పరిసరాల పరిశుభ్రత సీజనల్ వ్యాధులపై చక్కని పాటలు పాడి ప్రజలను చైతన్య పరిచారు. అదేవిధంగా సీజనల్ వ్యాధులు పట్ల ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తగా ఉండాలని , తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనంపై గ్రామ ప్రజలకు పాటల ద్వారా




అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారధి వేములవాడ టీం లీడర్ పొత్తూరి రాజు. కళాకారులు గడ్డం దేవయ్య పూదూరు సంజీవ్ అంతర్పుల ఝాన్సీ లావణ్య కిన్నర శ్రీలత అనుముల శిరీష, గ్రామ ప్రజలు అధికారులు పాల్గొన్నారు

# మహీంద్రా తో అత్యధిక దిగుబడులు..

**కేసముద్రం ప్రతినిధి, అక్టోబర్ 30( తెలంగాణ పత్రిక)**మహీంద్రా అగ్రి సొల్యూషన్ కంపెనీ సీడుతో అత్యధిక దిగుబడి సాధించవచ్చు అని కంపెనీ టెరిటరీ మేనేజర్ రవితేజ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని నారాయణపురం , సపవట్ తండాలో కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలిక రకాలు అయిన మహీంద్రా సౌభాగ్య గోల్డ్ రకం అత్యధిక దిగుబడితోపాటు గింజ నాణ్యత వస్తుందన్నారు. పంట వ్యవధి 130 నుండి 135 రోజుల మధ్య ఉంటుందన్నారు గ్రామంలో మహేంద్ర సౌభాగ్య గోల్డ్ రకం సేద్యం చేసి అత్యధిక దిగుబడి సాధించిన రైతు సపవట్ హామును కంపెనీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటర్ అయ్యప్ప



ఎంటర్ప్రైజెస్ ఓలం సందీప్ . ఎం డి ఓ బైరబోయిన అశోక్, రైతులు వీరన్న , మంగు, నీమా, మహేష్, గ్రామంలోని రైతులు తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబానికి పరామర్శ

**కొండపాక, అక్టోబర్ 30, (తెలంగాణ పత్రిక):**కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన బండమీది ఎల్లయ్య కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా చైర్మన్ కొమ్ము విజయ్ కుమార్ బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లయ్య అకాల మరణం చాలా బాధాకరం అన్నారు. అనంతరం తన సోదరుడు కొమ్ము మల్లేశం సహకారంతో పదివేయిల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లయ్య కుటుంబానికి అండగా ఉంటుంది అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ మహాదేవ్, డీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు చంద్రబాను, ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు రవీందర్, యాదగిరి, కిషన్, హాపాల్, బాల్ రాజు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) దానిపై ఎన్యుమరేటర్స్ మరియు సూపర్వైజర్స్ లకు శిక్షణ

**బాన్సువాడ ఆర్ సి అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక**కామారెడ్డి జిల్లా బాన్సువాడ పురపాలక సంఘం కార్యాలయం పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) దానిపై ఎన్యుమరేటర్స్ మరియు సూపర్వైజర్స్ లకు శిక్షణ కార్యక్రమాన్ని స్థానిక కమిషనర్ శ్రీహరి రాజు గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడమైనది ఇట్టి కార్యక్రమంలో ఇంటింటికి సర్వే ఏ విధంగా చేయాలి అనే దానిపై శిక్షణ కార్యక్రమాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక చైర్మన్ జంగం గంగాధర్,డివిజనల్ స్టాటిస్టికల్ అధికారి కిషన్,ట్రైనర్ వెంకటరమణ మరియు మేనేజర్



మల్లికార్జున్,ఎ.ఇ శ్రీకాంత్, కార్యాలయ సిబ్బంది తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మత్తడి స్థలాన్ని సాధించేవరకు పోరాటాలు కొనసాగిస్తాం

చేర్యాల, అక్టోబర్ 30, (తెలంగాణ పత్రిక): చేర్యాల పెద్ద చెరువు మత్తడి స్థలాన్ని సాధించేవరకు లీగల్గా పోరాటాలు కొనసాగిస్తామని సిపిఎం మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో, పట్టణ కమిటీ సభ్యుడు బోయిన మల్లేశం అన్నారు. మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి కూతురు తుల్జా భవానిరెడ్డి అనుచర్లపై, వారికి సహకరించిన సబ్ రిజిస్ట్రార్, ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులపై, చెరువు సుందరీకరణకు కేటాయించిన నిధులను దుర్వినియోగం చేసి ఇతర పనులకు మళ్ళించారనే విషయంలో అధికారులపై తెలంగాణ లోకాయుక్త హైదరాబాద్ కోర్టులో సిపిఎం మండల కమిటీ కార్యకర్తలు కేసు వేసిన దృష్ట్యా బుధవారం కేసు నిమిత్తం వీరు కోర్టుకు వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీటి పరివాహక ప్రదేశంగా బఫర్ జోన్ గా ఉన్న ఈ స్థలాన్ని ప్రవాహం లేనప్పుడు పట్టణ ప్రజలు ప్రజా అవసరాల కోసం పశువుల సంతగా వాడుకునే వారని అన్నారు. ఈ స్థలాన్ని ప్రజా అవసరాల కోసం మునిసిపాలిటీకి వదిలివేయాలని అది సాధ్యమయ్యేంతవరకు పోరాటాలు చేస్తామని ఈ విషయంలో పార్టీలకతీతంగా కలిసి రావాలని వారు అన్నారు.

# ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కు వినతి పత్రం అందజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనారిటీ నాయకులు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి అక్టోబర్ 30 ( తెలంగాణ పత్రిక) కాంగ్రెస్ పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బృహత్తర కార్యక్రమం ఇందిరమ్మ ఇళ్లు , ప్రతి పేదవాడి సొంత ఇంటి కలను నెరవేర్చడం చాలా ఆనందం. అశ్వారావుపేట నియోజకవర్గం ముస్లిం మైనారిటీ లు చాలామంది నిరుపేదలు మరియు కనీస నివాసాలు లేక నిర్వచితులై ఉన్నారు కావున ముస్లిం మైనారిటీ అందరికీ ఎక్కువ శాతం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగలరని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ కు అభ్యర్థిస్తూ వినతి పత్రం సమర్పించిన నియోజకవర్గ ముస్లిం మైనారిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి సర్దార్, షేక్ గఫర్, షేక్ గడ్డం దస్తగిరి, షేక్ జానీమియా, షేక్ హబీబ్, అన్నపురెడ్డిపల్లి మండల ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు షేక్ బాజీ బాబు తదితరులు పాల్గొన్నారు.



# దీపావళికి భద్రతా ప్రమాణాలు పాటించాలి

**- నవాబుపేట ఎస్సై విక్రం.**



తెలంగాణ త్రిక ప్రతినిధి 31 అక్టోబర్ మహబూబ్నగర్ జిల్లా నవాబుపేట ప్రజల క్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని దీపావళి పండగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ జానకి ఐపీఎస్ ఆదేశాను సారం బాణాసంచా దుకాణాలు స్థానిక అధికారులు సూచించిన భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని ప్రజలకు నవబుపేట ఎస్సై విక్రం విజ్ఞప్తి, చేస్తూ,ప్రజలు కూడా భద్రతా ప్రమాణాలను పాటించడానికి కట్టుబడి ఉండాలని, పిల్లల పట్ల జాగ్రత్త తీసుకోవాలని ఎస్సై విక్రం సూచించారు. పటాకులు కాల్చేటప్పుడు అవగాహనతో వ్యవహరించాలని, అగ్ని ప్రమాదాల ప్రమాదం ఉండే ప్రాంతాలకు దూరంగా ఉండాలని సూచించారు. గుడిసెలు గడ్డివాముల దగ్గర టపాసులు పేల్చవద్దని ప్రజలు జాగ్రత్తగా వ్యవహరించాలని తెలియజేస్తూ నవాబ్ పేట మండలం ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలియ చేశారు.

# శంకుస్థాపన చేసిన కొద్ది రోజుల్లోనే సీసీ రోడ్లు డ్రైనేజీ పనులు

మందమర్రి టౌన్ అక్టోబర్ 30( తెలంగాణ పత్రిక)మందమర్రి పట్టణంలోని మున్సిపాలిటీ పరిధి లోని వార్డులలో సీసీ,రోడ్ల ,డ్రైనేజ్ నిర్మాణం కొరకు 2.80 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి శంకుస్థాపన చేసిన అతి కొద్ది రోజులలోనే శరవేగంగా మందమర్రి పట్టణ 1వ వార్డు యాపల్ ప్రాంతం లో సీసీ డ్రైనేజీ పను మొదలు పెట్టడం జరిగింది.. ఈ సందర్భంగా డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించిన యపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ నేపథ్యంలో 1వార్డు లో నివసించే స్థానిక ప్రజలు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి కి ధన్యవాదములు తెలుపుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఉన్న సమస్యను తీర్చినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాచర్ల గణేష్, బండి శంకర్, చిప్పకుర్తి శశిధర్, బండి రమేష్, సంపత్,శ్రీనివాస్,సత్తయ,సంతోష్ తదితరులు పాల్గొన్నారు



# ఎర్రగుంట ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక) అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆదేశానుసారం ఎర్రగుంట ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి అక్కడ చికిత్స పొందుతున్న రోగులను వారికి అందుతున్న సేవల గురించి వాకబు చేసి అదేవిధంగా వైద్యాధికారిణి సిహెచ్ ప్రియాంక ని కలిసి ఓపి, వైద్య చికిత్సలు ఏ విధంగా జరుగుతున్నాయి మరియు వైద్యశాలకు అత్యవసరంగా కావలసిన పరికరములు మరియు సౌకర్యముల గురించి అడిగి తెలుసుకున్న నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు వేముల రమణ, మండల కాంగ్రెస్ నాయకులు వేముల కోటేశ్వరరావు, షేక్ సుభాని, షేక్ రహీం, నియోజకవర్గ మైనారిటీ నాయకులు షేక్ అహ్మద్, అన్నపురెడ్డిపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేముల నరేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు నియంత్రణకై కార్డెన్ సెర్చ్

**-కన్నాయిగూడెం ఎస్సై వెంకటేష్...**

తెలంగాణ పత్రిక, కన్నాయిగూడెం అక్టోబర్ 30:-నేరాల నియంత్రణకు కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్నమని ఎస్సై వెంకటేష్ అన్నారు. బుధవారం గుట్టల గంగారం గ్రామంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు.అనంతరం ఎస్సై మాట్లాడుతూ... యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి సేవించిన, విక్రయించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలను నడపడం నేరమని వేగంగా, అజాగ్రత్తగా నడిపే వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్లో దొరికితే జరిమానాతో పాటు జైలు శిక్ష ఉంటుందన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని చెప్పారు. పలు గ్రామాల్లో కొత్త వ్యక్తులు వస్తే



వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. వాహనదారులు అన్ని రకాల ధ్రువపత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్ ఎస్సై రఘు సివిల్ మరియు బెటాలియన్ కానిస్టేబుల్ పాల్గొన్నారు.

# సొసైటీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక) చేగుంట: చేగుంట మండల్ రెడ్డిపల్లి సోసైటి పరిధిలో గల గ్రామాలలో బుధవారం నాడు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంబించారు ఈ కార్యక్రమంలో ఛైర్మన్ మ్యాకల పరమేష్ వైస్ ఛైర్మన్ తీగల్ల ఆంజనేయులు సి ఈ వో తీగుల సత్యనారాయణ సోసైటీ డైరెక్టర్లు కొండి మల్లేశం



కటికే హరిశంకర్ శంభుని బాల్ రాజ్ ఏరు కలి రాములు దొబ్బల అంబరీష రెడ్డిపల్లి తాజా మాజీ సర్పంచ్ లక్ష్మీ జ్ఞానేశ్వర్ గౌడ్ వల్లూర్ ఉపసర్పంచ్ రాములు రెడ్డిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు చిన్న ఆశన్న నర్సింలు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని కలిసిన చక్రిపురం శ్రీ లక్ష్మీప్రయిడ్ కాలనీ వాసులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ అక్టోబర్ 30 ( తెలంగాణ పత్రిక)ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి మంజూరు ఐన రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలని వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జోనల్ కమిషన్ ని అడగగా వెంటనే పనులు ప్రారంభించాలని జోనల్ కమిషన్ మునిసిపల్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మహేష్ గౌడ్ చక్రిపురం శ్రీ లక్ష్మీప్రయిడ్ కాలనీ అధ్యక్షులు ఆర్ సుధాకర్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి మామిడి జంగారెడ్డి కోశాధికారి పి నర్సింహారెడ్డి ,సలహాదారు లింగా రామచందర్ ,ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ కె శ్రీనివాస్ రెడ్డి, ఆర్ ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.



# పాడే మోసిన మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) అక్టోబర్ 30 ఇందల్వాయి మండల కేంద్రంలోని గన్నారంగ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, దివ్యాంగుల అధ్యక్షులు కుంటమహిపాల్ రెడ్డి మంగళవారం అనారోగ్యంతో మరణించారు. బుదవారం ఉదయం రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డిగోవర్ధన్, ధర్పల్లి మాజీ జెడ్పిటిసి జగన్ బుధవారంఉదయం అంత్యక్రియల్లో పాల్గొని పాడే మోశారు.కుంట మహిపాల్ రెడ్డి కుటుంబాన్ని ఓదార్చారు.మైపాల్ రెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. మాజీ ఎమ్మెల్యే గోవర్ధన్ రెడ్డిమాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండిమైపాల్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీకి ఎనలేని సేవ చేశారన్నారు.అందరితో లుపుగోలుగా ఉండేమైపాల్ రెడ్డి మరణం బీఆర్ఎస్ పార్టీకి తీరనిలోటన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# గజ్వేల్ ఆర్డీఓగా వీవీఎల్ చంద్రకళ బాధ్యతల స్వీకరణ

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, అక్టోబర్ 30, (తెలంగాణ పత్రిక ): గజ్వేల్ నూతన ఆర్డీఓగా వీవీఎల్ చంద్రకళ బుధవారం బాధ్యతలను స్వీకరించారు. ఇప్పటివరకు గజ్వేల్ ఆర్డీవోగా పనిచేసిన బన్సీలాల్ నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ ఆర్డీవోగా బదిలీపై వెళ్లారు. హైదరాబాద్లో రిజిస్ట్రార్ ఆఫ్ పబ్లికేషన్స్ అండ్ స్కూల్ ఎడ్యుకేషన్ విభాగంలో విధులు నిర్వహించిన వీవీఎల్ చంద్రకళ గజ్వేల్ ఆర్డీఓగా బదిలీపై వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన ఆర్డీవో చంద్రకళకు రెవెన్యూ అధికారులు, కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ త్వరితగతిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.



# ఏఐటియుసి 105వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) అక్టోబర్ 30 నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి ముందు ఏఐటియుసి 105వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి వై ఓమయ్య ప్రారంభించారు.ఈ ఆవిర్భావ వేడుకలు బుధ,గురువారాలలో ఏఐటియుసి అనుబంధరంగాల కార్యాలయం యందు నాయకులు జెండాలు ఎగురవేసి ఆవిర్భావ దినోత్సవ జరపాలని ఏఐటీయూసీ అనుబంధ సంఘాల నాయకులను కోరారు.బుదవారం ప్రభుత్వ ఆస్పత్రి ఎంప్లాయిస్ యూనియన్, మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ వర్కర్స్ యూనియన్, రిటైల్ కూరగాయల అమ్మకం దారులు, రైస్ మిల్ ఆపరేటర్ల యూనియన్,ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్, సివిల్ సప్లై కార్పొరేషన్ హమాలీ యూనియన్ కార్యాలయాల వద్ద %ూ×ుఖజ% జెండాలను వై. ఓమయ్య, మెడికల్ కాంటాక్ట్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఏఐటియుసి జెండాను పి.సుధాకర్ ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా వై.ఓమయ్య మాట్లాడుతూ.. 1920 అక్టోబర్ 31న ఏఐటియుసి ఆవిర్భావం జరిగిందని ఆనాడు భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని



పోరాటం నిర్వహించిన ఏకైక కార్మిక సంఘం ఏఐటియుసి అని, బ్రిటిష్ కాలంలోనే కార్మికులకు పిఎఫ్, గ్రాడ్యుటి చట్టాలను తీసుకువచ్చిందని నాటి నుండి నేటి వరకు కార్మికుల సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్నామని కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి గత పాలనలో కార్మికులు పోరాడి సాగించుకున్న 29 చట్టాలను రద్దుచేసి 4 కోడ్ లుగా మార్చడం కార్మికుల హక్కులను కాలరాయడమేనని అన్నారు.

# భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ అక్టోబర్ 30(తెలంగాణ పత్రిక)ఎరుకల బస్తి మరియు రవీంద్ర నగర్ కాలనీ మురుగునీటి సమస్య పరిష్కారానికి సుమారు 7 లక్షల రూపాయల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేయడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేకర్ తో కలిసి పనులు ప్రారంభించడం జరిగింది. అలాగే ఎరుకల బస్తీలో మిగిలిన అన్ని డ్రైనేజీ సమస్యలను తొందర్లోనే పరిష్కరించి రోడ్లు కూడా వేయిస్తామని ఎమ్మెల్యే తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జలమండలి డీజీఎం సతీష్ కుమార్ మేనేజర్ సిరాజ్ స్థానిక టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.



# నిజామాబాద్ జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

నిజామాబాద్ జిల్లా (తెలంగాణ పత్రిక ) అక్టోబర్ 30 దీపావళి పండుగను పురస్కరించుకుని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రజలందరి జీవితాల్లో కష్టాలు అనే కారుచీకట్లు తొలగిపోయి, చిరుదివ్వెల వెలుగుల వలే అనునిత్యం సుఖ సంతోషాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు.చిన్నా పెద్దా తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ ఎంతో ఉత్సాహంగా నిర్వహించుకునే దీపావళి పండుగను ప్రమాదాలకు ఆస్కారం లేకుండా తగిన జాగ్రత్తలు పాటిస్తూ, ఇంటిల్లిపాది ఆనందంగా జరుపుకోవాలని హితవు



పలికారు.దీపావళి పండుగను పురస్కరించుకుని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రజలందరి జీవితాల్లో కష్టాలు అనే కారుచీకట్లు తొలగిపోయి, చిరుదివ్వెల వెలుగుల వలే అనునిత్యం సుఖ సంతోషాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు.చిన్నా పెద్దా తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ ఎంతో ఉత్సాహంగా నిర్వహించుకునే దీపావళి పండుగను ప్రమాదాలకు ఆస్కారం లేకుండా తగిన జాగ్రత్తలు పాటిస్తూ, ఇంటిల్లిపాది ఆనందంగా జరుపుకోవాలని హితవు పలికారు.

# ఆరోగ్య కేంద్రంలో ఎన్ఎస్ఎస్ సేవలు..

( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు అక్టోబర్ 30:కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మై భారత్ డిజిటల్ ప్లాట్ ఫారం ప్రథమ వార్షికోత్సవం పురస్కరించుకొని స్థానిక జి జే సి ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పేషెంట్స్ కు సేవలు అందించారు. రోగులను వైద్యుల వద్దకు తరలించడం, వైద్య పరీక్షలలో, ఫార్మసీ వద్ద సహకరించారు. ఈసందర్భంగామెడికలాఫీసర్స్,డా. శారద,డా. నందన –దేవి లు మాట్లాడుతూ.. వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడంలో వాలంటీర్లు కీలకపాత్రపోషించాలని,సూచించిఅభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్ అధ్యాపక బృందం ప్రకాష్ బాబు, కవి రాజు, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, మహేందర్, రామ్మూర్తి, సుభాష్,వాలంటీర్లు



నవ్య, స్పందన, కావ్య, చందన, దివ్య, ప్రసన్న, అనిత, పూజ సిబ్బంది పాల్గొన్నారు.

# తహాశీల్దార్ కి వినతి పత్రం అందజేసిన ఐద్వా

మధిర / ముదిగొండ తెలంగాణ పత్రిక న్యూస్:– ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలను వెంటనే అమలు చేయాలని ముదిగొండ మండల ఐద్వా మహిళా సంఘం అధ్యక్షురాలు మందరపు పద్మ ,కార్యదర్శి కోలేటి అరుణ అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ.2500, వితంతు,వృద్ధాప్యం, ఒంటరి మహిళ పెన్షన్లు, కొత్త రేషన్ కార్డులు ఇస్తామని చెప్పి ఇంతవరకు పథకాలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.ఇల్లు లేని మహిళలకు ఇల్లు, వడ్డీ లేని రుణం ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం 33 శాతం రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మహిళా సంఘం ఆధ్వర్యంలో తహాసీల్దార్ సునిత ఎల్జిబెత్, ఎంపీడీవో శ్రీధర్ స్వామికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న



మహిళ సంఘం నాయకురాలు కందుల సుజాత, రేణుకా దేవి,తదితరులు. పాల్గొన్నారు

# నిజామాబాద్ కాంగ్రెస్ జిల్లా నేత గడుగు గంగాధర్ కు సన్మానం

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) అక్టోబర్ 30 కాంగ్రెస్ మాజీ జిల్లా డి.సి.సి ప్రెసిడెంట్ గడుగు గంగాధర్ కి రాష్ట్ర వ్యవసాయ రైతు విభాగ సంక్షేమ కమిషన్ సభ్యులుగా నియమితులైనందుకు జిల్లా మరియు టౌన్ అంబేద్కర్ యువజన సంఘాల పదాదికారులు సన్మానించారు.బుధవారం మధ్యాహ్నం జిల్లా నిజామాబాద్ నగరంలోని ఆయన నివాసంలో భేటీ అయ్యారు.తమ ఎస్సీ జాతి నుంచి ఉన్నత స్థాయికి (పదవి) లభించినందుకు దళిత సంఘాలు ఈ సందర్భంగా నీలి కండువా కప్పి అభివాదాలు తెల్పారు. ఈ కమిషన్ సభ్యత పదవికి విశేష జ్యుడీషియల్ అధికారులు ఉన్న విషయాలు అందరికి విధితమే.అయితే ఈ కలయికలో డాక్టర్:అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఇత్వార్ పేట్ లింగన్న,ఉరఫ్,డి.ఎల్ మాలజీ భీం ఆర్మీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు మదాలే అజయ్, టౌన్ ప్రెసిడెంట్ విజయ్ సోలంకి,మూలనివాసి మాలజీ తదితరులు



పాల్గొన్నారు.ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ రైతులకు గల ప్రభుత్వపు సంక్షేమా పథకాలు రాయితీల విషయాలను సవిస్తరంగా ఆయనకు వివరించారు.

# ఇంటింటి కుటుంబ సర్వేపై అవగాహన...

**- సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే...**

హుజురాబాద్ అక్టోబర్ 30 (తెలంగాణ పత్రికజమ్మికుంట తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేయబోతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, మరియు కుల సర్వే సమగ్ర కుటుంబ సర్వేపై మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయాజ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం మండలంలోని మండల అభివృద్ధి కార్యాలయ అధికారులు, పంచాయతి కార్యదర్శులు, అర్పిలు, అంగన్వాడి టీచర్లు, మున్సిపల్ అధికారులు పలువురికి సమగ్ర కుటుంబ సర్వేపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ కిరణ్ ప్రకాష్, మునిసిపల్ స్పెషల్ ఆఫీసర్ ఈ డి, ఎస్ సి కార్పొరేషన్, తహసీల్దార్ రమేష్ బాబు, మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ ఆయాజ్ లు మాట్లాడుతూ సర్వే చేసేటప్పుడు ఎటువంటి దుష్ప్రచారాలు ప్రబలకుండా చూసుకోవాలన్నారు. మున్సిపల్ కార్యాలయంలో, మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఫోమ్స్



అధికారులకు అందజేస్తారని తెలిపారు. షెడ్యూల్ ప్రకారంగా పూర్తి చేయాలన్నారు. ఎటువంటి ఫోర్స్ లేకుండా, తప్పిదాలు లేకుండా సర్వేను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్స్ అబ్దుల్ భారీ, పి ఆర్ శ్రీనివాస్, ఎ కరుణాకర్ రెడ్డి, మునిసిపల్ ఏ ఈ నరేష్, శ్రీధర్ టీపీఓ, మేనేజర్ జి రాజిరెడ్డి, వాణి, భాస్కర్, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమమే టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) లక్ష్యం





కేసముద్రం ప్రతినిధి, అక్టోబర్ 29( తెలంగాణ పత్రిక రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇప్పించడంతోపాటు హక్కుల సాధన కోసం టీయుడబ్ల్యూజే ఐజేయు ముందుండి పోరాడుతుందని జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్, రాష్ట్ర జర్నలిస్టు హౌస్ సైట్స్, వెల్ఫేర్ కమిటీ మెంబర్ బండి సంపత్ కుమార్ అన్నారు. కేసముద్రం మండల కేంద్రంలోని గణపతి మినీ ఫంక్షన్ హాల్ లో బుధవారం ఏర్పాటుచేసిన సమావేశంలో వర్కింగ్ జర్నలిస్టుల నుండి ఇండ్ల స్థలాలు ఇండ్ల మంజూరు కోసం దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి కోసం టి యు డబ్ల్యూ జే ఐ జే యు చేస్తున్న కృషిని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా మండల స్థాయిలో, గ్రామీణ ప్రాంతాల్లో సేవలందిస్తున్న విలేకరులకు ఐజేయు కృషి వల్లనే అక్రిడేషన్ కార్డులు, బస్సు పాసులు లభించాయని గుర్తు చేశారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడానికి ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, టి యు డబ్ల్యూ జే ఐ జేయు రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యాచరణ చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల నుంచి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని చెప్పారు. త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సమాచార ప్రసార శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో నిర్వహించే ఆత్మీయ సమ్మేళనంలో వర్కింగ్ జర్నలిస్టులకు తీపి కబురు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జర్నలిస్ట్ వెల్ఫేర్, హౌజ్ సైట్స్ కమిటీ సభ్యుడిగా నియమితుడైన బండి సంపత్ కుమార్ ను, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చిత్తనూరి శ్రీనివాస్, గాడి పల్లి శ్రీహరి లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బండారు మధు, దూదికట్ల రామాచారి, వేల్పుల రాజేశ్ యాదవ్, రాము, శాగంటి శ్రీనివాస్, మారపాక జగన్ , తాడూరి ఉమేష్ శర్మ , చెలమల్ల కిరణ్ , చేలమల్ల బాలకృష్ణ , గంధసిరి యకాంబ్రం,కందుకూరి రాజు చారి, మంద విక్రమ్, బోడ ప్రశాంత్, మిట్టగడుపుల మహేందర్, ఎర్నం శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# పి.యం. కిసాన్ కటాఫ్ తో లక్షలాది రైతులకు తీవ్ర అన్యాయం

**- సినియర్ న్యాయవాది కోలకాని భూమయ్య**



గంగాధర తెలంగాణా పత్రిక అక్టోబర్ 30:కేంద్ర ప్రభుత్వం భారతదేశ వ్యాప్తంగా కోట్లాది మంది చిన్న,సన్నకారు రైతుల కోసం ప్రతి యేట పంట సాహయం కోసం పి. యం. కిసాన్ క్రింద 6 వేల రూపాయల చొప్పున ఇస్తున్నారు. గత ఆరు సంవత్సరాల నుండి లక్షలాది మంది రైతుల ఈ స్కిమ్ తో లాభం పొందుతున్నారు. అయితే ఈ పి.యం. కిసాన్ స్కిమ్ లో ఉన్న చాల మంది రైతుల చనిపోయినారు. అలాగే లక్షలాది మంది రైతుల భూములను అమ్ముకున్నారు.చాల మంది రైతులు విరాసత్తు, గిఫ్ట్, సెల్ డి డిగా భూములు చేతులు మాలినవి. కాని కేంద్ర ప్రభుత్వం మాత్రం ఈ ఫి.యం.కిసాన్ స్కీమ్ కు 2019 సంవత్సరం వరకు కటాఫ్ పెట్టారు. దానివల్ల భూములు చేతులు మారిన లక్షలాది రైతులకు తీరని అన్యాయం జరుగుతున్నదికావున పి.యం. కిసాన్ కటాఫ్ ను ఏత్తివేసీ 2019 సంవత్సరం తర్వాత కొత్త పట్ట పాస్ పుస్తకాలు వచ్చిన లక్షలాది రైతులకు అవకాశం కల్పించాలని సీనియర్ న్యాయవాది కోలకాని భూమయ్య విజ్ఞప్తి చేసారు

# జిల్లాలో 30,30(ఎ) పోలీసు యాక్ట్ అమలు జిల్లా ఎస్పీ డి. ఉదయ్ కుమార్ రెడ్డి

మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 30: తెలంగాణ పత్రిక జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకుని (నవంబర్ 01 వ తేది నుండి 30వ తేదీ వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని మెదక్ జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ. జిల్లా వ్యాప్తంగా 30 30 (ఏ) పోలీసు యాక్ట్ అమలు ఉంటుందని పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లాలో ప్రజలు వివిధ ప్రజా సంఘాల నాయకులు ధర్నాలు,రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అలాగే ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ



విషయంలో సహకరించాలని జిల్లా ఎస్పీ తెలిపారు.

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ క్రిభ్ కో ప్రాంతీయ మహాజన సభ మెంబర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన డేగ.బాబు కి సన్మానం

అనంతగిరి,అక్టోబర్ 30: (తెలంగాణ పత్రిక ) అనంతగిరి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ క్రిభ్ కో ప్రాంతీయ మహాజన సభ మెంబర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన డేగ.బాబు ను బుధవారం సంఘసభ్యులు అమీనాబాద్ మాజీ సర్పంచ్ బుధవారం అనంతగిరి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఘనంగా సన్మానించారు.అనంతరం అనంతగిరి సొసైటీ చైర్మన్ క్రిబ్ కో మెంబర్ డేగ బాబు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర నీటిపారుదల పోరా సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పి.వీరయ్య, సి హెచ్.విశ్వేశ్వరావు, బి.సత్యనారాయణ, కె.దాసు, కాశయ్య, అమీనా బాద్ మాజీ సర్పంచ్



ఎం.కోటేశ్వరరావు, సంఘ ఉద్యోగులు ఎన్.రామకృష్ణ మాజీ సీఈఓ ఎన్.సైదులు, వై. చిన్న కృష్ణ, బి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ హెూమియో జహంగీర్ బాబా ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి /ఉప్పల్ అక్టోబర్ 30 ( తెలంగాణ పత్రిక ) డాక్టర్ హెూమియో జహంగీర్ బాబా ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. డాక్టర్ హెూమియో జహంగీర్ బాబా 115 వ జయంతి సందర్భంగా డాక్టర్ ఏఎస్ రావు నగర్ లోని డాక్టర్ హెూమియో జహంగీర్ బాబా ఫంక్షన్ హాల్ వద్ద ఆయన విగ్రహాన్ని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి తో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా ప్రజలందరికి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి

మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 30: తెలంగాణ పత్రిక ఈ సంవత్సర కాలంలో ప్రజలందరు వారి కుటుంబ సభ్యులతో నిండు ఆయురారోగ్యాలతో మరియు సుఖ సంతోషాలతో గడపాలని అహంకారం,స్వార్థం, అసూయలతో కూడిన చీకట్లను పారద్రోలి మంచి దీపం వెలిగించి పది మందికి వెలుతురును ఇవ్వాలని జిల్లా ఎస్పీ అన్నారు. పిల్లలు బాణ సంచాలు కాల్చేటప్పుడు కుటుంబ పెద్దలు దగ్గర ఉండి తగు జాగ్రత్తలు తీసుకొవాలని అన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలుగ కుండా అందరు సహకరించాలి ఎల్లప్పుడు ప్రజలు ప్రజాప్రతినిధులు పోలీస్ సిబ్బంది స్నేహ పూర్వకంగా సోదర భావంతో మెలగాలని శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని జిల్లా ఎస్పీ అన్నారు.



# నవంబర్ 1న కరీంనగర్ కు బీసీ కమిషన్ బృందం రాక

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ వెల్లడి**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక అక్టోబర్ 30:తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన అవసరమైన రిజర్వేషన్ల దామాషాను పేర్కొనే విషయంలో ఆసక్తి కలిగిన ఆయా రాజకీయ పార్టీలు, సంఘాలు, ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు వీలుగా తెలంగాణ బీసీ కమిషన్ ప్రతినిధుల బృందం నవంబర్ 1న కరీంనగర్ కు విచ్చేస్తున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం రోజున తెలిపారు. రాజన్న సిరిసిల్ల, కరీంనగర్ ఉమ్మడి జిల్లాకు సంబంధించి నవంబర్ 1న కరీంనగర్ కలెక్టరేట్లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కమిషన్ చైర్మన్ నిరంజన్ నేతృత్వంలో సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి, బీ.సీ వెల్ఫేర్ కమిషనర్లతో కూడిన బృందం ప్రజాభిప్రాయ సేకరణ జరుపనుందని వెల్లడించారు. అభిప్రాయాలు , సలహాలు, సూచనలు, తెలియజేయాలనుకునే వారు రాతపూర్వక సమర్పణలు, అభ్యర్థనలను నేరుగా ఎవరైనను సమర్పించవచ్చని సూచించారు. వారి అభ్యర్థనలతో పాటు నిర్దేశిత నమూనాలో వెరిఫికేషన్ అఫిడవిట్ ఆరు సెట్లను తెలుగు లేదా ఆంగ్ల భాషలో ఇవ్వాల్సి ఉంటుందని, వారి వాదనలకు మద్దతుగా వారి వద్ద ఉన్న సమాచారం, మెటీరియల్, సాక్ష్యాలను, సంబంధిత కేసుల వివరాలను పేర్కొంటూ, సమర్పణలు, అభ్యర్థనలు, సలహాలు, ఆక్షేపణలను కమిషన్ కు నివేదించవచ్చని జిల్లా కలెక్టర్ సూచించారు.

## నిజామాబాద్ జిల్లా ప్రజలందరికి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయ



నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) అక్టోబర్ 30 నిజామాబాదు అర్బన్ నియోజకవర్గం ప్రజలందరికి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు హిందూ పండుగలలో ప్రతి ఒక్క పండుగకు ఒక్కో ప్రత్యేకత ఉండటం హిందూ ధర్మ గొప్పతనం అని,భారతదేశం మొత్తం చిన్న,పెద్ద తేడా లేకుండా కుల,మతాలకు అతీతంగా దీపావళి పండుగ జరుపుకుంటారని అన్నారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలలో ఈ పండుగను భక్తి శ్రద్ధలతో ఆ మహాలక్ష్మి అమ్మవారికి పూజలు చేయడం నోములు నోచుకోవడం అనవాయితీగా వస్తుందని, చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా ఈ దీపావళి పండుగ జరుపుకుంటారని అన్నారు. దీపావళి పార్వదిననా ప్రతి ఇళ్ళు లక్ష్మీ కాంతులతో విరాజిల్లుతుందని,ఆ వెలుగులు ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపాలని ప్రజలంతా అష్ట ఐశ్వర్యాలతో, సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ప్రజలందరు బాణాసంచా కాల్చే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా చిన్న పిల్లల విషయంలో తల్లితండ్రులు జాగ్రత్త తీసుకొని ఎటువంటి అవంచానియా సంఘటనలు జరగకుండా దీపావళి పండుగను అంగరంగా వైభోవంగా నిర్వహించుకోవాలని సూచించారు.

# రహదారి భద్రత జీవితాలకు రక్షణ

### - రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక):రహదారి భద్రత జీవితాలకు రక్షణ అని జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి అధికారులను అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో కమిషనర్ ఆఫ్ పోలీస్ డాక్టర్ బి.అనురాధ తో సంబంధిత శాఖల అధికారులతో డిస్టిక్ లెవెల్ రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశ నిర్వహించి జిల్లాలో రహదారి భద్రతపై సమీక్షించి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని జాతీయ, రాష్ట్ర వివిధ రహదారులలో ఎలాంటి వాహన ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా నివారించేందుకు తగు భద్రత చర్యలను తీసుకోవాలని అన్నారు. పోలీస్ శాఖ వారితో కలిసి ఆర్ అండ్ బి మరియు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు జిల్లాలోని జాతీయ రహదారులు మరియు ఇతర ప్రధాన రహదారులను కలిపే ప్రాంతాలలో ఆయా శాఖల రహదారులను పరిశీలించి స్పీడ్ బ్రేకర్లు లేని వద్ద కచ్చితంగా స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని అన్నారు. రహదారుల్లో ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉన్న ప్రాంతాలను ప్రమాద సూచికల బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చాలని అన్నారు. నేషనల్ హైవే అథారిటీ అధికారులు రహదారి పనులు జరుగుతున్న ప్రాంతాలలో వాహనదారులు ఇబ్బంది పడకుండా డైవర్షన్ బోర్డులను తప్పనిసరి ఏర్పాటు చేయాలని, రాజీవ్ జాతీయ రహదారిపై బ్లింకింగ్ లైట్లు అన్ని పనిచేసేలా చూడాలన్నారు. రోడ్డుకు ఇరువైపులా దట్టంగా పెరిగిన మొక్కల కొమ్మలను కత్తిరించి తొలగించాలని, దుద్దెడ, కుకునూరుపల్లి, గౌరారం, వంటిమామిడి గ్రామాల వద్ద ప్రజలు ప్రమాదాలకు గురి కాకుండా రెయిలింగ్ సీడ్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నిబంధనల మేరకే రహదారుల నుండి నిర్దేశిత దూరం



పాటించి వైన్ షాప్ లు ఉండేలా చూడాలని ఎక్సైజ్ శాఖ అధికారులకు సూచించారు. సిద్దిపేట, గజ్వేల్ పట్టణాలలో ప్రయాణికులు దిగడానికి, ఎక్కడానికి ఆర్టీసీ బస్సులను కచ్చితంగా రోడ్డుకు ప్రక్కననే ఆపాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆఫ్ పోలీస్ డాక్టర్ అనురాధ మాట్లాడుతూ ప్రయాణికులు వాహనదారులు ప్రయాణ సమయంలో అప్రమత్తంగా ఉండడంతో రహదారి ప్రమాదాలను నివారించవచ్చని.. పోలీస్ శాఖ వారు సూచించే నియమ నిబంధనలను డ్రైవర్లు తప్పక పాటించాలని అన్నారు. రోడ్లను దాటేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రయాణికులకు, వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. మాదకద్రవ్యాల నియంత్రణపై సంబంధిత శాఖ అధికారులతో జిల్లా స్థాయి సమావేశం నిర్వహించి జిల్లాను మాదకద్రవ్య రహిత జిల్లాగా మార్చుటకు అందరు సమన్వయంతో కృషి చేయాలని అన్నారు. అన్ని పాఠశాలలలో గల యాంటీ డ్రగ్ కమిటీలు విద్యార్థులు మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన చర్యలు చేపట్టాలని అన్నారు. మద్యపానం, ధూమపానం, ఇతర డ్రగ్స్ కు అలవాటు పడిన ప్రజలను గుర్తించి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో గల డి అడిక్షన్ సెంటర్లకు పంపి చికిత్స అందించాలని అన్నారు. మాదకద్రవ్యాల వలన కలిగే దుష్ప్రలితాలపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. ఈ సందర్భంగా సిద్దిపేట సబ్ జైల్లో ఖైదులకు కల్పిస్తున్న సౌకర్యాలు, వారికి కలిగిన హక్కులు, న్యాయ సహాయం తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఆర్డీవో సదానందం, ఎక్సైజ్ సూపరింటిండెంట్ శ్రీనివాస్ మూర్తి, జిల్లా రవాణా శాఖ అధికారి కొండలరావు, ఏసీపిలు మధు, పురుషోత్తం, సతీష్, సుమన్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు ప్రవీణ్ కుమార్, మురళి, కోర్ట్ మానిటర్ ఇన్స్పెక్టర్ కమలాకర్, ఆర్ అండ్ బి, నేషనల్ హైవే, జైల్స్, ఆర్టీసీ, తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దు.వ్యవసాయ అధికారి రాంప్రసాద్

మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ : తెలంగాణ పత్రిక టేక్మాల్ మండలంలోని షాబాద్ తాండా గ్రామ పంచాయతీ పరిధిలో మండల వ్యవసాయ అధికారి రాంప్రసాద్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాట్లను పర్యవేక్షించారు.వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారి రాంప్రసాద్ అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ. రైతులు పండించిన సన్న రకం ధాన్యానికి ప్రోత్సాహంగా ప్రభుత్వం క్వింటాలకు రూ 500 ల బోనస్ ను ప్రకటించడం జరిగిందన్నారు. కనీస మద్దతు ధర పొందాలంటే రైతులు తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలను పాటించాలి అన్నారు.ఏ గ్రేడ్‌కు రూ. 2320, కామన్ రకానికి రూ.2300 ధర చెల్లిస్తుందని రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు. ప్రభుత్వ నిర్ణయించిన నిబంధనల ప్రకారం వరి ధాన్యం 17 శాతం లోపే ఉన్నా ధాన్యాని తూకం వేస్తామని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం



కొనుగోలు కేంద్రాలకు తరలించి గిట్టుబాట ధర పొందాలని రైతులకు సూచించారు.

## నవంబర్ 1 నుండి 9 వరకు గ్రామ గ్రామాన అమరవీరుల వర్ధంతి సభలను జరపండి : సిపిఎం ఎల్ న్యూ డెమోక్రసీ పిలుపు

చంద్రుగొండ మండలం అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక) చంద్రుగొండ మండల కేంద్రంలో సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి వరి కోటి వెంకటరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ కొత్తగూడెం జిల్లా నాయకులు ఎస్కే ఉమర్ ప్రసంగిస్తూ సిపిఎంఎల్ పార్టీలు ఏర్పడ్డ తర్వాత చంద్ర పుల్లారెడ్డి, తరిమెల నాగిరెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, వల్ల వెంకయ్య, పొట్ల రామ నరసయ్య, నీలం రామచంద్రయ్య, బత్తుల వెంకటేశ్వరరావు, రవన్న ముసిమి అమరవీరులు పూనం లింగన్న ,చెలమన్న ఇంకా ఎందరో విప్లవకారులు భూమికోసం, భుక్తి కోసం ప్రజల పక్షాన పోరాడి వారి నిండు ప్రాణాలను బలిదానాలు చేశారు. వారి ఆశయ సాధన కోసం జూలూరుపాడు, చంద్రుగొండ అన్నపురెడ్డిపల్లి, సత్తుపల్లి ఏరియా దమ్మపేట, ములకలపల్లి, అశ్వారావుపేట తదితర ప్రాంతాలలో సిపిఐ ఎంఎల్ న్యూ డిమాక్రసి ఆధ్వర్యంలో పోరాడి అమరులైన అన్న అందరికీ విప్లవ జోహార్ నడిపిస్తూ గ్రామ గ్రామాన అమరవీరుల సభలను జరపాలని జాతీయ పార్టీ ,రాష్ట్ర పార్టీ ,జిల్లా పార్టీల పిలుపుమేరకు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కార్యకర్తలు



నాయకులు ప్రజలు అమరవీరుల సభలో పాల్గొని పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ నాయకుల సవ్వళ్ళ ఆదినారాయణ, మారుతి రాఘవులు, బత్తుల నాగరాజు, ముదిగొండ మల్లయ్య, కారం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### - ఏపీఎం ఆంజనేయులు

సిద్దిపేట/చిన్నకోడూరు, అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక): రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎం ఆంజనేయులు అన్నారు. మండల పరిధిలోని పెద్దకోడూరు, అల్లీపూర్ గ్రామాల్లో బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ నాణ్యతా ప్రమాణాలననుసరించి రైతులు ధాన్యమును వారి బావి వద్దనే ఎండబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వం అందజేస్తున్న మద్దతు ధర పొందాలని తెలిపారు. శుభ్రపరచి తేమ శాతం వచ్చిన ధాన్యం గ్రేడు “ఏ” రకం ధాన్యానికి క్వింటాలుకు రూ. 2320లు, గ్రేడు “బి” సాధారణ రకం ధాన్యానికి రూ. 2300 లు చొప్పున చెల్లించడం జరుగుతుందన్నారు. సన్నధాన్యానికి ప్రోత్సాహకంగా క్వింటాలుకు రూ. 500 లు బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. చిన్నకోడూరు, మల్లారం గ్రామాల్లో సన్న రకం (వడ్లు) ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రైతులు సన్న రకం ధాన్యం కొనుగోలు



కేంద్రాల్లో విక్రయించాలన్నారు. రైతులు అధైర్య పడొద్దని ధాన్యం చివరి గుంజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీ మాచిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఏఈఓ సాత్విక, పంచాయతీ కార్యదర్శి రాజు, కారోబారి రవి, భాగ్య, లత, బట్టు తిరుపతి, తుమ్మల శ్రీనివాస్, రేపాక భూపతి, రైతులు పాల్గొన్నారు.

## కెసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం



తెలంగాణ పత్రిక ప్రతినిధి జహీరాబాద్ : ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ బోర్డు బిఆర్ఎస్ ఇచ్చిన విజ్ఞప్తి మేరకు కరెంటు రేట్లు పెంచకుండా పెంచే నిర్ణయాన్ని ఉపసర్వించుకోవడాన్ని స్వాగతిస్తూలి దీనిని బిఆర్ఎస్ విజంగా భావిస్తూ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ లికేటీఆర్ గారి ,మాజి రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ తన్నీరు హరీష్ రావు గారి,స్థానిక శాసనసభ్యులు శ్రీ కోనింటి మాణిక్ రావు గారిపిలుపుమేరకు విజయోత్సవం నిర్వహించారు ....ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయంలో బాణాసంచా కాల్చి సీట్లు పంచిపెట్టారు ....ఈ సందర్భంగా బి అర్ ఎస్ నాయకులు,కార్యకర్తలు మాట్లాడుతూ కరెంటు చార్జీలు పెంచడం వల్ల పేదల పైన భారం పడుతుందని భావించిన బి అర్ ఎస్ పార్టీ అధినేతలు కేసీఆర్ గారు, కేటీఆర్ గారు,మాజి విద్యుత్ శాఖ మంత్రివర్యులు జగదీష్ రెడ్డి గారు,మాజి స్పీకర్ మధుసూదన చరి గార్లు ముందస్తుగా ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిటీ బోర్డుకు విన్నవించడం జరిగిందని తెలిపారు. ఈ నిర్ణయం వల్ల పేదల పైన పెను భారం తగ్గిందని ఇది బిఆర్ఎస్ విజయవని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ , ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, న్యాల్కల్ మండల పార్టీ అధ్యక్షులు రవీందర్, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి,కోహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలుఇప్పెపల్లి పాక్స్ చైర్మన్ మచెందర్ ,సీనియర్ నాయకులు నామ రవికిరణ్,ఎస్సీ సెల్ అధ్యక్షులు బండి మోహన్,మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్,మాజి కేతకీ సంగమేశ్వర ఆలయ చైర్మన్ నర్సింహ గౌడ్,ఉద్యమకారులు, బి అర్ ఎస్ వి నాయకులు,మాజి సర్పంచ్ లు ఎంపీటీసీ లు,పట్టణ వార్డ్ అధ్యక్షులుకార్యదర్శుల, తదితరులు పాల్గొన్నారు.

## వీరమణి నాట్య కళామండలి కమిటీ ఎన్నిక

### - అధ్యక్షులుగా, వీరమణి, కార్యదర్శిగా, వెంకటేశ్వర్లు.

హుజూర్ నగర్ రూరల్/ మేళ్ళ చెరువు/ అక్టోబర్ 30 ( ( తెలంగాణ పత్రిక):మేళ్లచెరువు మండల పరిధిలోగల నాటక నాట్య కళా మండలి సభ్యులు బుధవారం స్థానిక శ్రీ కస్తూరి వెంకటేశ్వర కళ్యాణ మండపంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరమణి నాటక కళా మండలి వారు మేళ్లచెరువు నాటక సమాజమును ఎన్నుకున్నారు. ఈ కమిటీ దరూరి వెంకటేశ్వర్లు ,జనిగ వెంకటేశ్వర్లు, మోరాల సీతారామరెడ్డి ,రామినేని రాంబాబు, వెంకయ్య ఆధ్వర్యంలో ఎన్నిక జరిగినది. వీరమణి నాట్య కళా మండలి అధ్యక్షులుగా సాదా వీరమణి, ఉపాధ్యక్షులుగా గొట్టం వేలాద్రి, కార్యదర్శిగా జనిగ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా సుదర్శన మోహన కృష్ణమాచార్యులు, కోశాధికారిగా సాదా కొండయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీగా మామిడి కొండలు, సహాయ కార్యదర్శిగా దేరంగుల వెంకటేశ్వర్లు, పబ్లిసిటీ సెక్రటరీగా పసుపులేటి కనకయ్య ,కమిటీ సభ్యులుగా ఆంజనేయులు, భోగాల గురువారెడ్డి, దుర్గయ్య, భావాల నారాయణరెడ్డి, కాకునూరి వెంకటరెడ్డి, వేముల కోటేశ్వరరావు, కందుకూరి వెంకయ్య, మాడుగుల ప్రకాష్ రావు, పందిళ్ళపల్లి పుష్ప, పందిళ్ళపల్లి శ్రీనివాసరెడ్డి ఎన్నికయ్యారు. మా



ఎన్నికలకు సహకరించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు సాదా వీరమని మాట్లాడుతూ... మా ఎన్నికకు సహకరించిన నాటిక కళా మండలి పెద్దలందరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, నాట్య కళా మండలి అభివృద్ధి కి మా శాయా శక్తుల కృషి చేస్తామని, రెండు తెలుగు రాష్ట్రాలలో జిల్లా, రాష్ట్ర నాటక పరిషత్ లను అభివృద్ధి చేయడమే ముఖ్య ఉద్దేశం అని, భవిష్యత్తులో దాతల సహకారంతో కళా వేదికల నిర్మాణానికి కృషి చేస్తామని, దీనికి అందరూ సహకరించాలని తెలియజేశారు.

## ఊరుమందమర్రి చెరువు శిఖం సర్వేలో జాప్యం పై ప్రజల్లో పలు అనుమానాలు

మందమర్రి టౌన్ అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక) ఊరుమందమర్రి చెరువు శిఖం సర్వే ఆలస్యం కావడంతో స్థానికులలో నిరాశ, అసహనం వెల్లువెత్తుతోంది. రోజులు గడుస్తున్నా సంబంధిత అధికారులు స్పందించకపోవడం ప్రజల్లో పలు అనుమానాలకు తావిస్తోంది. సర్వే పూర్తికాకపోవడంతో భూముల హక్కులు నిర్ధారణలో జాప్యం ఏర్పడింది. ఈ జాప్యం వెనుక సంబంధిత అధికారుల నిర్లక్ష్యం ఉన్నదా, లేదా ఇతర కారణాల వల్ల ప్రాధాన్యత తగ్గిందా,అనే ప్రశ్నలు ప్రజల్లో ఉత్కంఠ కలిగిస్తున్నాయి. శిఖం సర్వేను నిర్దేశిత కాలంలో పూర్తి చేసి, భూముల పై ఉన్న అనిశ్చితిని తొలగించాలనే డిమాండ్లు ప్రజల నుండి వ్యక్తమవుతున్నాయి.



# గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో ముమ్మురంగా బీజేపీ సభ్యత్వ నమోదు



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, అక్టోబర్ 30, (తెలంగాణ పత్రిక): భారతీయ జనతా పార్టీ దేశవ్యాప్తంగా క్రియాశీల సభ్యత్వాలు ప్రారంభమైన సందర్భంగా బుధవారం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో మొదటి "బీజేపీ క్రియాశీల సభ్యత్వం" దేవులపల్లి మనోహర్ యాదవ్ సీనియర్ నాయకుల యెల్లు రాంరెడ్డి, కుడిక్యాల రాములు, ఉప్పల మధుసూదన్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో నాగుముదిరాజ్, నర్సింహా, ఐల మహేందర్, నాయిని సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**- కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి**

**- బీఆర్ఎస్ పార్టీ ఏనాడు రైతులను పట్టించుకోలేద**

**- ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు.**

సుల్తానాబాద్,అక్టోబర్-30 (తెలంగాణ పత్రిక):సుల్తానాబాద్ మండలం దేవునిపల్లి, కొదురుపాక, నారాయణపూర్, చిన్న బొంకూర్, మియాపూర్, పెరక పల్లి గ్రామాల్లో సింగిల్ విండో, ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ, రైతుల కోసం మొసలి కన్నీరు కారుస్తూ ఇటీవల కాలంలో బీఆర్ఎస్ లీడర్లు ధర్నాలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. రైతులకు సంపూర్ణంగా రుణమాఫీ చేయకుండా వారిని వడ్డీల పాలు చేసింది గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని,సన్నవడ్లు వేసుకోమని చెప్పి రైతులను దివాలా తీయించింది బీఆర్ఎస్ కాదా అని విమర్శించారు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయడం జరిగిందని వివరించారు. అలాగే, సన్న వడ్లకు క్వింటాలుకు రూ.5 వందల చొప్పున బోనస్ చెల్లించడం జరుగుతుందన్నారు. ఎన్ని క్వింటాళ్ల సన్నవడ్లు అమ్మితే రైతులకు పరిమితి లేకుండా క్వింటాల్ కు రూ. 500 చొప్పున బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ విషయంలో కూడా రైతులను బీఆర్ఎస్ నేతలు అయోమయానికి గురి చేస్తున్నారని మండిపడ్డారు. రైతులు ఎలాంటి అపోహలకు గురికావద్దని ఆయన కోరారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని ఏ గ్రామంలోనైనా రైతుల సంక్షేమానికి పాటుపడేది ఎవరు అనేది రైతులను కలిసి అడిగితే చెప్తారని అన్నారు. వచ్చే యాసంగి పంట నుండి రైతులకు రైతు భరోసా చెల్లించడం జరుగుతుందన్నారు. గతంలో మాదిరిగా జిల్లా యూనిట్ కాకుండా మండలాన్ని యూనిట్ గా తీసుకొని పంటల భీమా పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా రైతు పక్షపాత ప్రభుత్వమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ మోహన్ రావు, సింగిల్ విండో చైర్మన్ సిరిగిరి శ్రీనివాస్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరి మహేందర్,మండల అధ్యక్షులు చిలుక సతీష్, అబ్బయ్య గౌడ్, మండల రమేష్, ఎనగందుల ప్రదీప్, గిరేనేని సంపత్ రావు, అంజన్ రావు, కొండల్ రావు, మాధవ రావు, మోహన్ రెడ్డి, పన్నాళ రాములు, మేకల పొంచలు, శ్యాం సుందర్ రెడ్డి,చెవుల తిరుపతి,సాగర్, నగేష్,తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ స్టాప్ బాల్ పోటీలకు ఎంపికయినా ఇండియన్ మిషన్ స్కూల్ విద్యార్థులు




పాలకుర్తి,అక్టోబర్ -30(తెలంగాణ పత్రిక ):-బసంత్ నగర్ లోని ఇండియా మిషన్ పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు 1) పెసరి అక్షిత్, 2) మెడగొని అంజన్ సాయి గౌడ్,3) మేకల నాని అంబేద్కర్,4) ఎం సాత్విక్ లు నవంబర్ 2 మరియు 3 తేదీలో మెదక్ లో జరగబోవు తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్. పోటీలకు ఎంపికైనట్లు కోచ్ కృష్ణమూర్తి గౌడ్ తెలిపినారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో వీరిని పాఠశాల ప్రిన్సిపల్. శ్రీ మహేంద్ర న్ మరియు కేశో రామ్ సిమెంట్ యజమాన్యం పాఠశాల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు వీరిని అభినందించారు...

# చీకటి వెలుగుల రంగేలి

**- రజనీ జీవితమే ఒక దీపావళి**

చీకట్లను చీల్చుకుంటూ...వెలుగుల్లోకి రజనీవివాహం జరిగి ఇద్దరు పిల్లలు ఉన్నా.. టీచర్ జాబ్ సాధించిన రజనీ.. పట్టుదలతో చేస్తే సమరం.. తప్పకుండా నీదే విజయం.. కష్టపడితే రాదా ఫలితం.. అనే సిద్ధాంతాలను నమ్మారు నిజామాబాద్ జిల్లా బోధన్ కు చెందిన రజనీ.. కష్టపడి చదివి ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా ఉద్యోగం సాధించారు.. వైవాహిక జీవితం పిల్లలు ఉన్నా పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదని నిరూపించారు.. మహిళలు యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు..నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణం రాకాసి పేట్ కు చెందిన వివాహిత గుంజరి రజనీ %ఎ/శీ% తోకల రవీందర్.. డీఎస్సీ ఫలితాల్లో %రా+ు% లో 70.5 మార్కులు, జిల్లా 167 ర్యాంకు సాధించి.. ఉపాధ్యాయురాలిగా ప్రభుత్వ ఉద్యోగాన్ని పొందారు.. ఒకే ఊరిలో ఉన్న మెట్టినిల్లు,, పుట్టినిల్లుకు పేరు తెచ్చిపెట్టి అందరి మన్ననలు పొందారు.. డిగ్రీ పూర్తి అయి బీఈడీ ఎంట్రెన్స్ ఎగ్జామ్ రాసిన సమయంలోనే పెళ్లి సంబంధం కుదరడంతో.. అంతటితో చదువును నిలిపి వేశారు. వివాహం అనంతరం భర్త రవీందర్ కుటుంబీకుల ప్రోత్సాహంతో బీఈడీ డీఈడి బోధన్ లోనే పూర్తి చేశారు.. వైవాహిక జీవితంలో ఇద్దరు ఆడపిల్లలు జన్మించారు.. అనన్య, మోక్ష ఇద్దరు పిల్లలు.. వారికి.. మూడు నెలల పాపతో టెట్ పరీక్షకు హాజరయ్యారు రజనీ.. మండుటెండలో నిజామాబాద్ కు వెళ్ళి పరీక్ష రాశారు.. ఆ పరిస్థితి తల్చుకుంటే చాల బాధ అనిపిస్తుంది కుటుంబ సభ్యులకు.. 2017-2018లో చేపట్టిన డీఎస్సీ కోసం హైదరాబాద్ లోని తన అన్నయ్య దగ్గర ఉండి కోచింగ్ కు వెళ్ళి వచ్చేవారు.. కాని ఆ డీఎస్సీలో ఉద్యోగం సాధించలేక పోయారు..ఎలాగయినా టీచర్ జాబ్ కొట్టాలనే కసితో ఇంట్లో పనులు చేసుకుంటూ పిల్లలను చూసుకుంటు ఇంట్లోనే ప్రిపేర్ అయ్యారు.. డీఎస్సీ నోటిఫికేషన్ రావడంతో బోధన్ లోని లైబ్రరీకి వెళ్ళి ప్రిపేర్ అవ్వడం మొదలుపెట్టారు.. ప్రతి రోజూ ఉదయం తొమ్మిది గంటల నుండీ రాత్రి ఎనిమిది గంటల వరకూ చదువుకునేవారు.. ప్రభుత్వం నిర్వహించిన టెట్ పరీక్ష మొదటి పేపర్ లో 150కి గాను 102.రెండో పేపర్ లో 150కి 120మార్కులు సాదించారు..మిత్రులందరూ డీఎస్సీ కోసం అవనిగడ్డకి వెలినప్పటికి అంత దూరం వెళ్ళి చదువుకోలేక స్థానికంగా అయితే అప్పుడప్పుడు పిల్లల్ని చూడొచ్చని నిజామాబాద్ లోని లైబ్రెరీలలో జాయిన్ అయ్యి ప్రైవేటు హాస్టల్ లో ఉండి చదువుకున్నారు.. ఉదయం నుంది అర్ధరాత్రి వరకు ప్రిపేర్ అయ్యేవారు.. ఇంటి వద్ద పిల్లలు బెంగతో నిద్రలో మమ్మి మమ్మి అనీ కలవరించిన రోజులు ఉన్నాయి... ఆమెను చాలా కష్ట పెడుతున్నట్టు భర్త రవీందర్ కుటుంబ సభ్యులు మనసులో బాధ పడేవారు.. తనకు జాబ్ వస్తుందో రాదోననే టెన్షన్ చూసి చాలా బాధ అనిపించేదని ఆమె భర్త రవీందర్ చెబుతారు.. కాని చివరకు ఆ దేవుని దయవల్ల ఆమే కష్టానికి ఫలితం దక్కిందినీ అంటారు..న్యూమరాలజీ ప్రకారం రజనీ పేరులో ఆచరణాత్మక అధ్యయనం విశ్లేషణాత్మక పరిశోధనాత్మక లాంటి విషయాలు అంతర్లీనంగా దాగి ఉంటాయి.. రజనీ జీవితంలో కూడా అవి టీచర్ ఉద్యోగంతో నిజంగానే నిరూపితం అయ్యాయని చెప్పవచ్చు.. రజనీ అంటే మూన్ లైట్.. చీకటి రాత్రి.. తన జీవితంలో చీకటి రాత్రిని తన కష్టంతో వెలుగుల దీపావళిగా మార్చుకున్నారు రజనీ.. యువత ఆమెను ఆదర్శంగా తీసుకొని లక్ష్యం ఏర్పరచుకోవాలి...



# నూతన ఎస్సై కి సన్మానించిన బిజెపి మండల అధ్యక్షులు మరియు నాయకులు



జహీరాబాద్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 30హద్నూర్ నూతనంగా వచ్చిన ఎస్.ఐ రాజశేఖర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన న్యాల్ కల్ మండలం బీజేపీ అధ్యక్షులు ఓంకార్ యాదవ్ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు శివాజీ రావు పాటిల్ మండలం ప్రధాన కార్యదర్శి మల్లేష్ విష్ణు సునర్ పాండు పాటిల్ రామ్ రెడ్డి బిసి సంఘం మండలం అధ్యక్షులు శివరాజ్ నర్సప్ప బసప్ప అరుణ్ గౌడ్ వీరా రెడ్డి విజయ్ పాటిల్ నర్సింలు నూతన ఎస్ ఐ రాజశేఖర్ ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది

# విద్యుత్ భారాన్ని ఆపడంలో బిఆర్ఎస్ విజయం

**- బిఆర్ఎస్ కోదాడ టౌన్ అధ్యక్షుడు షేక్ నహీం**

కోదాడ టౌన్ అక్టోబర్ 30 తెలంగాణ పత్రిక: 18,500 కోట్ల విద్యుత్ భారాన్ని ఆపడంలో విజయం సాధించినందుకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సంబరాలు జరపాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, కోదాడ మాజీ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశానుసారం కోదాడ పట్టణ అధ్యక్షుడు షేక్ నయీమ్ ఆధ్వర్యంలో కోదాడ పట్టణంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి, బాణాసంచా కాల్చి ఘనంగా సంబరాలు చేశారు.సందర్భంగా షేక్ నయీమ్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల పైన వేయాలనుకున్న 18,500 విద్యుత్ చార్జీల భారాన్ని ఆపడంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి వర్యులు మాన్యశ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మార్గదర్శకత్వంలో , మాజీ స్పీకర్ మధుసూదనచారి,మాజీ విద్యుత్ శాఖా మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి, మాజీ వ్యవసాయ మంత్రి ప్రశాంత్ రెడ్డి పోరాడిన విధానం గొప్పదని ఆయన కొనియాడారు. గత తొమ్మిదేళ్ళ కేసీఆర్ పాలనలో 24 గంటలు కరెంటు ఇచ్చినా ఒక్కపైసా కూడా పన్నుల భారం ప్రజలపై పడకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేసిన ఘనత బీఆర్ఎస్ కే సాధ్యం అని ఆయన అన్నారుపది సంవత్సరాల్లో ఏనాడూ విద్యుత్ చార్జీలు పెంచని మన ప్రభుత్వానికి భిన్నంగా కేవలం 10 నెలల్లోనే 18,500 కోట్ల రూపాయల విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదనలను ప్రభుత్వం చేస్తే ప్రధాన ప్రతిపక్షంగా వాటిని వ్యతిరేకించాలని పబ్లిక్ హియరింగ్ లో పాల్గొని ఈ ఆర్ సి ని ఒప్పిపచడంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల పోరాటం గొప్పది అని ఆయన అన్నారు. మొత్తం ఉమ్మడి రాష్ట్ర చరిత్ర నుంచి మొదలుకొని ఇప్పటిదాకా ప్రధాన ప్రతిపక్షం యొక్క వాదనలోని సహేతుకతను, న్యాయాన్ని విని సంపూర్ణంగా చార్జీల పెంపు ప్రతిపాదనలను ఈ ఆర్ సి తిరస్కరించడం ఇదే మొదటిసారి అని అన్నారు.ప్రధాన ప్రతిపక్షంగా ప్రజల గొంతుకగా నిరంతరం బిఆర్ఎస్ పార్టీ పోరాడుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షుడు నల్లా భూపాల్ రెడ్డి, చింతల నాగేశ్వరరావు, సంగిశెట్టి గోపాల్, కర్ల సుందర్ బాబు, షేక్ అలీమ్, దొంగరి శ్రీను, చలిగంటి వెంకట్, బొజ్జా గోపి, షేక్ అబ్బు, షేక్ ఆరీఫ్, గొర్రె రాజేష్, గంధం శ్రీను, సురేష్ జానీ, బుచ్చిబాబు, తిరుపతిరావు, మాదాల ఉపేందర్, మహింద్ర యూత్ అధ్యక్షుడు లాజర్, బిపిఎల్ జానీ, షేక్ నిస్సార్, సద్దామ్, బాదే రామారావు బెల్లంకొండ ఏడుకొండలు, జి. సైదులు, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



# ముస్త్యాలలో పౌర హక్కుల దినోత్సవం



చేర్యాల, అక్టోబర్ 30, (తెలంగాణ పత్రిక): చేర్యాల మండలంలోని ముస్త్యాల గ్రామంలో బుధవారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ నరేందర్, టైపిస్టు రవీందర్, గ్రామ కార్యదర్శి నరేష్, ఎస్సీ హాస్టల్ వార్డెన్, గ్రామ పెద్దలు, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు యువకులు పాల్గొన్నారు.

# ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసి గొంగడి రుమాలు శాలువాతో సన్మానించిన కురుమ సంఘం నూతన కమిటీ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ అక్టోబర్30( తెలంగాణ పత్రిక)ఉప్పల్ కురుమ సంఘం నూతనంగా ఎన్నికైన కమిటీ ( అనుబంధ కమిటీలు )ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి గొంగడి ,రుమాలు ,శాలువాలతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బండారు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బీరప్ప స్వామి గుడి ప్రాంగణంలో కళ్యాణ మండపం ఏర్పాటు కు సహాయం చేస్తాను అన్నారు. వేలుగుట్ట చైర్మన్ జన్ని రఘు కురుమ, సోము బాలమని , కమిటి సభ్యులందరిని ఎమ్మెల్యే శాలవతో సత్కరించారు ఇట్టి కార్యక్రమంలో కమిటీ సభ్యులు. గోరిగే మల్లేష్ కురుమ.రేవు కృష్ణ కురుమ .గోరిగే పెద్ద మల్లేష్ కురుమ .కొల్లు ఐలయ్య కురుమ నూతన అధ్యక్షులు చిందం వెంకటేశ్ కురుమ. కార్యనిర్వాహక అధ్యక్షులు బర్ల కృష్ణ కురుమ.ఉపాధ్యక్షులు కొండ్ర హనుమంతు కురుమ, ప్రధాన కార్యదర్శి ఎర్ర శ్రీనివాస్ కురుమ. కర్రే శ్రీనివాస్ కురుమ కోశాధికారి శాగ పెంటయ్య కురుమ,ఉప్పల్ కురుమ యువత కమిటి అధ్యక్షులు ముత్యంగారి రాకేష్ కురుమ. ప్రధాన కార్యదర్శి కరికే మహేష్ఉప్పల్ కురుమ మహిళ కమిటీ ఉపాధ్యక్షురాలు ముత్యంగారి లత కురుమ, ప్రధాన కార్యదర్శి కెమిడి ఇందిర కురుమ. తదితరులు పాల్గొన్నారు,





# అన్ని పాఠశాలల్లో చెకుముకి సైన్స్ సంబరాలు జరపాలి




**- సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కె.కనకరాజు**

సిద్దిపేట/చిన్నకోడూరు, అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక): నవంబర్ 07న పాఠశాల స్థాయిలో సైన్స్ సంబరాలను జిల్లాలోని అన్ని పాఠశాలల్లో నిర్వహించాలని సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కె.కనకరాజు కోరారు. బుధవారం చిన్నకోడూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు %ూ%. లక్ష్మయ్య సైన్స్ సంబరాల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 7న పాఠశాల స్థాయిలో, 21న మండల స్థాయిలో, 28న జిల్లా స్థాయిలో చెకుముకి సైన్స్ సంబురాలు-2024 నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. డిసెంబర్ మాసంలో ఆదిలాబాద్ జిల్లాలో రాష్ట్ర స్థాయి సంబురాలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాద్యాయులు మంజుల, మనోజ, విజయకుమారి, వెంకటేశం, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు

# ఆలయ నిర్మాణానికి 50 లక్షల నిధులు మంజూరు



**- నిధుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యేను సన్మానించిన గ్రామస్తులు**

నిర్మల్ జిల్లా లోకేశ్వరం అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక):లోకేశ్వరం మండలం మన్మద్ గ్రామంలో రామ మందిర నిర్మాణానికి ప్రభుత్వం రూ 50 లక్షల నిధులను మంజూరు చేసినందుకు గాను బుధవారం గ్రామ ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ను భైంసాలోని ఆయన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికై ఎమ్మెల్యే చేస్తున్న కృషిని కొనియాడారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ పృథ్వీ రాజ్ పటేల్, గ్రామ పెద్దలు ఆలూరి శేఖర్ రెడ్డి, నారాయణ, అనిల్, రమేష్, రాజు, శంకర్, భోజరాం, మరియు మాజీ ఎంపిటిసి గంగాధర్ పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న అధికారికి కలెక్టర్ సత్కారం



నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్-30-తెలంగాణ పత్రిక:- బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిఆర్ఓ భుజంగరావు ఖమ్మం జిల్లాకు బదిలీ అయినా సందర్భంగా ఏర్పాటుచేసిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొని ఆయనకు మెమొంటో అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవో కోమల్ రెడ్డి, అధికారులు, తహసిల్దార్లు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వీరభద్ర గార్డెన్ లో కుల సర్వేపై శిక్షణ

చేర్యాల, అక్టోబర్ 30, (తెలంగాణ పత్రిక): చేర్యాల పట్టణ కేంద్రంలోని శ్రీ వీరభద్ర గార్డెన్ లో సామాజిక ఆర్థిక విద్య ఉపాధితో పాటు కుల సర్వేపై బుధవారం మాస్టర్ ట్రైనర్ రామస్వామి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సమీర్ హమీద్ ఖాన్, ఎంపీడీవో మహమ్మద్ మహబూబ్ అలీ, జిల్లా మాస్టర్ ట్రైనర్ రామస్వామి, మున్సిపల్ కమిషనర్ నాగేందర్, మున్సిపల్ మేనేజర్ ప్రభాకర్, ఆర్ఐ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల స్థాయిలో, మున్సిపాలిటీ పట్టణ స్థాయిలో అందరికీ శిక్షణ ఇవ్వడం జరిగింది.

# రైతుల ఖాతాలో 48 గంటల్లో డబ్బులు జమ

**- అధికారులకు ఆదేశాలు...ఆలస్యమైతే కఠిన చర్యలు తప్పవు**

**- కలెక్టర్ ఇలా త్రిపాఠి**





తెలంగాణ పత్రిక,నల్లగొండ అక్టోబర్ 30:ధాన్యం అమ్మిన రైతుల బ్యాంకు ఖాతాలలో రెండు రోజుల్లో డబ్బులు జమ అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.బుధవారం ఆమె నల్గొండ సమీపంలోని ఆర్జాల బావి, ఎస్ఎల్బీసీ బత్తాయి మార్కెట్ల వద్ద ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి రైతులతో ముఖాముఖి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ధాన్యానికి ప్రకటించిన మద్దతు ధర పొందేందుకు రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కోరారు.తేమశాతం ఎక్కువగా లేకుంటే వెంటనే కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా రైతులు ధాన్యం అమ్మిన డబ్బులు వారి ఖాతాలో రెండు రోజుల్లో జమ అయ్యేందుకు పట్టాదారు పాస్ పుస్తకం ,ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ కాపీలు కొనుగోలు కేంద్రాల్లోనే అందజేస్తే రెండు రోజుల్లోనే వారి అకౌంట్లో నిధులు జమ చేస్తామని తెలిపారు. సన్నధాన్యానికి, దొడ్డు ధాన్యానికి వేరువేరుగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం సన్నధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇస్తున్నదని, రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కొనుగోలు కేంద్రాల నిర్వహకులు ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని,అవసరమైతే ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఇంకా ఎక్కువ లారీలను పంపించడం జరుగుతుందని, అలాగే గోదాములలో ధాన్యం అన్లోడ్ జాప్యం జరగకుండా తక్షణమే అన్లోడ్ చేసుకోవాలని ఆమె మిల్లర్లతో కోరారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు ధాన్యం కొనుగోలు వేగవంతంతో పాటు, ట్యాబ్ ఎంట్రీ వెంటనే పూర్తి చేయాలన్నారు.అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, జిల్లా మార్కెటింగ్ అధికారి ఛాయాదేవి, జిల్లా సహకార శాఖ అధికారి పత్యా నాయక్ ,పిఎసిఎస్ అధ్యక్షులు నాగరత్నం రాజు, తదితరులు ఉన్నారు.

# సమగ్ర ఇంటింటి సర్వేను పకడ్బందీగా చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్-30-తెలంగాణ పత్రిక:- బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ అంశాలపై ఇంటింటి సమగ్ర సర్వే నిర్వహణపై అధికారులకు నిర్వహించిన అవగాహన, శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో సమగ్ర ఇంటింటి సర్వేను పగడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి 150 గృహాలకు ఒక ఎన్యుమరేషన్ బ్లాకుగా పరిగణించాలన్నారు. ప్రతి ఎన్యుమరేషన్ బ్లాకు కు ఒక ఎన్యుమరేటర్ అధికారి బాధ్యుడిగా ఉంటారని, కేటాయించిన ఎన్యుమరేషన్ బ్లాక్ లోని ప్రతి కుటుంబానికి సంబంధించి నిర్దేశించిన అన్ని వివరాలను సేకరించాలని ఆదేశించారు. సేకరించిన అన్ని వివరాలు ఖచ్చితత్వంతో ఉండాలన్నారు. ప్రతి అధికారి సమయానికి తమకు కేటాయించిన ప్రదేశానికి చేరుకొని సర్వేను ప్రారంభించాలన్నారు. సర్వే నిర్వహించిన ప్రతి ఇంటికి సర్వే పూర్తయినట్లుగా తెలిపే స్టిక్కర్ ను అతికించాలన్నారు. సర్వే వివరాల డాటాను ఎటువంటి లోటుపాట్లు లేకుండా నమోదు చేయాలని సూచించారు. సూపర్వైజర్లు ఎన్యుమరేటర్ అధికారి నిర్వహించిన సర్వేలోని 10 శాతం వివరాలను ర్యాండంగా తనిఖీ చేయాలని, సర్వే సమయంలో ఏవైనా ఇబ్బందులు తలెత్తినా పైఅధికారులకు సమాచారం తెలియజేయాలనీ సూచించారు. అనంతరం మాస్టర్ ట్రైనర్లు అధికారులకు శిక్షణను ఇచ్చి సర్వేకు సంబంధించి వివరాల నమోదులో సందేహాలను నివృత్తి చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి జీవరత్నం, డిపిఓ శ్రీనివాస్, జెడ్పి సీఈఓ గోవింద్, ట్రైనర్లు, ఎంపీడీవోలు, తహసిల్దార్ లు, ఎంపీవోలు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.






# 18,500 కోట్ల విద్యుత్ భారాన్ని ఆపడంలో విజయం సాధించినందుకు జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ సంబరాలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 30. తెలంగాణ పత్రికరాష్ట్ర ప్రభుత్వం ప్రజల పైన వేయాలనుకున్న 18,500 విద్యుత్ చార్జీల భారాన్ని ఆపిన సందర్భాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు కామారెడ్డి మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్ ఆదేశానుసారం బుధవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తాలో కామారెడ్డి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అద్యక్షులు యంకె ముజిబోద్దీన్ ఆధ్వర్యంలో ప్రజల తరపున బుధవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తాలో పాఠకులు, భానసంచలు కాల్చి సంబరాలు చేసుకున్న కామారెడ్డి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, కామారెడ్డి నియోజకవర్గ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. పది సంవత్సరాల్లో ఏనాడూ విద్యుత్ చార్జీలు పెంచని బిఆర్ఎస్ ప్రభుత్వానికి భిన్నంగా కేవలం 10 నెలల్లోపు 18,500 కోట్ల రూపాయల విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదనలను ప్రభుత్వం చేస్తే ప్రధాన ప్రతిపక్షంగా వాటిని వ్యతిరేకించాలని పబ్లిక్ హియరింగ్ లో పాల్గొని ఈ ఆర్ సి ని ఒప్పించగలిగామని కేటీఆర్ అన్నారు. మొత్తం ఉమ్మడి రాష్ట్ర చరిత్ర నుంచి మొదలుకొని ఇప్పటిదాకా ప్రధాన ప్రతిపక్షం యొక్క వాదనలోని సహేతుకతను, న్యాయాన్ని విని సంపూర్ణంగా చార్జీల పెంపు ప్రతిపాదనలను ఈ ఆర్ సి తిరస్కరించడం ఇదే మొదటిసారి అని కేటీఆర్ అన్నారు.. ప్రధాన ప్రతిపక్షంగా ప్రజల గొంతుకను వినిపించిన ఇలాంటి సందర్భం చారిత్రాత్మకం అన్నారు.రాష్ట్ర ప్రజల పైన అడ్డగోలుగా విద్యుత్ చార్జీలు పెంచాలని ప్రభుత్వం చేసిన ప్రయత్నాన్ని సరైన పద్ధతిలో శాస్త్రీయంగా ఈ ఆర్ సి ముందు ఉంచడంలో విజయం సాధించామన్నారు. పార్టీ అధినేత కేసిఆర్ ఆదేశాల మేరకు స్వయంగా తనతో పాటు మాజీ విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్ రెడ్డి ఇతర సీనియర్ నాయకులు రాష్ట్ర ఈఆర్సీ నీ కలిసి విద్యుత్ చార్జీల పెంపును ఆపాలని కోరామని, ఆ తర్వాత జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో మాజీ మంత్రులు ప్రశాంత్ రెడ్డి, మాజీ స్పీకర్ మధుసూదనాచారీ పాల్గొని ప్రజల తరపున వాదనలను గట్టిగా వినిపించారన్నారు ..తాను స్వయంగా సిరిసిల్లలో జరిగిన విద్యుత్ చార్జీల పెంపు ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొని ప్రజల వాదనను ఈఆర్సికి ఒప్పించడం జరిగిందని కేటీఆర్ గుర్తు చేశారు ఈ ఆర్ సి ప్రజల నుంచి వచ్చిన తీవ్రమైన వ్యతిరేకతను, ప్రజాభిప్రాయ సేకరణను, ప్రధాన ప్రతిపక్షంగా తాము వినిపించిన వాదనలను పరిగణలోకి తీసుకొని ప్రజల పైన భారీ విద్యుత్ భారాన్ని మోపకుండా ప్రభుత్వాన్ని నియంత్రించిన తీరు గొప్పది అన్నారు ప్రజల పైన భారీ విద్యుత్ భారం మోపకుండా ప్రజల పక్షాన నిలిచిన ఈ ఆర్ సి కి కూడా ఈ సందర్భంగా కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు.

# బాధలను తరిమే జ్ఞాన వెలుగు దీపావళి

**- సుప్రసిద్ధ చిత్రకారులు రుస్తుం**






సిద్దిపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక): దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని రుస్తుం ఆర్ట్ గ్యాలరీలో 'జ్ఞాన వెలుగు దీపావళి' చిత్రాన్ని అంతర్జాతీయ చిత్రకారులు రుస్తుం బుధవారం ఆవిష్కరించారు. ఈ మాట్లాడుతూ ముందుగా అందరికి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగలు సంస్కృతిని కళావంతం చేస్తాయని, దీపావళి దీపంత దివ్వెల దీపాల పండుగ అని అజ్ఞానందకారంలో కొట్టుమిట్టాడుతున్న మానవాళికి ఆనందాల దీపావళి జ్ఞానకిరణ వెలుగుల దారి చూపుతుందని విజయాలను అందిస్తుందని తరతరాలుగా సంస్కృతి ప్రగాఢ విశ్వాసం ఉందని చెప్పారు. దివాళి అందరి బతుకుల్లో సంతోషాలను నింపాలని బంగారు తెలంగాణలో ముఖ్యంగా నిరుద్యోగులకు జీవనోపాధి దీనులకు సంక్షేమ పథకాలు అందనివారికి అందించాలని దీపావళి నిర్లక్ష్యాన్ని, భాధ్యతారాహిత్యాన్ని ప్రపంచ నలుమూలల తరిమి అందరి జీవితాల్లో శాంతి భద్రతలు సహజీవనం ఐక్యత అన్యోన్యత సంతోషాలను పెంపొందించాలన్నారు. అప్రమత్తతో వుండి పటాకులను కాల్చేదగ్గర చిన్నారులను దూరంగ ఉంచి దీపావళి పండుగ ఆనందాలను అందరు ఆస్వాదించాలని మానవతా చిత్రకారులు రుస్తుం ఆకాక్షించారు. ఆర్ఎఫ్ అధ్యక్షురాలు జులేఖరుస్తుం నైరూప్య చిత్రకారుడు నహీంరుస్తుం, అసిస్టెంట్ ప్రొఫెసర్ రుబీనారుస్తుం, మొహ్మద్ సాధిక్, రహీమ్ ఎం డి, తదితరులు పాల్గొన్నారు.

# స్కాలర్ షిప్ లు ప్రభుత్వాల భిక్ష కాదు విద్యార్థుల హక్కు




అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక) చేగుంట :. మండల కేంద్రంలో బుధవారం నాడు ఎబీవీపీ ఆధ్వర్యంలో నాడు పెండింగ్ లో ఉన్న 7500 కోట్ల స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బండారి ప్రశాంత్ చేగుంట మండల కేంద్రంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించడం జరిగింది.తెలంగాణ రాష్ట్రంలో పాలకులు మారిన ప్రజల బ్రతుకులు మారడం లేదని గత పాలకులు విద్యారంగాన్ని పూర్తిగా విధ్వంసం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం సైతం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ మరింత విధ్వంసం చేస్తుందని . స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యవేక్షిస్తున్న విద్యారంగానికి బడ్జెట్ కనీస నిధులు కేటాహించకుండా గతం కంటే తక్కువ (6.5%) కేటాయించడం అంటే ఈ రాష్ట్ర ప్రభుత్వానికి విద్యారంగంపై ఎంత చిత్తశుద్ధి ఉందో అవగతం అవుతుంది. పేద, మధ్య తరగతి విద్యార్థుల ఉన్నత చదువు కోసం సంజీవని లాంటి ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని ఈ ప్రభుత్వం తూట్లుపొడిచే ప్రయత్నం చేయడం సిగ్గుచేటు. గత మూడు సంవత్సరాలుగా దాదాపు రూ.7500 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు పెండింగ్లో ఉన్నా ఈ ప్రభుత్వం ఏమీపట్టనట్లు వ్యవహరిస్తున్న తీరును ఏబీవీపీ తీవ్రంగా పరిగణిస్తున్నాయి. రాష్ట్రంలో స్కాలర్షిప్స్, రీయింబర్స్మెంట్ పై ఆధారపడి దాదాపు 15 లక్షల మందికి పైగా విద్యను అభ్యసిస్తున్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం స్కాలర్షిప్స్ ఇవ్వకుండా. ఫీజు రీయింబర్స్ చేయకుండా పేద విద్యార్థుల జీవితాలను అంధకారంలోకి నెట్టే కుట్ర చేస్తుంది. పేద విద్యార్థులపై ప్రభుత్వ కుట్రలు ఆపి వెంటనే పెండింగ్లో ఉన్న 7500 కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్షిప్లను విడుదల చేయాలనీ ఏబివిపి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ కార్యకర్తలు వంశీ రామకృష్ణ హరి నవీన్ లక్ష్మీ ప్రియా వర్ష మనోజ్ శరణ్య నవ్య తదితరులు పాల్గొన్నారు

# పేద మధ్య తరగతులను ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రైవేటు ఫైనాన్స్ సంస్థలు

- మూడు పువ్వులు ఆరు కాయలు
- వడ్డీలకి అప్పులు ఇచ్చి తర్వాత వేధింపులు
- అధిక భారంతో సతమతమవుతున్న సామాన్యులు
- వారాలు నెలల పేరిట ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థల పేరుతో జోరుగా వడ్డీ వ్యాపారం
- ప్రభుత్వ కట్టడి కనుమరుగు
- డబ్బులు కట్టాలంటూ వేధింపులకు గురి చేస్తున్న ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థలు
- జిల్లా పాలన అధికారి స్పందించేనా !

కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 30. (తెలంగాణ పత్రిక )జిల్లా కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో అక్రమ వడ్డీ వ్యాపారం రోజురోజుకు పట్టించుకునే వారు లేక సామాన్య మధ్యతరగతి కుటుంబాలే వీరికి ఆదాయం, వార వారం నెల నెల రాత్రి పగలు తేడా లేకుండా వడ్డీకి డబ్బులు ఇవ్వడం వసూలు చేయడం అలవాటుగా మారిన వైనం..?

## గతంలో ఇలాంటి ఫైనాన్స్ లు..!

గతంలో మైక్రో ఫైనాన్స్ సంస్థ పేరిట వార వారం అధిక వడ్డీలకు డబ్బులు ఇచ్చి కట్టలేకపోయినా బాధితులు ఎందరో ఆత్మహత్యలు చేసుకున్న సంగతి తెలిసిందే. అది మరవక ముందే కొన్ని రకాల వడ్డీ వ్యాపారం సంబంధించిన ఫైనాన్స్ లు, వడ్డీ వ్యాపారస్తులు లోన్లు ఇస్తామంటూ పేద మధ్య తరగతి వాళ్ళని చురుగ్గా తీసుకుంటూ వ్యాపారం కొనసాగిస్తున్నారు. వారికి ఒక్కోసారి డబ్బులు ఇవ్వక పోయేసరికి బాధితుల ఇంటికి వెళ్లి ఇస్తే కానీ మీ ఇంటి దగ్గర నుండి వెళ్ళము లేకపోతే గ్రూపులో ఎంతమంది ఉంటే కలిపి కట్టాలి. అంటూ వేధింపులకు గురి చేస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. వీరిని కట్టడి చేయకపోతే మాకు ఆత్మహత్యలే శరణ్యం అంటున్నారు. ప్రభుత్వం ఇకనైనా వీరిని కట్టడి చేయాలని కోరుతున్నారు. గతంలో కనుమరుగు అయిపోయిన సందర్భంలో డ్వాక్రా సంఘాల ద్వారా బ్యాంకుల లింకేజీ నుండి అప్పులు ఇవ్వడం ప్రారంభించింది. మధ్యతరగతి కుటుంబాల అవసరాలను బట్టి బ్యాంకులో రుణాలు ఇస్తున్నప్పటికీ, మధ్యతరగతి పేదరిక కుటుంబాలను ఆసరా తీసుకొని




మళ్ళీ రోజు రోజుకు పుంజుకుంటున్న వడ్డీ వ్యాపారం.

## అసలు ఈ వ్యాపారం పై కట్టడి..?

మధ్యతరగతి రోజువారి కూలీలు కార్మికులు యువకుల వాళ్లే వీరికి వ్యాపారం. రోజుకు రూ 10 నుండి రూ20ల చొప్పున వడ్డీకి అప్పులిచ్చి చక్ర వడ్డీ వసూలు చేస్తున్నారని సర్వత్ర విమర్శలు ఉన్నాయి ప్రజల అవసరాలను ఆసరగా చేసుకొని వారం వారం కట్టే విధంగా గ్రూపులను ఏర్పాటు చేయడం వారి ద్వారా పరిచయాలు పెంచుకొని వారి వ్యాపారాన్ని విస్తరించడం. సుమారు ఐదు నుంచి పదిమంది సభ్యులుగా చేర్చుతూ వారి నుండి ఏకంగా వారానికి ఒకసారి అందరి డబ్బులను ఒకరి దగ్గర పోగు చేసి వాటిని వసూలు రూపేనా కొనసాగుతున్న దందా, ఇది అదునుగా అధిక వడ్డీలకు డబ్బులు ఇచ్చి అనేక విధాలుగా ఇబ్బందుల కు గురిచేస్తున్నారు.

## పెట్టుబడి లేకుండా వ్యాపారం..?

ఎలాంటి పెట్టుబడి లేకుండా నాలుగు పైసలు ఉంటే చాలు వ్యాపారాన్ని మొదలు పెట్టేయవచ్చు,ఎక్కువగా ఈ వ్యాపారం గ్రామాల్లోని సామాన్య ప్రజలను టార్గెట్ గా చేసుకొని బయట ప్రాంతాల నుంచి వచ్చి వారం వారం వ్యాపారాలు గుట్టుగా కొనసాగుతున్నాయి.ఈ వ్యాపారం లో పెసులు బాటు ఉదయము, కొందరు, సాయంత్రం వేళలో కొందరు ఇలా రోజువారి గా వసూలు




చేస్తు గ్రామాల్లో చక్కర్లు కొడుతున్నారు. గడువు లోపు అప్పు తీర్చకుంటే తీసుకున్న అసలుతో పాటు లెక్క గట్టి తిరిగి అసలుగా అప్పు కట్టే విధంగా నోటు రాసుకోవడం చేస్తున్నారు.

## ముక్కు పిండి వసూలు..?

వీరికి కిరాణా సముదాయాలు, కూరగాయల వ్యాపారస్తులు,చిన్న వ్యాపారులను లక్ష్యంగా చేసుకుని వడ్డీ వ్యాపారులు అప్పులుగా ఇస్తూ దందా కొనసాగిస్తున్నారు. అయితే కొన్నిసార్లు అప్పు వసూలు చేసే సమయంలో గొడవలు జరిగిన సందర్భాలు లేకపోలేదు, అదేవిధంగా సొమ్ము కట్టలేని వ్యాపారులు మాకం మారుస్తున్న సందర్భాలు అనేకంగా ఉన్నాయి. కొంత మంది బాధితులు ఎళ్ళి ఎల్లక డబ్బులు చెల్లించలేమని ఎంత వేడుకున్న వినిపించుకోకుండా వాళ్ళ ఆత్మాభిమానం భంగం కలిగేలా ప్రవర్తించడం వీరి నైజం,ఏది ఏమైనా తమ డబ్బులు వసూలు చేసుకునేందుకు ఎంతటి ఒత్తిడినైనా తీసుకువచ్చి ముక్కు పిండి వసుళ్ళకు పాలు పాడుతారు. జిల్లా లో పలు గ్రామాల్లో కోట్ల వడ్డీ వ్యాపారం జరుగుతున్న ఎవరి పట్టింపు లేకపోవడంతో వడ్డీ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలు గా వర్ధిల్లుతుంది. ఈ వ్యాపారాన్ని కట్టడి చేసి పేద ప్రజల ఆర్థిక దోపిడి నుంచి కాపాడలని మేధావి వర్గం భావిస్తుంది.దీని ద్వారా ప్రభుత్వానికి పెద్ద మధ్య తరగతి కుటుంబాల నుండి ఒత్తిడి పెరిగే అవకాశం కూడా రావచ్చు, ఇలాంటి వడ్డీ వ్యాపారానికి కట్టడి చేసే విధంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వడ్డీ వ్యాపారుల నుండి వెసులుబాటు కలిగే విధంగా ప్రచార మాధ్యమాల ద్వారా, డ్వాక్రా మహిళలకు ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టి ఇలాంటి వడ్డీ వ్యాపారం నుండి బయటపడే మార్గాలను ప్రజలలో అవగాహన కల్పించే కార్యక్రమాలను చేపట్టాలని కోరుతున్నారు.

# ఆవేశంలో ఓ మహిళ రైలు కిందపడి ఆత్మహత్య

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) అక్టోబర్ 30 తన ఆవేశమే తనకు శత్రువు అనే సామెత.నగరశివారులో ఆర్సపల్లి గేట్ దాటిన తరవాత ఓమహిళ గుర్తుతెలియని రైలు కింద పడి ఆత్మహత్యచేసుకుంది.రైల్వే ఎస్ఐ సాయరెడ్డి తెలిపినవివరాల ప్రకారంబోదన్ మండలం అచన్ పల్లికిచెందిన అసది సుజాత (38) అర్సపల్లికి చెందినట్రాక్టర్ డ్రైవర్ అసధి రవితో 14 సంవత్సరాల క్రితంప్రేమ వివాహం జరిగిందన్నారు.అయితేకుటుంబీకులు,కాలనీ వాసులు తెలిపిన వివరాల ప్రకారం మృతురాలి కి ఆవేశం ఎక్కువగా ఉండేదని, చీటికిమాటికి భర్త తో కూడా గొడవకు దిగేదని,అలాగే పక్క ఇంటి వారితో కూడా తరచుగా గొడవకు పడుతూ ఉండేదని స్థానికులు తెలిపారని ఎస్ఐ అన్నారు. రాత్రి మంగళవారం కూడా మృతురాలు పక్కింటి వారితో గొడవ పడి ఇంటి నుండి రాత్రి 9.30 నిమిషాలకు బయటకు వెళ్ళగా భర్త అంతట వెతికినా కనిపించ లేదని,బుధవారం ఉదయం పట్టాల పక్కన మృతదేహం రైలు పట్టాల పక్కన కనిపించిందని భర్త తమకు సమాచారం ఇచ్చినట్లు రైల్వే ఎస్సై



సాయి రెడ్డి వివరించారు.తన భార్య మృతి పై తనకు ఎవరి పై ఎలాంటి అనుమానం లేదని, దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

# కేతేపల్లి: త్వరలోనే డబల్ రోడ్డు నిర్మాణం పనులకు భూమి పూజ

**- ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి జూపల్లి కృష్ణారావు రాక**

తెలంగాణ పత్రిక: పాన్గల్ మండలం ప్రతినిధిపాన్ గల్ మండలం కేతేపల్లి గ్రామంలోని డబల్ రోడ్డు నిర్మాణం పనులు ఎప్పుడు..? ఎప్పుడ అని ఎదురు చూస్తున్నా గ్రామ ప్రజల కోరిక త్వరలోనే నెరవేరానున్నాయి వచ్చే నెల మొదటి వారంలో డబల్ రోడ్డు నిర్మాణానికి 50ఫిట్లా రోడ్డు నిర్మాణంలో ఇల్లు కోల్పోయిన వారికి మొదటి విడతలో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి కేతేపల్లి రవి తెలిపారు. రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ, మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో పెండింగ్ లో ఉన్న ప్రతి అభివృద్ధి పనిని చేపడతామని అన్నారు. త్వరలోనే పెండింగ్ లో ఉన్న బ్రిడ్జి నిర్మాణం



పనులను చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. దీనికి గ్రామ ప్రజలు, పెద్దలు అకరించాలని కోరారు.

# ధాన్యం కొనుగోలుకు రైస్ మిల్లర్లు సహకరించాలి



**-హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

హనుమకొండ జిల్లా ప్రతినిధి : అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక)ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు సంబంధించి జిల్లాలో కొనసాగుతున్న దాన్యం కొనుగోలు ప్రక్రియలో రైస్ మిల్లర్లు సహకరించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, డిఆర్డిఏ, అధికారులు, రైస్ మిలర్లతో ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జీవో 27 ప్రకారం 10% బ్యాంకు గ్యారంటీ, లేదంటే సెక్యూరిటీ డిపాజిట్ ను సమర్పించినట్లయితే ధాన్యాన్ని కేటాయిస్తామని పేర్కొన్నారు. దాన్యం కొనుగోలు ప్రక్రియలో ఒక్కో రైసు మిల్లులకు ఒక్కో వ్యవసాయ విస్తరణ అధికారిని నియమించడం జరుగుతుందన్నారు. వారం రోజుల లోపు బ్యాంకు లేదా సెక్యూరిటీ డిపాజిట్ ను రైస్ మిల్లర్లు సమర్పించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైస్ మిల్లర్లు సహకరించాలని కలెక్టర్ కోరారు. సన్న, దొడ్డు రకం ధాన్యాల లోడులను వేరువేరుగా రైస్ మిల్లులకు తరలించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఏవైనా సమస్యలు ఎదురైతే 24 గంటల్లోగా అధికారులు పరిష్కరించాలన్నారు. నిబంధనల మేరకు ధాన్యం కొనుగోలు ప్రక్రియను చేపట్టాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఆర్డిఓ నాగ పద్మజ, జిల్లా మార్కెటింగ్ అధికారి అనురాధ, సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సిపిఐ(ఎం) మండల మహాసభలను జయప్రదం చేయండి

కొండపాక, అక్టోబర్ 30, (తెలంగాణ పత్రిక): నవంబర్ 7న జరిగే సిపిఐ (ఎం) మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల్ నర్సయ్య పిలుపునిచ్చారు. బుధవారం రోజున ప్రజా సంఘాల కార్యాలయం రవీంద్రనగర్ వద్ద మండల కమిటీ సమావేశం మూడోజు కనకాచారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్ నర్సయ్య మాట్లాడుతూ మండల మూడవ మహాసభలు నవంబర్ 7న దుద్దెడ గ్రామంలో జరుగుతున్నాయని పార్టీ కార్యకర్తలు సన్నద్ధం కావాలని తెలిపారు. ఈ మహాసభలో మండలంలోని స్థానిక సమస్యలపై చర్చించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఒకటి రెండు తేదీలలో సిద్దిపేట జిల్లా మూడో మహాసభలు గజ్వేల్ పట్టణంలో జరుగుతాయని పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు పార్టీ మహాసభలకు ప్రజలు సహాయ సహకారాలు అందించి జయప్రదం చేయాలని కోరారు. దేశవ్యాప్తంగా రైతాంగ కార్మిక పోరాటాలను నిర్వహించిన ఘనత సిపిఎం పార్టీకే దక్కుతుందని కొనియాడారు. రాబోయే కాలమంతా ఎర్రజెండాదే అని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ



శ్రేణులు కార్యకర్తలు నిరంతరం సైనికుల మాదిరిగా పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు తాటోజు రవీంద్ర చారి, కొమురవెల్లి కనకయ్య, మూడోజు కనకాచారి, సురేందర్ నాయకులు కొమురయ్య, గడ్డమీది ఐలయ్య, నారాయణ, జగపతి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ సర్వే పై శిక్షణ కార్యక్రమం

హన్మకొండ జిల్లా ప్రతినిధి : అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక)హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం మండల ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై ఎన్యుమెరేటర్స్ మరియు సూపర్వైజర్స్ కు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమం లో ఏపీఎం ఐకేపీ మరియు ఏ ఈ పీ ఆర్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ చార్జీలు పెంచకుండా ఆపాం..

**- మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్**

( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు %ఎ%అక్టోబర్ 30:విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై భారం వేయాలనే ప్రభుత్వ ప్రయత్నాన్ని ఇ ఆర్ సి ద్వారా తిరస్కరింప చేయడంలో విజయం సాధించామని మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. దీంతో ప్రజలపై రూ. 18 వేల 500 కోట్ల భారం పడకుండా పోయిందన్నారు. కేటీఆర్ పిలుపు లో భాగంగా టిఆర్ఎస్ శ్రేణులు స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద బుధవారం నిర్వహించిన సంబరాలలో శంకర్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మతాబులు పేల్చారు. అంత కు మునుగు పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు.రుణమాఫీ పూర్తిగా మాఫీ కాలేదని, రైతు భరోసా ఇవ్వడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో బి ఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటరెడ్డి, కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి,పిఎస్ సిఎస్ చైర్మన్ గుండా వెంకన్న,బత్తిని అనిల్ గౌడ్, విజయ్ యాదవ్,



కొమ్ము అనిల్, భోజ్య నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు పార్టీ యువజన నాయకులు రైతులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మఫ్టీలో ఆకతాయిలు,పోకిరీల

# అటకట్టిస్తున్న జిల్లా షీ టీమ్...

**బైక్ లపై ర్యాష్ డ్రైవింగ్ చేస్తు విద్యార్థినిలకు ఇబ్బందులకు గురి చేస్తున్నా 05 గురు ఆకతయాలను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న షీ టీమ్.**

**మహిళలు,విద్యార్థినిలు వేధింపులకు గురైనట్లు అయితే జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425కు పిర్యాదు చేయండి.**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్., సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక అక్టోబర్ 30:**

రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణ కేంద్రంలో శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ వద్ద కొంత మంది పోకిరీలు బైక్‌లపైప్రతి రోజు సాయంత్రం ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ విద్యార్థినీలను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్న సమాచారం మేరకు షీ టీమ్ సభ్యులు మఫ్టీ లో పాటశాల వద్ద నిఘా ఉంచి 05 గురు పోకిరీలను అదుపులోకి తీసుకొని పెట్టి కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. మహిళలను ,విద్యార్థినుల వేధించిన, వెంబడించిన సామాజిక మధ్యమాల ద్వారా వేధించిన కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణ కేంద్రంలో శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ వద్ద కొంత మంది ఉదయం,సాయంత్రం సమయంలో బైక్ లపై ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ విద్యార్థినిలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని జిల్లా షీ టీమ్ కి సమాచారం ఇవ్వగా బుధవారం రోజున సాయంత్రం జిల్లా షీ టీం సిబ్బంది పాటశాల వద్ద మఫ్టీలో ఉండగా బైక్ పై ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్న 05 గురు వ్యక్తులను రెడ్ హ్యాండెడ్ పట్టుకొని వారిపై పెట్టి కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. మహిళలు మరియు చిన్న పిల్లల రక్షణ విషయంలో జిల్లా పోలీసు శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని,జిల్లాలో విద్యసంస్థల వద్ద రద్దీగాల ప్రదేశాల్లో షీ టీమ్ సిబ్బంది మఫ్టీలో నిరంతరం నిఘా ఉంచుతూ ఈ సంవత్సరం మహిళలను, విద్యార్థినులకు వేధిస్తున్న పోకిరీలపై 42 కేసులు నమోదు చేయడం జరిగిందని, 51పెట్టి కేసులు నమోదు చేసి వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగిందని, మరల వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడం జరిగిందని తెలిపారు. మహిళలు యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా జిల్లా షీ టీమ్ ని సంప్రదించాలని, నేరుగా సంప్రదించలేని వారు షీ టీమ్ నంబర్ 87126 56425 డయల్ 100కు సమాచారం ఇవ్వగలరు మీ యొక్క వివరాలు గోప్యంగా ఉంచడతాయని ఎస్పీ తెలిపారు.




## బన్నీ - త్రివిక్రమ్.. బడ్జెట్ పుష్ప కంటే ఎక్కువగానే..!

టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్.. ప్రస్తుతం పుష్ప–2తో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ తెరకెక్కిస్తున్న ఆ సినిమా షూటింగ్ ఇప్పుడు చివరి దశకు చేరుకుంది. డిసెంబర్ 6వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుంది. అందుకు గాను అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి. రిలీజ్ కు మరో 50 రోజులు ఉండగా.. నేడు మేకర్స్ స్పెషల్ పోస్టర్ ను రిలీజ్ చేశారు. అందులో బన్నీ.. పుష్పరాజ్ గా సీరియస్ మోడ్ లో కనిపించారు. అయితే పుష్ప–2 తర్వాత అల్లు అర్జున్.. త్రివిక్రమ్ తో సినిమా చేస్తారని చాలా నెలల క్రితమే అనౌన్స్మెంట్ వచ్చింది. కానీ బోయపాటి, త్రివిక్రమ్, అట్లీ, సందీప్ రెడ్డి వంగాలో ఎవరో ఒకరితో బన్నీ వర్క్ చేస్తారని కొద్ది రోజులుగా వార్తలు వస్తూనే ఉన్నాయి. రీసెంట్ గా త్రివిక్రమ్, అల్లు అర్జున్ మూవీ విషయంపై నిర్మాత నాగవంశీ క్లారిటీ కూడా ఇచ్చారు. అల్లు అర్జున్ నెక్స్ట్ సినిమా తమ బ్యానర్ పై త్రివిక్రమ్ తో ఉంటుందని నాగవంశీ తెలిపారు. బన్నీ కోసం పాన్ ఇండియా సబ్జెక్టును త్రివిక్రమ్ తయారు చేస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం స్క్రిప్ట్ వర్క్ చేస్తున్నారని, చాలా పెద్ద కథ అని తెలిపారు. భారీ పాన్ ఇండియా లెవెల్ లో మూవీ ఉంటుందని, కానీ ఏ జోనర్ అనేది త్రివిక్రమ్ ను అడగలేదని అన్నారు. అయితే నాగవంశీ వ్యాఖ్యల తర్వాత బన్నీ, త్రివిక్రమ్ ప్రాజెక్ట్ పై ఆడియన్స్ లో భారీ అంచనాలు నెలకొన్నాయి. మాటల మాంత్రికుడు ఎలాంటి కథ రాస్తున్నారోనని డిస్కస్ చేసుకుంటున్నారు.

## ప్రభాస్ కోసం మరో క్యూట్ హీరోయిన్

టాలీవుడ్ నుంచి సినిమా రంగ ప్రవేశం చేసినా.. ఇప్పుడు దేశమే గర్వించే స్థాయికి ఎదిగిన హీరో రెబెల్ స్టార్ ప్రభాస్. ఈ మధ్య కాలంలో ఏకధాటిగా భారీ చిత్రాల్లోనే నటిస్తోన్న అతడు.. మార్కెట్‌తో పాటు ఫాలోయింగ్‌ను మరింతగా పెంచుకుంటూ వెళ్తున్నాడు. ఈ జోష్‌లోనే అసలు ఏమాత్రం గ్యాప్ లేకుండా ప్రభాస్ వరుసగా కొత్త ప్రాజెక్టులను లైన్‌లో పెట్టుకుంటున్నాడు. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ గత ఏడాది వచ్చిన 'సలార్: సీజ్‌ఫైర్' మూవీతో మరోసారి హిట్ ట్రాక్ ఎక్కాడు. ఈ ఏడాది 'కల్కి ఏడి 2898' సినిమాతో వచ్చాడు. ఇది కూడా భారీ రెస్పాన్స్ అందుకుని సత్తా చాటింది. ఫలితంగా ప్రభాస్ సినిమా 1000 కోట్ల రూపాయలకు పైగా వసూళ్లను సాధించింది. ఇక, ఇప్పుడు ఈ బడా హీరో తన ఫ్యూచర్ ప్రాజెక్టుల మీద ఫోకస్ చేస్తున్నాడు. ప్రభాస్ ఇప్పటికే 'ది రాజా సాబ్', 'సలార్ 2', 'స్పిరిట్' మూవీలను చేయనున్నాడు. ఇవి కాకుండా అతడు 'సీతా రామం' దర్శకుడు హను రాఘవపూడితో కూడా ఓ మూవీని చేస్తున్నాడు. ఈ భారీ సినిమా వరల్డ్ వార్ నేపథ్యంతో సాగే ఓ స్వచ్ఛమైన ప్రేమ కథతో రూపొందనుంది. ఇటీవలే ఈ సినిమాకు సంబంధించిన పూజా కార్యక్రమాలు సైతం కంప్లీట్ అయ్యాయి. ప్రభాస్–హను రాఘవపూడి చిత్రానికి సంబంధించిన అధికారిక రావడంతో పాటు ఈ ప్రాజెక్టు వివరాలు ఒక్కొక్కటిగా లీక్ అవుతున్నాయి. ఇలా ఇప్పటికే ఎన్నో అంశాలు తెరపైకి వచ్చేశాయి. ఈ క్రమంలోనే తాజాగా ప్రభాస్ – హను మూవీలో మరో హీరోయిన్ కూడా నటించబోతున్నట్లు సమాచారం బయటకు వచ్చింది.

## సంక్రాంతికి మారిన గేమ్‌ఛేంజర్




సినిమాల విడుదలకు పండుగలే మెయిన్ సంవత్సరం సెకెండాఫ్‌లో దసరా, దీపావళి ముఖ్య పండుగలు. వాటిని టార్గెట్ చేసుకుని మేకర్స్ సినిమాల విడుదల ప్లాన్ చేసుకుంటారు. ఈ రెండు పండుగల తర్వాత ఓ మాదిరి చిత్రాలు విడుదలవుతాయి కానీ పెద్ద చిత్రాలను విడుదల చేయడానికి అంతగా ఆసక్తి చూపించరు. ఇకపోతే జనవరి ప్రారంభం, సంక్రాంతికి సినిమాలను భారీగా ప్లాన్ చేస్తారు. అందుకు భిన్నంగా ఇప్పుడు పరిస్థితి ఉంది. డిసెంబరులోనూ పెద్ద సినిమాలు క్యూ కడుతున్నాయి. ఈ ఏడాది డిసెంబర్‌లో క్రేజీ సినిమాలు రాబోతున్నాయి. ముఖ్యంగా డిసెంబరుపై చాలా సినిమాల గురి ఉంది. డిసెంబరు 6న 'పుష్ప 2' విడుదలకు సిద్ధమైంది. 20న 'గేమ్ ఛేంజర్' విడుదల అనుకున్నారు. కానీ వాయిదా పడింది. ఆ చిత్రం సంక్రాంతి బరిలో ఉంది. అలా గేమ్ ఛేంజర్ వాయిదా పడిందో, ఆ డేట్ పై మిగిలిన నిర్మాతలు కన్నేశారు. నాగచైతన్య 'తండేల్'ని డిసెంబరు 20న విడుదల చేయాలన్నది ఓ ప్లాన్. అయితే దీనిపై అల్లు అరవింద్ ఇంకా సరైన నిర్ణయం తీసుకోలేదు. డిసెంబరు 20న నితిన్ 'రాబిన్ హుడ్' విడుదల చేసే ఆలోచనలో ఉంది చిత్రబృందం. ఇంద్రగంటి మోహనకృష్ణ, పియదర్శి కాంబినేషన్‌లో 'సారంగపాణి' అనే ఓ సినిమా రెడీ అవుతోంది. ఈ సినిమాను డిసెంబరు 20న విడుదల చేయాలని చూస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ కూడా ఇదే డేట్‌ని ఫిక్స్ చేసింది. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో 'మ్యాజిక్' అనే సినిమా రూపుదిద్దుకొంది. డిసెంబరు 21న ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నామని చిత్రబృందం ప్రకటించేసింది. అంతే కాదు మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప'ను డిసెంబరు 20 లేదా 21న విడుదల చేసే సన్నాహాల్లో ఉన్నారు. ఆగస్టు 15, వినాయక చవితి, దసరాకి చాల సినిమాలే విడుదల య్యాయి. అయితే ఏదీ ఆశించిన రీతిలో వసూళ్లు తీసుకురాలేకపోయాయి. మళ్లీ దీపావళికి సినిమాలు వరుస కట్టాయి. డిసెంబర్‌లో క్రిస్మస్‌కు ముందు కూడా ఇలాంటి వాతావరణమే కనిపించబోతోంది.

## పుష్ప–2 ఓపెనింగ్స్ సంగతేంటి?

టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుష్ప 2 మూవీ కోసం పాన్ ఇండియా వైడ్ గా ఉన్న ఆయన ఫ్యాన్స్ తో పాటు సినీ ప్రియులు ఎంతగానో వెయిట్ చేస్తున్నారు. ఫస్ట్ పార్ట్ కు వచ్చిన భారీ రెస్పాన్స్ ను దృష్టిలో పెట్టుకుని సీక్వెల్ ను లెక్కల మాస్టర్ సుకుమార్ జాగ్రత్తగా తెరకెక్కిస్తున్నారు. మంచి అవుట్ పుట్ ఇవ్వాలనే టార్గెట్ తో.. కొన్ని సీన్స్ ను రీషూట్ చేసినట్లు సమాచారం. కొన్నేళ్లుగా సినిమా షూటింగ్ జరుగుతుండగా.. మరికొద్ది రోజుల్లో గుమ్మడికాయ కొట్టనున్నట్లు తెలుస్తోంది. అయితే ఇండిపెండెన్స్ కానుకగా పుష్ప–2 రిలీజ్ అవుతుందనుకోగా.. కొన్ని కారణాల వల్ల మేకర్స్ విడుదలను వాయిదా వేశారు. డిసెంబర్ 6వ తేదీన రిలీజ్ చేయనున్నట్లు తెలిపారు. రీసెంట్ గా కౌంట్ డౌన్ పోస్టర్ ను కూడా షేర్ చేశారు. పక్కాగా అనుకున్న తేదీకి సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తామని మరోసారి అనౌన్స్ చేశారు. మేకర్స్ రిలీజ్ చేసిన కొత్త పోస్టర్ లో అల్లు అర్జున్ వేరే లెవెల్ లో ఉన్నారు. పుష్పరాజ్ గెటప్ లో సీరియస్ మోడ్ లో కూర్చుని కనిపించారు. బ్యాక్ గ్రౌండ్ లో పుష్పరాజ్ బ్రాండ్ మార్క్ అయిన చేతి గుర్తు ఆకట్టుకుంటోంది. ఇక రిలీజ్ డేట్ ఓకే.. మరి ఓపెనింగ్స్ ఎంత వస్తాయన్న విషయం ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. సినిమాపై భారీ అంచనాలు ఉండడంతో.. బాక్సాఫీస్ వద్ద పుష్ప–2 ఫుల్ రన్ లో రూ.1000 కోట్ల వసూలు చేయడం పక్కా అని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు. ఇప్పుడు ఓపెనింగ్స్ కూడా వేరే లెవల్ లో ఉండే అవకాశం ఉందని పలువురు నెటిజన్లు అంటున్నారు. ఇప్పటి వరకు బాక్సాఫీస్ వద్ద నమోదైన అనేక రికార్డులు పుష్ప–2 బద్దలు కొట్టడం ఖాయమని చెబుతున్నారు. 2024లో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కల్కి మూవీ.. ఇప్పటివరకు హైయెస్ట్ ఓపెనింగ్స్ సాధించింది. టాలెంటెడ్ డైరెక్టర్ నాగ్ అశ్విన్ దర్శకత్వం వహించిన ఆ సినిమా.. బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచింది. బాక్సాఫీస్ వద్ద తొలిరోజు వరల్డ్ వైడ్ గా రూ.182 కోట్లు వసూలు చేసింది.




ఆ తర్వాత రెండో స్థానంలో దేవర రూ.172 కోట్ల ఓపెనింగ్స్ తో నిలిచింది. అదే సమయంలో ఓవరాల్ గా చూసుకుంటే.. ఇప్పటివరకు హైయెస్ట్ ఓపెనింగ్స్ సాధించిన ఇండియన్ మూవీస్ లిస్ట్ లో టాప్ లో ఆర్ఆర్ఆర్ ఉందన్న విషయం తెలిసిందే. ప్రభాస్ కోసం మరో క్యూట్ హీరోయిన్ దర్శకధీరుడు రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన ఆ సినిమా.. రూ.223 కోట్లకు పైగా ఓపెనింగ్స్ సాధిం చింది. ఆ తర్వాత స్థానంలో ప్రభాస్ బాహుబలి–2 మూవీ రూ.214 కోట్లతో ఉంది.







Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# ఫోటో రైట్ అప్, 1 కాళీ ప్లాట్ లలో పాముల సంచారం

## రైల్వే కాలనీలోని కాలీ ప్లాట్ లలో పాముల సంచారం.... పేరుకుపోయిన చెత్తాచెదారం... భయాందోళనకు గురవుతున్న కాలనీవాసులు

**(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా అక్టోబర్ 30):-**ఖమ్మం పట్టణంలోని కైకొండాయిగూడెం ఒకటో డివిజన్లో ఖాళీగా ఉన్న ప్లాట్ లలో చెత్తాచెదారం అడవిగా ఉండటంతో పాములు సంచారం విపరీతంగా పెరిగింది. ఇండ్ల పక్కన ఖాళీగా ఉన్న ప్లాట్లు ఉండటంతో పిచ్చి మొక్కలు వేపుగా పెరిగి అడవిని తలపించే విధంగా ఉండటంతో పాములు విపరీతంగా సంచారం చేస్తూ ఉన్నాయి. రాత్రి సమయంలో పాములు బయటికి వచ్చి రోడ్ల మీద దర్శనం ఇవ్వటంతో పాటు ఇండ్లలోకి కూడా వచ్చి ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. దీంతో పాములు సంచారం విపరీతంగా పెరిగి ఆరు బయటకు వచ్చి భయంకరమైన సర్పాలు కనిపించటంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత కొంతకాలం క్రితం రైల్వే కాలనీలోని ఓ వ్యక్తిని కూడా పాము కాటేయటంతో ఆసుపత్రికి వెళ్లి వైద్య సేవలు అందుకొని ప్రాణాప్యం నుంచి బయటపడ్డ సంఘటనలు కూడా నెలకొన్నాయి. అసలే రైల్వే కాలనీలోని రోడ్డు నెంబర్ ఒకటి రెండు మూడు అనుకొని ఉన్నటువంటి ఇతర రోడ్లు వర్షం వస్తే బురదమయంగా మారి రోడ్లన్నీ గుంతలు గుంతలో ఏర్పడి సిసి రోడ్లు లేక సైడ్ డ్రైన్లు లేక పారిశుద్ధ చర్యలు ఈ ప్రాంతంలో చేపట్టక ప్రజలు నానా రకాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మూలిగే నక్క మీద తాటిపండు పడ్డ సందాగా ఒకపక్క రోడ్ల దుస్థితి ఆ విధంగా ఉండి ప్రజలు ఆవేదన పడతా ఉంటే మరో వంక ఖాళీగా ఉన్న ప్లాట్లలో చెత్తాచెదారం విపరీతంగా వేరొక పోయి ప్లాట్ల కు సంబంధించిన ఓనర్లు వాటిని శుభ్రం చేయక సంబంధించినటువంటి కార్పొరేషన్ అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు కానీ వాటి పట్ల దృష్టి పెట్టకపోవడంతో పాములు తో పాటు పందులు కుక్కలు కోతులు నానా రకాలుగా ఈ ప్రాంతంలో విపరీతంగా సంచరిస్తూ ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. ఇప్పటికైనా ఖమ్మం నగరంలోని కైకొండాయిగూడెం ఒకటో డివిజన్ పేరుకు నెంబర్ వన్ అయినప్పటికీ కొన్ని ప్రాంతాల్లోనే అభివృద్ధి జరిగింది తప్ప రైల్వే కాలనీ తో పాటు పరిసర ప్రాంతాల రోడ్లు



అద్వానంగా ఉండటంతో ఎప్పుడు మంజూర అవుతాయని వాటిని పట్టించుకునే వారు ఎవరని అప్పుడప్పుడు దగ్గర్లో కొన్ని రోడ్లు మంజూరయ్యాయని చెబుతున్నప్పటికీ అవి కూడా ఇంకా ప్రారంభించకపోవడం ఈ ప్రాంతాన్ని పట్టించుకోకపోవడం పట్ల ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనేక మార్లు ప్రజాప్రతినిధులను అధికారులను ఈ ప్రాంతంలో ప్రాతినిద్దాం వహిస్తున్నటువంటి నాయకులను కలిసినప్పటికీ ఫలితం మాత్రం శూన్యం కావడంతో ప్రజల ఆవేదన వర్ణనాతీతంగా మారింది. ఇప్పటికైనా ఈ ప్రాంతంలో ప్రాతినిధ్యం కలిగినటువంటి పాలేరు నియోజకవర్గ శాసనసభ్యులైనటువంటి రాష్ట్ర మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉన్నత అధికారులు ఈ ప్రాంతంపై దృష్టి పెట్టి తక్షణమే సిసి రోడ్లు సైడ్ రైన్లు అంతర్గత రోడ్లు అభివృద్ధితో పాటు పారిశుద్ధ చర్యలు చేపట్టి ఈ ప్రాంతంలో ప్రజల ఇబ్బందులను పరిష్కరించాలని ప్రజల యొక్క ఆరోగ్యాలను కాపాడాలని ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ఈ ప్రాంత వాసులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# ఖమ్మం నగరంలో DCBబ్యాంకును జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన తుమ్మల యుగంధర్!!




**(తెలంగాణ పత్రికా ప్రతినిధి ఖమ్మం జిల్లా అక్టోబర్ 30):-**ఖమ్మం నగరంలోని స్థానిక కమాన్ బజార్లో %ణజదీ% బ్యాంకును జ్యోతి ప్రజ్వలన చేసి గణ ధ్వనులు మరియు బంధుమిత్రులు శ్రేయోభిలాషుల సమక్షంలో ఘనంగా ప్రారంభ ఉత్సవం జరిపిన డీసీబీ బ్యాంకు ప్రారంభోత్సవంను ప్రారంభించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారి తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ గారు, బోయిన శ్రీనన్న , అరవపల్లి శివ తదితరులు పాల్గొన్నారు

# గచ్చిబౌలి డివిజన్ లో మౌలిక వసతుల కల్పన కు నిధులు మంజూరు చెయ్యండి, కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి..



**రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం,అక్టోబర్ 30, (తెలంగాణ పత్రిక)** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గం,గోపనపల్లి తండాకు చెందిన సీనియర్ నాయకులు,కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు,కాలనీ వాసులుహా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి. ఆధ్వర్యంలో పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసన సభ్యుడు ఆరెకపూడి గాంధీ.నిహా వివేకానంద నగర్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ కాలనీలో అసంపూర్తిగా మిగిలిపోయిన సి సి రోడ్డు,యూజీడీ పైప్ లైన్ నిర్మాణము పనులను పూర్తి చేయాలని,మంచి నీటి వసతిని మెరుగుపర్చాలని, విధి దీపాలు సక్రమంగా పనిచేసేలా చూడలని,పారిశుద్యం పనులు సక్రమంగా ఉ ఒడేలా చర్యలు తీసుకోవాలని శేరిలింగంపల్లి శాసన సభ్యుడుహా ఆరెకపూడి గాంధీ.గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి.ని కోరారు దీనికి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ. సానుకూలంగా స్పందించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గచ్చిబౌలి డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని,త్వరలోనే డివిజన్ లో పర్యటిస్తానని,గచ్చిబౌలి డివిజన్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని.దశల వారిగా చెప్పటి పూర్తి స్థాయిలో రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, డ్రైనేజి వ్యవస్థను, మంచి నీటి వ్యవస్థను మెరుగుపరుస్తామని ఎమ్మెల్యే గాంధీ. తెలియచేసారు. అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని ,ఎల్లవేళలో మీకు అందుబాటులో ఉంటానని, మీకు



అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యేహా ఆరెకపూడి గాంధీ. తెలియచేసారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు కృష్ణ ముదిరాజ్ ,రంగారెడ్డి జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు నరేందర్ ముదిరాజ్, గచ్చిబౌలి డివిజన్ ఎస్సీ మోర్చా అధ్యక్షులు సంజీవ ,గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు దయాకర్, గోపనపల్లి తండా వడ్డెర సంఘం అధ్యక్షులు శ్రీరాములు, సీనియర్ నాయకులు నరేందర్ యాదవ్,శ్యామ్ యాదవ్,యాదయ్య,ఆంజనేయులు,శ్రీశైలం, ప్రకాశ్ నాయక్,వేణు ప్రవీణ్ గౌడ్,దుర్గ రామ్,ఎల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు..

# సిద్దిపేట నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

### - పూజల హరికృష్ణ

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక):** సిద్దిపేట నియోజకవర్గ ప్రజలకు దీపావళి పర్వదినం సందర్భంగా సిద్దిపేట నియోజకవర్గ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం హరికృష్ణ మాట్లాడుతూ దీపావళితో అష్ట ఐశ్వర్యాలు, సుఖ సంతోషాలు, సరి కొత్త వెలుగులతో ప్రజల జీవితం ప్రకాశించాలని కోరుతున్న ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో మన తెలంగాణ రాష్ట్రం ప్రజా పాలనలో ప్రగతి పథంలో ముందుకు సాగుతోందని చెప్పారు. ఈ దీపావళి ప్రజలందరి జీవితలలో ఇందిరమ్మ ఇళ్లతో సరికొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.



# రిటైర్మెంట్ తరువాత గురించి ముందస్తు ప్రణాళిక తయారు చేసుకోవాలి

### ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్






**మహబూబాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 30( తెలంగాణ పత్రిక)**బుధవారం మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆర్ ఎస్ ఐ గా విధులు నిర్వహిస్తు పదవి విరమణ పొందుతున్న ఆర్ ఎస్ ఐ ఏ. నరహరి ని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐ.పి.ఎస్ ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పదవి విరమణ వీడ్కోలు సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ.. ముందుగా పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. పదవి విరమణ తరువాత ఏమి చేయాలి అనే దానిపై ముందస్తుగా అందరు ఒక ప్రణాళిక తయారు చేసుకోవాలి. ముందస్తు ప్రణాళిక లేనిచో మానసికంగా ఏన్నో సమస్యలు వచ్చే అవకాశము ఉంటుంది అని తెలిపారు. మనము ప్రతి రోజు ఏదో ఒక పని చేయటము వలన మనము ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. రిటైర్మెంట్ అనంతరం పోలీసు శాఖ నుండి రావలసిన అన్నిరకాల రిటైర్మెంట్ బెనిఫిట్స్ సకాలంలో అందేవిధంగా చూస్తామని తెపినారు. రిటైర్మెంట్ అనంతరం ఆ భగవంతుడు మీకు ఆయురారోగ్యాలు ఇవ్వాలని, మిగిలిన శేష జీవితం మీ కుటుంబంతో సంతోషంగా గడపాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. మీరు పోలీసు శాఖకు అందించిన సేవలు మరువలేనివని , ఇక ముందు మీకు ఎలాంటి సమస్య వచ్చినా మాతో సంప్రదించండి, అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డిఎస్పీ విజయప్రతాప్,ఆర్.ఐలు అనిల్, నాగేశ్వర్రావు, ఆర్.ఎస్.ఐలు పుల్లారావు, శేఖర్, సునంద,మౌనిక సిబ్బంది, వారి కుటుంబసభ్యులు పాల్గోన్నారు.

# ఎస్ జి ఎఫ్ ఆద్వర్యంలో కబడ్డీ పోటీలు

### హోరాహోరీ గా ముగింపు

**హుజూర్ నగర్. అక్టోబర్ 30( తెలంగాణ పత్రిక):**హుజూర్ పట్టణంలోని బుధవారం స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో 68వ జాతీయ పాఠశాల క్రీడలలో భాగంగా జిల్లా స్థాయి బాలబాలికల కబడ్డీ పోటీలు హోరాహోరీ గా కొనసాగాయి.ఈ పోటీలలో హుజూర్ నగర్, కోదాడ, తుంగతుర్తి, సూర్యాపేట జట్లు పాల్గొన్నాయి..అండర్-14. బాలురు విభాగంలో విజేతలు మొదటి బహుమతి హుజూర్ నగర్ కైవసం చేసుకోగా ద్వితీయ బహుమతి తుంగతుర్తి కైవసం చేసుకుంది.బాలికల విభాగంలో మొదటి బహుమతి కోదాడ కైవసం చేసుకోగా ద్వితీయ బహుమతి సూర్యాపేట కైవసం చేసుకుంది.అండర్-17.బాలుర విభాగంలో మొదటి బహుమతి సూర్యాపేట కైవసం చేసుకోగా ద్వితీయ బహుమతి హుజూర్ నగర్ కైవసం చేసుకుంది.బాలికల విభాగంలో మొదటి బహుమతి హుజూర్ నగర్ కైవసం చేసుకోగా ద్వితీయ బహుమతి సూర్యాపేట.ముగింపు అంతరం విజేతలకు బహుమతులు అందజేసి క్రీడాకారులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎస్ జి ఎఫ్ హుజూర్ నగర్ సెక్రెటరీ దేవిశెట్టి రవి, మై సయ్య,జనార్ధన్, సునీల్, బసవయ్య, హుస్మాన్, ప్రదీప్,సురేష్ , తదితరులు పాల్గోన్నారు.



# శేరిలింగంపల్లి నారాయణ పాఠశాలలో ఘనంగా దీపావళి వేడుకలు

## దీపావళి వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నారాయణ స్కూల్ ఏజీఎం వేణుగోపాల్ దీపావళి వేడుక సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడానికి విద్యార్థుల మధ్య ఐక్యతను పెంపొందించడానికి నిదర్శనం. ఎ జి యం వేణుగోపాల



**శేరిలింగంపల్లి తెలంగాణ ప్రతినిధి అక్టోబర్ 30** శేరిలింగంపల్లి నారాయణ పాఠశాల, సిబ్బంది మరియు విద్యార్థులతో కలిసి దీపావళి పండుగను ఆనందంగా ఉత్సాహభరితమైన సంబరం దీపావళి యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ, సాంస్కృతిక అవగాహన మరియు సమాజ బంధాన్ని ప్రోత్సహిస్తుంది. విద్యార్థుల సాంప్రదాయ వస్త్రధారణ అందరినీ ఆకట్టుకున్నది.ప్రిన్సిపల్ గుణవతి పట్నాయక్ మాట్లాడుతూ, చీకటిపై వెలుగు సాధించిన విజయాన్ని, చెడుపై మంచిని సూచిస్తుంది అని తెలియజేసారు. 14 సంవత్సరాల వనవాసం తర్వాత రాముడు తిరిగి వచ్చినందుకు జరిపే సంబరాలు ప్రేమను, దయ, మరియు ఐక్యతను పొందుపరుస్తుంది అన్నారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న,ఎ జి యం వేణుగోపాల్, మాట్లాడుతూ దీపావళి మనకు విలువైన జీవిత పాఠాలను బోధిస్తుంది మంచి విజయం, కుటుంబం యొక్క ప్రాముఖ్యత ప్రేమ వెలుగును పంచడం వేము దానిని అందించడానికి గర్విస్తున్నాము. ఈ విలువలను మా విద్యార్థులకు అందించడానికి ముందు ఉంటాము అని తెలియజేసారు. అంతేకాకుండా, దీపావళి వేడుక సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడానికి విద్యార్థుల మధ్య ఐక్యతను పెంపొందించడానికి నిదర్శనం.అని వివరించారు.ఈ కార్యక్రమంలో, ప్రిన్సిపల్ గుణవతి పట్నాయక్ , వైస్ ప్రిన్సిపల్స్ ఉషా కిరణ్ , ఉమ , రీజినల్ ఇన్చార్జి సత్య నారాయణ , ఉపాధ్యాయునీ ఉపాద్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మాస శివరాత్రి సందర్భంగా హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు..

### పాల్గొన్న చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్





**కొడిమ్యాల ప్రతినిధి అక్టోబర్ 30. (తెలంగాణ పత్రిక)**కొడిమ్యాల మండల కేంద్రంలోని గుండ్రప్ప శివాలయంలో మాస శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు, దేవి శరన్నవరాత్రులు ఉత్సవాల్లో అమ్మవారి ఒడిబియ్యంని మహా అన్న ప్రసాద వితరణ శ్రీ హనుమాన్ సేవా సమితి సభ్యులు కార్యక్రమాలు ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేయగా చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ హాజరై శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకోగా అర్చకులు భాస్కర్ గోత్రనామాలపై ప్రత్యేక పూజలు చేసి శాలువాతో సన్మానించి ఆశీర్వచనం ఇచ్చారు.అనంతరం భక్తులతో కలిసి అన్న ప్రసాదాలు స్వీకరించి, నిర్వాహకులను అభినందించారు.వారి వెంట బొరాస మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్, పట్టణ అధ్యక్షులు కొత్తూరి స్వామి, నాయకులు కాయిత రాజు, మహమ్మద్ అజ్జు, ఎండి సల్మాన్, రాచకొండ చంద్రమోహన్,రాము, సోమ సాగర్, గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లా డి ఎం హెచ్ ఓ బదిలీ,

**తెలంగాణ పత్రిక అక్టోబర్ 30,(ములుగు జిల్లా ప్రతినిధి )**ములుగు జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఆలం అప్పయ్య బదిలీ అయ్యారు ఈ మేరకు రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి డాక్టర్ క్రీసరియానా ఉత్తర్యులు జారీ చేశారు కొన్నేళ్లుగా ములుగు జిల్లా లలో వైద్య దికారిగా పనిచేసి, ఆకస్మికంగా బదిలీ కావడం చర్చనియ్యంగా మారింది ములుగు ఏజెన్సీ ఆదివాసీ గ్రామాల్లాలో. గోత్తి కోయ గుడారల్లో భారీ వర్షాలు ఇతర వైపల్య ల సమయంలో సైతం సిబ్బంది తోకలసి గ్రామ మలకు వెళ్ళి వైద్యసేవలు అందించిన ఘటన లను గుర్తుచేసుకున్నారు కాగా డాక్టర్ అప్పయ్య స్థానం లో వరంగల్ జిల్లా డి ప్యూటీ డి ఎం హెచ్ ఓ గా పనిచేస్తున్న గోపాలరావు ను ములుగు వైద్యాధికారి గా నియమిస్తూ ఉత్తరులలో పేర్కొన్నారు,



# క్యాట్ (కె ఏ టి ) పరీక్షల్లో సత్తా చాటిన శ్రీ చైతన్య విద్యార్థులు

నర్సంపేట అక్టోబర్ 30( తెలంగాణ పత్రిక ప్రతినిధి)నర్సంపేట శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులు నిన్న విడుదలైన (కె ఏ టి) క్యాట్ (నాలెడ్జ్ అసెస్మెంట్) ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు. బుధవారం ప్రిన్సిపాల్ నవీన్ రావు విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేసి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొత్తం 65 మంది పరీక్షకు హాజరవగా అందులో 42 మంది రెండవ స్థాయి పరీక్షలకు అర్హత సాధించడం హర్షనీయమని ఇలాంటి పోటీ పరీక్షలను ప్రోత్సహించడంలో మా పాఠశాల ఎపుడూ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో




చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం పద్మ కర్ మరియు కోఆర్డినేటర్ తిరుమలరెడ్డి , డీన్ రాజ్ కుమార్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**నస్పూర్ కలెక్టరేట్, అక్టోబర్ 30, తెలంగాణ పత్రిక:** ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మున్సిపల్ రీసోర్స్ పర్సన్స్, ఉపాధ్యాయులు, మున్సిపల్ ఎ. ఈ.ఓ. లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, జిల్లా గణాంక అధికారి సత్యం, ముఖ్య ప్రణాళిక అధికారి మహ్మద్ ఖాసీం లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల ఇతర అన్ని అంశాలపై ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. జిల్లాలో ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లను నియమించి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఎన్యుమరేషన్ బ్లాక్‌లను కేటాయించి ఒక బ్లాక్ క్రింద 150 నుండి 175 కుటుంబాలు కేటాయించి వివరాలు నమోదు చేయడం జరుగుతుందని, కార్యక్రమ నిర్వహణకు అవసరమైన స్టిక్కర్లు, మార్గదర్శకాలు, ఇతర సామాగ్రి, ఇళ్ళ జాబితా వివరాలు అందించడం జరుగుతుందని తెలిపారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలలో సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, ఎఫ్.ఎ.లు, టి.ఎ.లు, ఎ.ఈ.ఓ.లు, ఈ-పంచాయతీ, ఈ.జి.ఎస్. ఆపరేటర్లు, అంగన్‌వాడీ టీచర్లు, అతిథి అధ్యాపకులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్యుమరేషన్ బ్లాక్‌లో 175 కంటే అధికంగా ఉంటే అట్టి బ్లాక్‌లను చిన్న యూనిట్లుగా విభజించి సర్వే నిర్వహించాలని, ప్రతి 10 ఎన్యుమరేషన్ బ్లాక్‌లకు దేటా సేకరణ పర్యవేక్షించేందుకు ఒక సూపర్‌వైజర్‌ను నియమించడం జరుగుతుందని, ఎన్యుమరేటర్ సేకరించిన వివరాలలో 10 శాతం రాండమ్ కుటుంబాలను ఎంపిక చేసుకొని ఆ ఇండ్లను సందర్శించి వివరాలను పునబీపరిశీలించాలని తెలిపారు. నోడల్ అధికారుల నియామకంలో డాటా, కమ్యూనిటీ నిర్వహణ, జనగణనలో గత అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వాలని, రాష్ట్ర అధికారులు, క్షేత్రస్థాయి బృందాలు సమన్వయంతో పని చేసి ఎన్యుమరేషన్‌లో తలెత్తే సమస్యలను పరిష్కరించాలని, సందేహాలను నివృత్తి చేయాలని తెలిపారు. ప్రతి మండల స్థాయి శిక్షకులు మండలంలో గరిష్టంగా 50 మంది ఎన్యుమరేటర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. వివరాల సేకరణలో గోప్యత, నైతిక ప్రమాణాలు పాటించాలని, కేటాయించిన బ్లాక్‌లో అన్ని కుటుంబాలను ఖచ్చితంగా నమోదు చేయాలని, ఇంటి నంబర్, ఇంటి యజమాని పేరు ఇతర వివరాలు సేకరించిన అనంతరం స్టిక్కర్‌ను అట్టి ఇంటి గోడపై అతికించాలని తెలిపారు. ఎన్యుమరేటర్లు మార్గదర్శకాలను అనుసరించి సర్వే నిర్వహించాలని, సర్వే ఉద్దేశ్యం ప్రజలకు అవగాహన కల్పించాలని, సూపర్‌వైజర్లు క్షేతస్థాయిలో ఎన్యుమరేటర్ల పనితీరును పర్యవేక్షించి అవసరమైన సహాయాన్ని అందించాలని తెలిపారు. సర్వేలో వివరాల సేకరణ అనంతరం ఎన్యుమరేటర్లు అందించిన పూర్తి సమాచారాన్ని నిష్ణాతులైన డాటా ఎంట్రీ ఆపరేటర్ల ద్వారా ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్ణీత నమూనాలో వివరాలు నమోదు చేసేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. సర్వే ప్రక్రియలో రోజువారి పురోగతిని అదే రోజు సాయంత్రం 6 గం?ల లోపు ప్రణాళిక శాఖకు అందించాలని, నిర్ణీత సమయంలో పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ఆదర్శ పాఠశాల విద్యార్థులు

**మందమర్రి, అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక):**-పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ (మోడల్) పాఠశాలకు చెందిన విద్యార్థులు జోనల్ స్థాయి వూషూ మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ సారా తస్నీమ్ బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఉమ్మడి జిల్లా పాఠశాలల క్రీడా సమాఖ్య (ఎస్జిఎఫ్) ఆధ్వర్యంలో అక్టోబర్ 29న కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని మార్వాడి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన జోనల్ స్థాయి వూషూ మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో అండర్-17 బాలబాలికల విభాగంలో పాఠశాల విద్యార్థులు ప్రథమం స్థానం కైవసం చేసుకొని, నవంబర్ 3న వరంగల్ జిల్లా తొర్రూరులో నిర్వహించా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. పాఠశాలలో 9వ తరగతి విద్యార్థి చెవుల సన్నిత్ 62 కేజీల విభాగంలో, ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థి కొండా వంశీకృష్ణ 55 కేజీల విభాగంలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన్నారని తెలిపారు. ఈ సందర్భంగా వారిని, కోచ్ రంగు శ్రీనివాస్ లను పాఠశాల ప్రిన్సిపాల్ సారా తస్నీమ్, పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## నూతన ఆర్ డి వో ను మర్యాదపూర్వకంగా ఆహ్వానించిన ఖమ్మం కలెక్టర్ ముజమిల్ ఖాన్.



**(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా అక్టోబర్ 30):**-ఖమ్మం ఆర్డీవో గా పదవీ బాధ్యతలు చేపట్టిన జి. నర్సింహారావు, బుధవారం మర్యాదపూర్వకంగా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ని కలిసి పూలమొక్క అందించారు

## వరంగల్ జిల్లా క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యశాల కార్యక్రమం

**ఃపాల్గొన్న డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**



నర్సంపేట అక్టోబర్ 30( తెలంగాణ పత్రిక ప్రతినిధి)భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యశాల కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి వరంగల్ లో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్ అధ్యక్షతన వరంగల్ జిల్లా క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యశాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి మరియు జిల్లా సభ్యత్వ నమోదు ఇన్చార్జి పొనుగోటి పాపారావు విచ్చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీరు మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో బిజెపి క్రియాశీల సభ్యత్వం కార్యక్రమాన్ని మొదలుపెట్టాలని చెప్పడం జరిగింది. క్రియాశీల సభ్యత్వం పొందాలనుకునే ప్రతి ఒక్కరూ 100 మందికి సాధారణ సభ్యత్వం ఇప్పించి, రూ.100 ఆన్లైన్ లో చెల్లించి క్రియాశీల సభ్యత్వం పొందాలని చెప్పడం జరిగింది. ప్రతి మండలం నుండి కనీసం 100 మంది క్రియాశీల సభ్యత్వం పొందే విధంగా మండల అధ్యక్షులు పని చేయాలని తెలియచేయం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు, జిల్లా సభ్యత్వ ప్రముఖ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, వన్నాల వెంకటరమణ, గురుమూర్తి శివకుమార్, నర్సంపేట కంటెస్టెడ్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు, క్రియాశీల సభ్యత్వ ఇన్చార్జి ఎరుకుల రఘునారెడ్డి, ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, మల్లాడి తిరుపతి రెడ్డి, జిల్లా మాజీ %గ్రా% వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, రాష్ట్ర, జిల్లా పదాధికారులు నర్సంపేట నియోజకవర్గ అన్ని మండలాల అధ్యక్షులు, నాయకులు,వివిధ మోర్చా అధ్యక్షులు, జిల్లా మండల/డివిజన్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇంచార్జిలు పాల్గొన్నారు

## ఎస్సి వర్గీకరణను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి

**పాల్వంచ మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షులు కటుకూరి శేఖర్ బాబు డిమాండ్**



కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 30, (తెలంగాణ పత్రిక)పాల్వంచ పట్టణ పరిధిలోని 5వ వార్డు గాంధీనగర్ లోని మాదిగ సంక్షేమ సంఘం కార్యాలయం లో మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షులు కటుకూరి శేఖర్ బాబు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గౌరవ సుప్రీంకోర్టు ఎస్సి వర్గీకరణ తీర్పు వెలువరించి నేటికీ 90 రోజులు గడుస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నేటికీ ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత అమలు చేయకపోవడం బాధాకరమని అన్నారు. ఎస్సి కులాలలో వున్న 59 ఉప కులాలు ఉన్నాయని ప్రతి ఒక్క కులానికి సమాన వాటా సమాన సంక్షేమ ఫలాలు ఖచ్చితంగా అందరికి అందాలంటే ఎస్సీవర్గీకరణ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారు వెంటనే అమలు చేయాలని కోరారు. ఎస్సి వర్గీకరణ తెలంగాణ రాష్ట్రంలో అమలులో లేక గత 30 సంవత్సరాల నుండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలలో వివిధ రకాల సంక్షేమ పథకాలు గాని మాదిగలు, మాదిగ ఉపకూలాలకు తీరని అన్యాయం జరిగిందని అనటంలో ఎటువంటి అనుమానం ఎటువంటి సందేహం లేదన్నారు. గౌరవ సుప్రీం కోర్టు తీర్పు వెలువరించి నేటికీ 90 రోజులు గడుస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారు కాలయాపన ఎందుకు చేస్తున్నారో అర్థం కావట్లేదని, ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఎస్సి వర్గీకరణ అమలుకు చట్టబద్ధత అమలు చేయాలని అయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇసనపల్లి వంశీ, జిల్లెపల్లి చిరంజీవి, జెన్నిపోగు రమేష్, సగుర్తి వెంకటేష్, వేల్పుల ప్రవీణ్ కుమార్, సంగపంగ దుర్గారావు, చింత దుర్గారావు, చిలక సతీష్ కుమార్, దారెల్లి వేంకటేశ్వర్లు, పిన్నింటి రాజు, రాగోలు శేఖర్, మెంతిని ఉపేందర్, వెలుతురు ప్రశాంత్ కుమార్, సగుర్తి మురళీ కృష్ణ, కన్నాం నాగేశ్వరావు, తదితారులు పాల్గొన్నారు

## కేటిఆర్ కృషి వల్లనే ప్రభుత్వ నిర్ణయం . హర్షం వ్యక్తం చేసిన బిఆర్ఎస్ నాయకులు



తెలంగాణ పత్రిక ప్రతినిధి 31 గురువారం మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం.రాష్ట్రంలో 18500 కోట్ల రూపాయల విద్యుత్ చార్జీలు పెంచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రతిపాదనను బిఆర్ఎస్ పార్టీ చేసిన పోరాటంతోనె ప్రభుత్వం రద్దు చేసుకుందని మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కొడుగల్ యాదయ్య అన్నారు, జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మా రెడ్డి నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కొడుగల్ యాదయ్య మాట్లాడుతూ రాష్ట్ర మాజీ మంత్రి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ మాజీ విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్ రెడ్డి పార్టీ పెద్దలు విద్యుత్ చార్జీలు పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈఆర్సికి విద్యుత్ నియంత్రణ మండలికి ఫిర్యాదు చేశారని ఆయన అన్నారు,విద్యుత్ చార్జీలు పెంచితే చిన్నతర. మధ్యతర పరిశ్రమలు మూతపడే పరిస్థితి ఏర్పడుతుంది అన్నారు,మధ్యతరగతి ప్రజాలమీద పెను భారం పడుతుంది అన్నారు, %దీ=హా% పార్టీ డిమాండ్ వలన విద్యుత్ చార్జీల పెంపు నిర్ణయాన్ని రద్దు చేస్తున్నట్లు ఈ ఆర్సీ చైర్మన్ రంగరావు,సభ్యులుబండారు కృష్ణయ్య,మనోహర్ రాజు ఈ నెల 28 నాడు ప్రకటించారని యాదయ్య అన్నారు,విద్యుత్ చార్జీలను వెనక్కి తీసుకోవడం పట్ల హర్ష వ్యక్తం చేస్తూ %దీ=హా% పార్టీకి అభినందనలు తెలిపి టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు,.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ పిట్టల మురళి, మండల పార్టీ అధ్యక్షుడు రఘుపతి రెడ్డి,దనిష్,శంకర్ నాయక్ ,నాగిరెడ్డి, కరాటే శ్రీను,పార్వతమ్మ,ప్రదిప్,బాలు సోహెల్,తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణలో చీకట్లు తొలిగి వెలుగుల కేసీఆర్ పాలన వస్తుంది అంటున్న రవీందర్ యాదవ్..



**రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి అక్టోబర్ 30,(తెలంగాణ పత్రిక)**చెడతెలంగాణలో చీకట్లు తొలిగి వెలుగుల కేసీఆర్ పాలన వస్తుంది అంటున్న రవీందర్ యాదవ్..తెలంగాణలోనూ కాంగ్రెస్ ప్రభుత్వ చీకట్లు తొలిగి.. ప్రతి ఇంట్లో వెలుగులు నింపే కేసీఆర్ పాలన వస్తుందని భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ అన్నారు. ప్రజలు ఓట్లు వేసి గెలిపించింది.. అభివృద్ధితో ప్రజల్లో సంతోషం నింపాలని, కానీ రేవంత్ రెడ్డి విధ్వంస పాలనతో నగర వాసుల్లో కన్నీళ్లు, వారీ జీవితాల్లో చీకట్లు నింపుతున్నారని మండిపడ్డారు. దీపావళి పర్వదినం సందర్భంగా భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ శేరిలింగంపల్లితో పాటు రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ దీపాల పండుగను సంతోషంగా జరుపుకోవాలన్నారు. ఈ పండుగ సందర్భంగా పూజలు, నోములు భక్తిప్రపత్తులతో జరుపుకుంటారని, మిఠాయిలు, బహుమతులు పంచుకుంటారని రవీందర్ యాదవ్ అన్నారు. టపాకాయలు కాల్చేటప్పుడు ఎటువంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవలసిందిగా ప్రజలను కోరారు. ప్రజలందరి ఇండ్లలో చీకట్లు తొలగిపోయి వెలుగులు ప్రసరించాలని, శుభాలు జరగాలని రవీందర్ యాదవ్ ఆకాంక్షించారు...నియోజకవర్గంపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దీపావళి.శేరిలింగంపల్లి ప్రజలందరికి దీపావళి శుభాకాంక్షలు.భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ వెల్లడి.టపాకాయలు కాల్చేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచన.

## మాస శివరాత్రి సందర్భంగా హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు..

**పాల్గొన్న చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్.**



కొడిమ్యాల ప్రతినిధి అక్టోబర్ 30. (తెలంగాణ పత్రిక)కొడిమ్యాల మండల కేంద్రంలోని గుండ్రప్ప శివాలయంలో మాస శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు, దేవి శరన్నవరాత్రులు ఉత్సవాల్లో అమ్మవారి ఒడిబియ్యంని మహా అన్న ప్రసాద వితరణ శ్రీ హనుమాన్ సేవా సమితి సభ్యులు కార్యక్రమాలు ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేయగా చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ హాజరై శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకోగా అర్చకులు భాస్కర్ గోత్రనామాలపై ప్రత్యేక పూజలు చేసి శాలువాతో సన్మానించి ఆశీర్వచనం ఇచ్చారు.అనంతరం భక్తులతో కలిసి అన్న ప్రసాదాలు స్వీకరించి, నిర్వాహుకులను అభినందించారు.వారి వెంట బారాస మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్, పట్టణ అధ్యక్షులు కొత్తూరి స్వామి, నాయకులు కాయిత రాజు, మహమ్మద్ అజ్జు, ఎండి సల్మాన్, రాచకొండ చంద్రమోహన్,రాము, సోమ సాగర్, గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**కొండపాక, అక్టోబర్ 30, (తెలంగాణ పత్రిక):**కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన బండమీది ఎల్లయ్య కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా చైర్మన్ కొమ్ము విజయ్ కుమార్ బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లయ్య అకాల మరణం చాలా బాధాకరం అన్నారు. అనంతరం తన సోదరుడు కొమ్ము మల్లేశం సహకారంతో పదివేయిల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లయ్య కుటుంబానికి అండగా ఉంటుంది అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ మహాదేవ్, డీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు చంద్రబాను, ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు రవీందర్, యాదగిరి, కిషన్, హాపాల్, బాల్ రాజు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ముందస్తు ఘనంగా దీపావళి వేడుకలు



వేములవాడ, తెలంగాణ పత్రిక అక్టోబర్ 30:రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో యాజమాన్యం ముందస్తు దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా దీపావళి పండుగ యొక్క విశిష్టతను విద్యార్థులకు సవివరంగా వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నృత్య ప్రదర్శన చేయగా పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శ్రీ సన్నిధి వెంకట కృష్ణ పాల్గొని పిల్లలకు దీపావళి పండుగ సందర్భంగా పటాకులను జాగ్రత్తగా కాల్చాలని వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు మరియు పిల్లలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అప్పుల బాధ తట్టుకోలేక మృతి



తెలంగాణ పత్రిక : పాలకుర్తి/తొర్రూరుబీఅప్పుల బాధ తట్టుకోలేక మృతి చెందిన సంఘటన మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలం పోలపల్లి గ్రామానికి చెందిన పందుల వెంకటేశ్వర్లు తండ్రి పేరు ఎర్రసాయిలు 50 సంవత్సరాలు గల అతను తన వ్యవసాయ నీటి గురించి నాలుగు బోర్లు వేయగా అవి పడకపోవడం అదేవిధంగా అతని యొక్క గొర్రెలకు వ్యాధి సోకి చనిపోవడం ఇలా మృతునికి 9,60,000 వరకు అప్పు అవడం చేత మృతుడు మానసిక ఆందోళనకు గురై అప్పులు ఎలా తీర్చాలనే భాదతో నిన్నటి రోజున ఉదయం 10 గంటల సమయంలో పురుగుల మందు తాగగా అతన్ని చికిత్స కోసం హనుమకొండలోని శ్రీ కాకతీయ కిడ్నీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు చికిత్స పొందుతూ నిన్నటి రాత్రి 10 గంటల సమయంలో చనిపోయాడు అని మృతిని కొడుకు పందుల వినోద్ కుమార్ తెలుపుగా కొడుకు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది అని (ఎస్ ఐ) ఉపేందర్ అన్నారు.

# సామాజిక ఆర్థిక సర్వే ప్రజాభిప్రాయ సేకరణ జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య

**వివిధ వర్గాల కుల సమగ్ర సర్వే ప్రజల సామాజిక ఆర్థిక పరిస్థితులు ఎలాంటి పొరపాట్లుకు తావులేకుండా నమోదులు చేసేందుకు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలి**

**మండలంలో సర్వే ప్రక్రియ నిర్వహణకు ఎన్యూమరేషన్ బ్లాకులుగా ఏర్పాటు**





టేక్మాల్ మండల కేంద్రంలోని ప్రజా పరిషత్, వెలుగు సమైక్య కార్యాలయలలో బుధవారం కుల గణన పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండల పరిధిలోని అంగన్వాడీ టీచర్లు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు అధికారులకు కుల గణనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన 50 ప్రశ్నలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సిబ్బందికి సూచించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో సామాజిక ఆర్థిక విద్యా ఉపాధి రాజకీయ కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. సర్వే పారదర్శకంగా ఉండాలని సర్వే విషయాలను గోప్యంగా ఉంచాలని ఎలాంటి తప్పులు లేకుండా సర్వే పక్కాగా చేయాలని ఏ ఒక్క విషయం తప్పి పోకుండా అన్ని వివరాలు సేకరించాలని ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్లు పంచాయతీ కార్యదర్శుల అధికారులకు సూచించారు. ఎన్యూమరేషన్ ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని అని అన్నారు. ప్రతి ఇంటి నెంబర్ ఆధారంగా సర్వే ఉంటుందని ఎన్యూమరేటర్లు తు.చ తప్పకుండా ప్రతి ఇంటికి వెళ్ళి పూర్తి సమగ్ర సమాచారాన్ని ఫారంలో నింపాల్సి ఉంటుందని అన్నారు. ప్రతి ఇంటి కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు ప్రకారం కచ్చితంగా వివరాలు నమోదు చేయాలన్నారు.సమగ్ర సర్వే ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు చిట్టచివరి ప్రతి పేదవారికి చేరేందుకు ప్రభుత్వ లక్ష్యమని డిపిఓ యాదయ్య పేర్కొన్నారు. నవంబర్ మొదటి వారం నుంచి 6వ తేదీ వరకు గృహల లిస్టింగ్ చేసుకొని నవంబర్ 6వ తేదీ నుండి సర్వే ప్రారంభించాలని అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ తులసిరామ్, ఎంపిడివో విఠల్, ఎంపివో రియాజ్ దీన్, ఆర్ఐ సాయి శ్రీకాంత్, ఏపిఎం రామకృష్ణ, టేక్మాల్ మేజర్ గ్రామ పంచాయతీ ఈవో రాకేష్, మాధవ చారి, ఉపాధ్యాయులు అమీరుద్దీన్, సహదేవ్, కృష్ణ, అరుణ్ కుమార్, అంగన్వాడీ సూపర్వైజర్ లు శ్రీశైలమ్మ, కృష్ణవేణీ, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఎల్ఓసీ అందజేత




**ముస్తాబాద్ అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక)ముస్తాబాద్** మండలంలో గల కొండాపూర్ గ్రామానికి చెందిన చిగురు దేవేందర్ కుమారుడు చిగురు నిరజ్ అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి నుండి వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ సిరిసిల్లనియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి లు రూ. 75000వేల రూపాయల ఎల్ ఓసీ మంజూరు చేయించారు. మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి(ఎల్ ఓసి ) ని నిరజ్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి మాట్లాడుతూ ఆపదలో ఉండే పేద కుటుంబానికి అండగా ఎల్లవేళలా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఉంటున్నారని నియోజకవర్గంలోని ప్రతి పేద కుటుంబానికి పెద్దన్నల్ల గా..ఆది శ్రీనివాస్, కేకే భరోసా ఇస్తున్నారని , అన్నారు అత్యవసర ఆరోగ్య చికిత్స నిమిత్తం ఎల్ఓసి మంజూరు చేయించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి,కేకే మహేందర్ రెడ్డి, ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డిలకు కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

# దీపావళి.. జాగ్రత్తలతో ఆనందకేళి

**పొగతో శ్వాస సంబంధిత సమస్యలు పెరిగే అవకాశం పలు జాగ్రత్తలతో ప్రమాదాల భారి నుంచి బయటపడే అవకాశం**

**ు ప్రతి మండలంలో అందుబాటులో 108 సిబ్బంది108 రాష్ట్ర ఆపరేషన్స్ హెడ్ ఖలీద్**

నర్సంపేట అక్టోబర్ 30( తెలంగాణ పత్రిక ప్రతినిధి)దీపావళి అంటే పిల్లల నుంచి పెద్దవాళ్ల వరకు ఎంతో ఆనందకరంగా జరుపుకునే పండుగ. ప్రతి ఒక్కరూ టపాసులు కాల్చుతూ.. మిఠాయిలు పంచుకుంటూ స్నేహితులు, కుటుంబసభ్యులతో ఆనందంగా గడుపుతూ ఉంటారు. ఇట్టి దీపావళి అందరి ఇళ్లల్లో ఆనంద కేళి కావాలంటే పలు జాగ్రత్తలు తప్పక అవసరమని 108 రాష్ట్ర ఆపరేషన్స్ హెడ్ ఖలీద్ సూచిస్తున్నారు. టపాసుల వలన వచ్చే పొగ వల్ల శ్వాసకి సంబంధించిన కేసులు సగటుకంటే అధికంగా పెరిగే అవకాశం ఉంటుందని అన్నారు. ఉబ్బసం వంటి శ్వాస సమస్యలు ఉన్నవారు, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వృద్ధులు వారి పరిసరాల విషయంలో తగు జాగ్రత్తలను పాటించాలన్నారు. టపాసులు ఇంటికి బయట దూరంగా పేల్చాలని, అధికంగా వచ్చే టపాసులు కాల్చకపోవడం ఎంతో మేలు అని సూచించారు. టపాసులు పేలుస్తున్నప్పుడు శరీరానికి వదులుగా ఉండే నులు దుస్తులను ధరించాలని, కాళ్లకు తప్పనిసరిగా చెప్పులు ధరించాలని, చిన్న పిల్లలు టపాసులు పేల్చే సమయంలో పెద్దలు పక్కన ఉండేలా చూసుకోవాలని, అంతేకాక కంటి అద్దాలు, మాస్క్ ధరించాలని సూచించారు. ఎటువంటి ప్రమాదం జరిగిన లేదా కాలిన గాయాలు అయినా వెంటనే 108 ఎమర్జెన్సీ సిబ్బందికి సమాచారంను అందించాలని కోరారు. కాలిన గాయాల పైన సాధారణ చల్లగా ఉండే నీరు 10 నుండి 20 నిమిషాల వరకు పోయాలని, శుభ్రమైన గుడ్డతో గాయాలను కప్పి ఉంచాలని, కాలిన గాయాలకు వైద్యుని సలహా ప్రకారం ఆయింట్మెంట్ రాయాలని సూచించారు.



**ప్రతి మండలంలో అందుబాటులో సిబ్బంది... అత్యవసర సేవల స్టేట్ హెడ్ ఖలీద్**

దీపావళి పర్వదినం సందర్భంగా మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి మండలంలో 108 సిబ్బందిని అందుబాటులో ఉంచడం జరుగుతుంది. ఎక్కడ ఏ ప్రమాదం జరిగినా వెంటనే 108 కి ఫోన్ చేసి సమాచారంను అందిస్తే వెంటనే ఘటన స్థలానికి వెళ్లి ప్రథమ చికిత్సను అందిస్తూ దగ్గరలోని ఆసుపత్రికి క్షేమంగా తరలిస్తాము. ఇట్టి విషయాన్ని జిల్లా ప్రజలు గమనించి 108 సేవలను సద్వినియోగం చేసుకోవాలి.

# పిడుగు పాటుకు యువకుడు మృతి



**నర్సంపేట అక్టోబర్ 30( తెలంగాణ పత్రిక ప్రతినిధి)** చెన్నారావుపేట మండల కేంద్రానికి అతికొద్ది దూరంలోనే అకస్మాత్తుగా పడిన పిడుగుపాటుకు కోనాపురం,కాల్ నాయక్ తండ గ్రామానికి చెందిన కొర్ర నాగరాజు 30 సంవత్సరాల వయసు గల యువకుడు పిడుగు పడి అక్కడికక్కడే మృతి చెందినారు, కుటుంబం మరియు, తండా వాసులు శోకసముద్రంలో మునిగినారు ఇప్పుడిప్పుడే అంచలంచలుగా ఎదుగుతూ కుటుంబాన్ని పోషించుకుంటూ జీవనం గడుపుతున్న కొర్ర నాగరాజు మృతి పలువురిని కలవరపరిచింది తన భార్య కుమారుడు రోధిస్తూ ఉంటే అది చూసిన చుట్టుపక్కల ప్రజలు కన్నీరు మున్నీరుగా కంటతడి పెట్టినారు. మృతుని కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందించి ఆదుకోవాలని తండ ప్రజలు, ప్రభుత్వ అధికారులను కోరినారు.

# డఫోడిల్స్ పాఠశాలలో కాలుష్య రహిత దీపావళి పై అవగాహనా సదస్సు

**వెలుగుల పండగ దీపావళిని ప్రకృతిహితంగా జరుపుకుందాం!**

**-డఫోడిల్స్ (సి.బి.ఎస్. సి) పాఠశాల అధినేత చింతల నరేందర్**







నర్సంపేట అక్టోబర్ 30( తెలంగాణ పత్రిక ప్రతినిధి)వెలుగుల పండగ దీపావళిని ప్రకృతిహితంగా జరుపుకుందాం అని డఫోడిల్స్ (సి.బి.ఎస్. సి) పాఠశాల అధినేత చింతల నరేందర్ అన్నారు. బుధవారం నర్సంపేట పట్టణ కేంద్రంలోని డఫోడిల్స్ (సి.బి.ఎస్. సి) పాఠశాలోని అధినేత చింతల నరేందర్ ఆధ్వర్యంలో కాలుష్య రహిత దీపావళి అంటి క్రాకర్స్ పై అవగాహనా సదస్సు ఏర్పాటు చేసి పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించి ప్రతి ఒకరికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల అధినేత చింతల నరేందర్ మాట్లాడుతూ..ప్రకృతి మనుషులను విడదీయరాని అనుబంధం మనం ఏం చేసినా పర్యావరణ హితంగా ఉండాలని కాలుష్యం మరింత పెంచేలా బాణసంచా కాలిస్తే మన మనుగడకే ముప్పు వాటిల్లే ప్రమాదముంది. రణగొణ ధ్వనులతో కూడిన బాణానంచా పేలుళ్లతో వృద్ధులు, దీర్ఘకాలిక రోగులకు తీవ్రఇబ్బందులుంటాయి. చిన్నారులు, గర్భిణుల కు భద్రత ఇవ్వాలన్నా పర్యావరణహిత బాణసంచాలే మేలు అని ప్రతి ఒక్కరు కాలుష్య రహిత దీపావళి జరుపుకోవాలని అవగాహన కల్పించారు. అనంతరం అధ్యాపక బృందానికి, విద్యార్థినీ, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల సెక్రటరీ సాయి కీర్తన రోహిత్ , ప్రధానోపాధ్యాయులు అజీముద్దీన్, ఉప ప్రధానోపాధ్యాయులు సి. హెచ్ రీటా,హెచ్. ఆర్. డి విజయలక్ష్మి ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న సీఎం రేవంత్ రెడ్డి

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పర్వతనేని ప్రసాద్**

**అశ్వారావుపేట నియోజకవర్గ ప్రతినిధి, అక్టోబర్ 30, (తెలంగాణ పత్రిక)**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి మానవత్వం చాటుకున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పర్వాతనేని వరప్రసాద్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కుమురంభీం జిల్లా జైనూరు మండలం జెండాగూడ గ్రామానికి చెందిన గిరిజన విద్యార్థిని సాయిశ్రద్ధ నీట్‌లో ఎస్టీ విభాగంలో 103 వ ర్యాంకు సాధించారు. మంచి ర్యాంకుతో సీటు సాధించినా ఫీజు కట్టలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం ముఖ్యమంత్రి దృష్టికి రాగానే వారు వెంటనే స్పందించి ఆ విద్యార్థిని యొక్క కలను నెరవేర్చారు. విద్యార్థిని సాయిశ్రద్ధ చదువు బాధ్యత ప్రజా ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. సాయిశ్రద్ధ తల్లిదండ్రులతో కలిసి బుధవారం ముఖ్యమంత్రి ని కలవగా వైద్య విద్యకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించారు. వైద్య విద్య పూర్తి చేయాలన్న కల నెరవేరుతున్నందుకు ఈ సందర్భంగా సాయిశ్రద్ధ, కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.



# తల సేమియా వ్యాధితో బాధపడుతున్న బాలుని ఐరా రియాలిటీ అధినేత సాయం

**, 3 లక్షల ఆర్థిక సాయం అందించిన పోశం జానకి నర్సిరెడ్డి దంపతులు.**






**హుజూర్ నగర్ రూరల్/ మేళ్ళ చెరువు/ అక్టోబర్ 30( తెలంగాణ పత్రిక):** మేళ్లచెరువు మండల కేంద్రానికి చెందిన పత్తిపాటి పుల్లారావు మాధవి దంపతుల కుమారుడు గత కొంతకాలంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్నాడు. బాలుని తల్లిదండ్రులు ఐరా రియారిటీ అధినేత, కృషి ఫౌండేషన్ చైర్మన్ పోశం నర్సిరెడ్డిని కలిసి వైద్య ఖర్చుల కోసం సహాయము అడగగా ఆపరేషన్ జరుగుతున్న బెంగుళూరులోని హృదయాలయ వైద్యాలయానికి మూడు లక్షల రూపాయలను పంపించడం జరిగింది. సహాయం అందించిన ఐరా రియాలిటీ అధినేత, కృషి ఫౌండేషన్ చైర్మన్ పోశం నర్సిరెడ్డి కి బాలుని తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలపడం జరిగింది

# ఆలస్యం చేయకుండా ధాన్యం దించుకోవాలి

**- రైస్ మిల్లర్లకు కలెక్టర్ ఆదేశం**



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక): కలెక్టరేట్ కార్యాలయంలో రైస్ మిల్లర్ అసోసియేషన్ ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ యం.మను చౌదరి బుధవారం సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 4 లక్షల మెట్రిక్ టన్నుల వరిధాన్యం 417 కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయుటకై సిద్ధంగా ఉన్నదని తెలిపారు. రైస్ మిల్లర్లు వారి మిల్లు యొక్క సామర్థ్యంను అనుసరించి వరిధాన్యం కేటాయించబడుతదని అన్నారు. ఏమాత్రం ఆలస్యం చేయకుండా మిల్లులకు వచ్చే వరిధాన్యాన్ని దింపుకోవాలని సూచించారు. అదేవిధంగా ఎవరైతే ప్రభుత్వ గడువు తేదీ లోపల సీఎంఆర్ డెలివరీ పూర్తి చేస్తారో వారికి ప్రభుత్వం దొడ్డుబియ్యం క్వింటాలకు రూ. 30 సన్నబియ్యంకు రూ. 40 కింటాలుకు అదనంగా మిల్లింగ్ చార్జీలు ఇవ్వబడుతున్నాయని తెలిపారు. బ్యాంకు గ్యారంటీ, సెక్యూరిటీ డిపాజిట్ విషయంలో ఏమైనా సందేహాలు ఉంటే మిల్లర్లకు సహకరించగలరని లీడ్ బ్యాంకు డిస్టిక్ మేనేజర్ హరిబాబును జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి జీ.తనూజ, జిల్లా మేనేజర్ పౌరసరఫరాల సంస్థ బి.ప్రవీన్, రైస్ మిల్లర్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ కులాన్ని బీసీ డీ నుండి ఏ లో చేర్చాలని వినతి



తెలంగాణ పత్రిక ఆందోల్ నియోజకవర్గం (అక్టోబర్ 30)జోగిపేట్.. ముదిరాజ్ కులాన్ని బీసీ డీ నుండి ఏ లోకి చేర్చాలని కోరుతూ బుధవారం జోగిపేట్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో బీసీ కమిషన్ చైర్మన్ కు వినతి పత్రం అందజేశారు. బీసీ కమిషన్ బహిరంగ విచారణ పురస్కరించుకొని రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు నారాయణ, అందోల్ డిబి నాగభూషణం ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి డా వైయస్ రాజశేఖర్ రెడ్డి హయంలో ముదిరాజ్ కులాన్ని బీసీ డీనుండి ఏలోకి మార్చేయాలని జారీచేసిన జీవోను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు. ప్రతి మండల కేంద్రాలలో చేపల మార్కెట్ ను ఏర్పాటు చేయాలని వారు వినతిపత్రంలో కోరారు. కార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు చేపల వెంకటేశం,మండల అధ్యక్షులు గంగాధర్. వెంకట రాములు తదితరులు ఉన్నారు.

# వ్యవసాయ మార్కెట్ కు 4 రోజులు సెలవులు..



( తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి అక్టోబర్ 30:మహబూబాబాద్ జిల్లా కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కు ఈనెల 31( నేడు) నుంచి నవంబర్ 3 వరకు సెలవు దినాలుగా ప్రకటించినట్లు మార్కెట్ కమిటీ ప్రత్యేకాధికారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 31 గురువారం దీపావళి, నవంబర్ 1 శుక్రవారం అమావాస్య,2 న, శనివారం వారాంతపు సెలవు,3న ఆదివారం కావడంతో వరుసగా నాలుగు రోజులు సెలవులుగా ప్రకటించారు. రైతులు వ్యాపారస్తులు దడ్వాయిలు హమాలీ కూలీలు గమనించి సహకరించాల్సిందిగా ఆయన కోరారు. తిరిగి మార్కెట్ నవంబర్ 4వ తేదీ యధావిధిగా కొనసాగుతుందని పేర్కొన్నారు.

# ఏ ఐ ఎఫ్ డి డబ్ల్యూ గ్రేటర్ కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ ఓంకార్ కి నివాళి,ఏ ఐ ఎఫ్ డి డబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు అంగడి పుష్ప..

సంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం,అక్టోబర్ 30.(తెలంగాణ పత్రిక)వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, మాజీ శాసనసభ్యులు,అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్. 16 వర్ధంతి సందర్భంగా అక్టోబర్ 17. నుండి 31 వరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా మియాపూర్ డివిజన్ ముజఫర్ అహమ్మద్ నగర్ (ఎం ఎ నగర్ ) అమరజీవి కామ్రేడ్ తాండ్ర కుమార్. విగ్రహం దగ్గర ఓంకార్. ఫోటోకు పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఏ ఐ ఎఫ్ డి డబ్ల్యు డబ్ల్యు గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి అంగడి పుష్ప ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ.దీర్ఘకాలం దేశాన్ని పాలించిన దోపిడి వర్గ,మతోన్మాద,అవినీతి ఆకాశవాద పార్టీలు రాజకీయాలను దిగజార్చినాయి అని ఆరోపించారు.ప్రజల ఓట్లతో గెలిచి చట్ట సభలను శాసించిన పార్టీలు ప్రజలకు అనుకూలమైన పాలన పాలన చేయకుండా దేశాన్ని రాష్ట్రాన్ని అభివృద్ధి పరచకుండా రాజకీయాలను కలుషితం చేస్తూ రాజకీయాలు అంటే ప్రజలు అసహ్యించుకునే పరిస్థితికి దిగజార్చారని తెలియజేశారు. ఇన్ని సంవత్సరాలలో ఇంకా కుల మత ప్రాంతీయ తత్వాలు బలపడే విధంగా రాజకీయాలు కొనసాగుతున్నాయని అన్నారు. రాజకీయ విలువలకు నిలువెత్తు నిదర్శనం కామ్రేడ్ ఓంకార్. అంటూ గుర్తు చేశారు.వర్గ నిర్మూలన కోసం కమ్యూనిస్టు లేకం కావాలని బహుజనులకు రాజ్యాధికారం కోసం సామాజిక శక్తులు ఏకం కావాలని ఆశించిన ఏకైక వ్యక్తి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్. ఆనాడు భూమి కోసం భుక్తి కోసం తెలంగాణ విముక్తి కోసం సాగిన విరా తెలంగాణ సాయుధ పోరాటంలో మహిళలను సైతం చైతన్య పరిచిన యోధులు చట్టసభలలో అణగారిన వర్గాల అభివృద్ధి కొరకు మహిళలకు రక్షణ కల్పించాలని గళం విప్పిన అసెంబ్లీ టైగర్ కామ్రేడ్ ఓంకార్ గారని తెలియజేశారు.ఏ ఐ ఎఫ్ డి డబ్ల్యు గ్రేటర్ హైదరాబాద్ కమిటీ కార్యదర్శి వల్లెపు అనిత అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎఫ్ డబ్ల్యు గ్రేటర్ నాయకులు జి శివాని, ఎండి అమీనా బేగం, ఎస్ గీత, ఎండి సుల్తానా బేగం, రజియా బేగం,శ్రీలత,యాదమ్మ, రాధిక, నిర్మల తదితరులు పాల్గొన్నారు..




## పాదయాత్ర బృందాన్ని కలిసిన మున్సిపల్ వైస్ చైర్మన్



బాన్సువాడ ఆర్ సి జ్యోతి అక్టోబర్ 30 తెలంగాణ పత్రికశబరిమలకు మూడు రోజుల క్రితం బయలుదేరిన మహా పాదయాత్ర బృందాన్ని బాన్సువాడ మున్సిపల్ వైస్ చైర్మన్ జుబేర్ బుధవారం మెదక్ జిల్లా జోగిపేట్లో కలిశారు. ఈ సందర్భంగా పాదయాత్రకు సారధ్యం వహిస్తున్న గురు వినయ్ కుమార్ను సత్కరించి తన వంతు సహకారాన్ని అందిస్తానని అన్నారు.

## ఖమ్మం, మామిళ్ళగూడెంలోని థెరిసా మానసిక వికలాంగుల సెంటర్లో జరిగిన కార్యక్రమానికి

## ముఖ్య అతిథిగా హాజరై, నూతన వస్త్రాల పంపిణీ, అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించిన,

### టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి డా. మద్ది శ్రీనివాస్ రెడ్డి



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా అక్టోబర్ 30) ::- ఖమ్మం పట్టణంలోని మామిళ్ళగూడెంలో పరుచూరి వనజ కుమారి గత 29 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న, థెరిసా మానసిక వికలాంగుల సెంటర్లో నూతన వస్త్రాల పంపిణీ, అన్నదాన కార్యక్రమాలను టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు, ప్రముఖ న్యాయవాది డా// మద్ది శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో బీజేపి యువ మోర్చా రాష్ట్ర సభ్యులు రాఘవ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మద్ది మాట్లాడుతూ, పరుచూరి వనజ గత 29 సంవత్సరాలుగా మన ఖమ్మం పట్టణంలో మానసిక వికలాంగుల కోసం, ఇలాంటి ఒక పునరావాస కేంద్రాన్ని నిర్వహించడం, ఆమె యొక్క సేవ భావాన్ని, అంకిత భావాన్ని, సమాజం పట్ల ఆమెకు ఉన్నటువంటి ప్రేమను తెలియజేస్తుందని, ఇలాంటి వారికి కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు కూడా తమ వంతుగా ఆర్థికంగా సహాయ సహకారాలు అందించవలని అన్నారు. మానవసేవయే మాధవ సేవ అని నమ్మి, ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తునటువంటి, కరాటే వేణు ఊటుకూరు ఫణి కుమార్ , నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి, సాధినేని చిరంజీవి , వెంకటేశ్వర్లు, గౌరిశెట్టి అచ్యుత్, నేరద శిరీష, పావని లను ఈ సందర్భంగా మద్ది ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి యువత ఈ రాష్ట్రానికి, ఈ దేశానికి అవసరమని, సామాజిక స్పృహతో పనిచేయడంలో వీరు నేటి యువత కు ఆదర్శమని అన్నారు. ఈ సందర్భంగా మానసిక వికలాంగుల చిన్నారుల మధ్యలో, శిరీష తన బర్త్డే చాలా ఆనందంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో థెరిసా మానసిక వికలాంగుల సెంటర్ టీచర్లు, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి పాప ప్రాణాన్ని కాపాడాలని ప్రభుత్వానికి, దాతలకు తల్లిదండ్రుల వేడుకోలు

### చిన్ని గుండెకు రంధ్రం దాతల సాయం కోసం ఎదురుచూపు

పెద్ద గూడూరు/ కొత్తగూడా/ గంగారం:- అక్టోబర్ 30. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- ఓ నిరుపేద కుటుంబానికి, కోలుకోలేని పెద్ద కష్టం వచ్చిపడింది. 11 నెలల చిన్నారి పాప గుండెకు రంధ్రం ఉందని వైద్యులు తెలిపారు. ఆ విషయం తెలిసిన నిరుపేద కుటుంబం గుండె తల్లడిల్లింది. వైద్యం చేయించడానికి ఆ కుటుంబం ప్రభుత్వమో, ధర్మ దాతలు తమను ఆదుకోవాలని ఆవేదనతో వేడుకుంటున్న సంఘటన. మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలం కేంద్రానికి చెందిన బిరగం దంపతుల 11 నెలల పాప పైనీ, ఇటీవల తరచుగా అనారోగ్యం పాలవుతున్న నేపథ్యంలో, పాపను ఆసుపత్రిలో చూపించి, చేయడం వలన, ఆ పాప గుండెకు రంధ్రం ఏర్పడిందని, తక్షణమే శస్త్రచికిత్స చేయకపోతే ప్రాణానికే ముప్పు అని వైద్యులు చెప్పారు. దీంతో తల్లిదండ్రులు నిశ్చేష్టులయ్యారు. కూలి పని చేస్తేనే పూట గడవడం కష్టం. అలాంటిది రెండున్నర లక్షల ఖర్చు అవుతాయని చిన్నారి శస్త్ర చికిత్సకు అవసరమైన డబ్బు ఎక్కడి నుంచి తీసుకురావాలని విలపిస్తున్నారు. దాతలు సాయం చేసి ఆదుకోవాలని కోరుతున్నారు. సాయం చేసే వారు ఈ నంబర్ను సంప్రదించాలన్నారు. ఇండియన్ బ్యాంక్, అకౌంట్ నెంబర్ 846065206. ఐ ఎఫ్ ఎస్ సి. కోడ్ : %×జ×ద000ఖ%084, కొత్తగూడ. సెల్ నెంబర్ : 9949993216,8499083216 నెంబర్ కు ఫోన్ చేయండి.



# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై శిక్షణ

తెలంగాణ పత్రిక అందో నియోజకవర్గం (అక్టోబర్ 30)జోగిపేట్.. సమగ్ర కుటుంబ సర్వే పై బుధవారం జోగిపేటలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి అసిస్టెంట్ కలెక్టర్ మనోజ్ హాజరయ్యారు. సర్వే ఎలా చేయాలి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమావేశంలో సూచించారు. బీసీ ఎస్సీ ఎస్టీ ఇతర బలహీన వర్గాల అభివృద్ధికి అవసరమైన సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ అవకాశాలు మెరుగుపరిచే ప్రణాళికలు తయారు చేయడం ఈ సర్వే ముఖ్య ఉద్దేశం అన్నారు. కుటుంబ వివరాలు కుల వివరాలు ఎలా చేయాలో సర్వే మాస్టర్ ట్రైనర్ లక్ష్మారెడ్డి సమావేశంలో వివరించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి పీడీ గీత. ఆర్డీవో పాండు. ఎంపీడీవో రాజేష్ కుమార్. ఎంపీ ఓ అశోక్. ఎం ఈ ఓ కృష్ణ తదితరులు పాల్గొన్నారు



# శ్రీవెంకటేశ్వర బేలర్స్ యూనియన్ అధ్యక్షుడిగా పత్తెం రాజు

### - గడ్డి కట్టకు 35రూపాయలుగా తీర్మానం...



చిగురుమామిడి,అక్టోబర్ 30(తెలంగాణ పత్రిక):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలోని శ్రీవెంకటేశ్వర బేలర్స్ అసోసియేషన్ యూనియన్ ఎన్నికలను బుధవారం నిర్వహించారు.అధ్యక్షులుగా పత్తెం రాజు,ఉపాధ్యక్షులుగా గండికోట రాయమల్లు,క్యాషియర్ గా గూళ్ళ అనిల్,ప్రచార కార్యదర్శిగా మౌటం రాజు,శ్రీమూర్తి శ్రీనివాస్ ను ఎన్నుకున్నారు.తన ఎన్నికకు సహకరించిన యూనియన్ సభ్యులకు రాజు ధన్యవాదాలు తెలియజేశారు.యూనియన్ సభ్యులకు ఎవరికి ఎలాంటి సమస్య వచ్చినా ముందుండి పరిష్కారం కోసం కృషి చేస్తానని రాజు తెలిపారు.దారం రేటు పెరగడంతోపాటు బేలర్ సమన్ రేట్లు పెరగడం వల్ల గడ్డి కట్టల రేట్లు పెంచినట్లు వారు పేర్కొన్నారు.గడ్డి కట్టకు 35రూపాయలుగా సమావేశంలో నిర్ణయించడం జరిగిందని వారు తెలిపారు.పెరిగిన ధరలకు అనుగుణంగా కట్టకు 35రూపాయలు ఇచ్చి సహకరించాలని రైతులను కోరారు.ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు పెసరి రాధాకృష్ణ,మౌటం మల్లేశం,పత్తెం రాజశేఖర్,జీల ఐలయ్య, గండికోట శ్రీకాంత్,పత్తెం శ్రీనివాస్,బాలయ్య,పిట్టల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టబద్రులు ఓటు హక్కును వినియోగించుకోవాలి

దుబ్బాక ప్రతినిధి, అక్టోబర్30(తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్రంలో పట్టభద్రులు తమ హక్కుల సాధన కోసమైన ఓటు హక్కును వినియోగించుకోనుటకు ఓటును నమోదు చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగ ఫోరం అధ్యక్షుడు టిఆర్ పిఎస్ఐవి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరాం రామకృష్ణ ప్రభు అన్నారు.బుధవారం దుబ్బాకలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలిపారు.పట్టభద్రులు 2021,నవంబర్ 6 తేదీ,2024 లో డిగ్రీ పూర్తి చేసిన వారు ఆన్లైన్ లో అప్లై చేసుకునేందుకు 9652605686, 9705577544 ఫోన్ నెంబర్లకు సంప్రదించినట్లయితే, పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును నమోదు చేసుకోవాలని,కావాల్సిన పత్రాలు డిగ్రీ మెమో,ఆధార్ కార్డు,ఓటర్ కార్డు,జిరాక్స్ లు ఒక కలర్ ఫోటో పైన తెలిపిన నంబర్లకు ఫోన్ చేసి ఉచితంగా పట్టభద్రుల ఓటుఆన్లైన్ నమోదు చేస్తామన్నారు. ఇప్పటి వరకు మెదక్, కరీంనగర్,నిజామాబాద్, అదిలాబాద్ జిల్లాలలోని పట్టబద్రులు మా ద్వారా 16,678 మంది నమోదు చేసుకోవడ%*% జరిగిందని, ఇందుకుసహకరించిన మిత్ర బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగ ఫోరం ప్రధాన కార్యదర్శి గిరిబాబు, ఆకారం చంద్ర శేఖర్ శర్మ, సాయికృష్ణ శర్మ, న్యాయవాది కాస్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వంలో దళిత బంధు పేరుతో మోసం చేసిన రాజకీయ నాయకులారా ఖబర్దార్

### మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి జగన్.

తెలంగాణ పత్రిక, ఏటూరు నాగారం అక్టోబర్ 30:-జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన దళిత బంధు పేరుతో అమాయక ప్రజలకు మాయమాటలు చెప్పి దళిత బంధు ఇప్పిస్తామని ఆశలు చూపి మొదటి విడత రెండో విడత అని లక్షల రూపాయలు తీసుకొని ప్రజలను మోసం చేసి ఇబ్బందులకు గురి చేస్తున్న రాజకీయ బ్రోకర్స్ చాలా ఖబర్దార్ ఇప్పటికైనా తమ పద్ధతులు మార్చుకుని తిరిగి ప్రజల దగ్గర తీసుకున్న రూపాయలు ఇవ్వాలని హెచ్చరిస్తున్నాం... జయశంకర్ భూపాలపల్లి లో మహా ముత్తారం, మాజీ జెడ్పిటిసి మండల రాజిరెడ్డి, మార్కు రామ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పక్కల సదవలి మాజీ జెడ్పిటిసి భర్త లింగమల్ల దుర్గయ్య, మాజీ ఎంపీపీ భర్త రత్నం సదవలి, పీసీసీ నెంబర్ బెల్లంకొండ కిష్టయ్య, కాటారం మాజీ ఎంపిటిసి తోట జనార్దన్, మాజీ జడ్పీ చైర్మన్ జక్కు శ్రీహర్షిని భర్త రాకేష్, భూపెల్లి రాజు, మహాదేవపూర్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాసరావు, మహాదేవపూర్ మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, పలిమెల బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు జవాజి తిరుపతి, మల్హర్ రావు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి, మాజీ జెడ్పిటిసి గోనె శ్రీనివాసరావు, భూపాలపల్లి మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కొత్తపల్లి హరిబాబు, ప్రజల దగ్గర తీసుకున్న డబ్బులు వెంటనే తిరిగి ఇవ్వాలి ఇవ్వని ఎడల ప్రజల చేతిలో శిక్ష తప్పదని హెచ్చరిస్తున్నాం,జగన్ అధికార ప్రతినిధి పేరు తో ప్రకటన విడుదల చేశారు.

# చురుగ్గా సాగుతున్న రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ ఆట మైదానం పనులు

కేసముద్రం ప్రతినిధి, అక్టోబర్ 30( తెలంగాణ పత్రిక)ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి 68 వ, అండర్ 17 ఇయర్స్ బాల,బాలికల బాస్కెట్బాల్ గేమ్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం స్టేషన్ ఏర్పాటు చేస్తున్నారు. ఈ యొక్కపనులు చురుగ్గా కొనసాగుతున్నాయి .. నిర్వహణ పనులు ఏ విధంగా జరుగుతున్నాయని ఎస్ జి ఎఫ్ ఐ నిర్వాకులు, పరిశీలిస్తున్నారు . ఈ సందర్భంగా స్థానిక హెడ్మాస్టర్ రాజు, బి .నరేందర్ పీ.డీ.లు కొమ్ము రాజేందర్, కొప్పుల శంకర్, సిహెచ్ ఐలయ్య, డి. విజయ చందర్, డి .సునీల్ ఎన్. వెంకటేశ్వర్లు, ఎస్. ఉపేందర్, సదానందం తదితరులు పాల్గొన్నారు..



# ఉమ్మడి జిల్లా (అండర్ 17 స్థాయి) విభాగంలో సెలెక్టయిన మోడల్ స్కూల్ విద్యార్థిని,విద్యార్థులు

### అభినందించిన ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు

ఎర్పేడు,అక్టోబర్ 30 ( తెలంగాణ పత్రిక)ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా స్థాయి క్రీడలకు ఎంపికైనటువంటి మోడల్ స్కూల్ విద్యార్థులు.వనపర్తి %ఆ+శీ% జిల్లా స్థాయి కబడ్డీ , కోకో క్రీడ పోటీలలో పెద్దేరు మండలం తరపున జిల్లాస్థాయిలో పాల్గొని, మంచి ప్రతిభ కనబరిచి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. అండర్ 17 కబడ్డీ విభాగంలో శ్రీకాంత్,శ్రావణి, అండర్ 17 కోకో విభాగంలో శివ ఎంపికయ్యారు,వీరిని పాఠశాల %ఁ% కళాశాల ప్రిన్సిపల్ శ్రీ నరేష్ , వైస్ ప్రిన్సిపాల్ శ్రీ చిన్న గోపాల్ , ఫిజికల్ డైరెక్టర్ కమలాకర్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు అభినందించారు.



# ప్రమాదాల నివారణకు చంద్రుగొండ పోలీసుల వినూత్న ప్రయత్నం.

చంద్రుగొండ మండలం అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక). చంద్రుగొండ మండలం అయ్యన్నపాలెం జాతీయ రహదారిపై ఉన్న మూలమలుపు వద్ద నిత్యం వాహన ప్రమాదాలు జరుగుతుండడంతో పోలీసులు వినూత్నంగా ఆలోచించారు. మూలమలుపు వద్ద ప్రమాదాలు ఎక్కువగా జరిగి ఎందరో తమ ప్రాణాలను పోగొట్టుకున్నారు. దీంతో పోలీసులు మూలమలుపు వద్ద ప్రమాదాలను అరికట్టేందుకు వినుత్నంగా ఆలోచించారు. పోలీసు వాహనాలతో పాటు పోలీస్ సిబ్బంది ఉన్నట్లుగా పెయింటింగ్ బొమ్మలను తయారుచేసి మలుపు వద్ద ఏర్పాటు చేశారు .దీంతో దూరం నుంచి వస్తున్న వారికి పోలీసులు పహారా కాస్తున్నట్లు కనిపిస్తుంది. తద్వారా ప్రమాదాలు కాస్త తగ్గుతాయని పలువురు ఆశిస్తున్నారు. పోలీసుల ప్రయత్నాన్ని మండల, గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు.



# మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీపీ చింతా స్వప్న రవి

మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 30: తెలంగాణ పత్రిక టేక్మాల్ మండల ప్రజలకు ప్రజాప్రతినిధులకు యువజన సంఘాల నాయకులకు వివిధ ప్రజా సంఘాల నాయకులకు మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు అభిమానులకు టేక్మాల్ మాజీ ఎంపీపీ చింతా స్వప్న రవి దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నిండాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా దీపావళి జరుపుకోవడం మన సంప్రదాయమన్నారు .సమృద్ధికి సంకేతమైన లక్ష్మీదేవిని ఆరాధించడం, కేదారీశ్వర వ్రతాలు చేయడం కూడా దీపావళి పండగ విశిష్టత అన్నారు. ప్రజలందరు పండుగను సంతోషంగా జరుపుకోవాలని, చిన్న పిల్లలు యువత పటాకులు కాల్చేటప్పుడు తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని మాజీ ఎంపీపీ చింతా స్వప్న రవి సూచించారు.





# బీసీ సంఘం నర్సంపేట నియోజకవర్గ అధికార ప్రతినిధి గా కోడి అశోక్ కుమార్ యాదవ్

### -నియామక పత్రాన్ని అందజేస్తున్న డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

నర్సంపేట అక్టోబర్ 30( తెలంగాణ పత్రిక ప్రతినిధి)వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండలం బుధరావుపేట గ్రామానికి చెందిన కోడి అశోక్ కుమార్ యాదవ్ ను బీసీ సంక్షేమ సంఘం నర్సంపేట నియోజకవర్గ అధికార ప్రతినిధి గా నియమిస్తు న్నట్లు వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ కోడి అశోక్ కుమార్ కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కోడి అశోక్ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో కుల వృత్తులూగా వేరైనా బీసీ లుగా మనమంతా ఒక్కటేననే నినాదంతో ఐక్యంగా ఒక్కటి కావడం కోసం నా వంతు కృషి చేస్తానని అన్నారు. అదే విధంగా నాపై నమ్మకంతో నియోజకవర్గ అధికార ప్రతినిధి గా నియమించిన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ముదిరాజ్ తో పాటునాకుసహకరించిన జిల్లా ప్రధాన కార్యదర్శి నందగిరి రజనీకాంత్, ఖానాపూర్ మండల అధ్యక్షుడు గంధ్రాతి శ్రీనివాస్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్ లకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# నర్సంపేట ప్రాంత ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన దీపావళి కానుక ఇదేనా?

**ఎకాంగ్రెస్ ప్రభుత్వం లో పేదలకు కరువైన ఆరోగ్యం-నాడు నర్సంపేట మెడికల్ హబ్ సకల సౌకర్యాలతో రోగులకు వైద్యం**

**ఎనేడు మందు బిల్లలకు, ఐవీ సెట్లకు కరువైన వైనం..ఇవాళ ఎర్ర గోళి , పచ్చ గోళీ కి దిక్కులేని పరిస్థితి వచ్చింది**



**నర్సంపేట అక్టోబర్ 30( తెలంగాణ పత్రిక ప్రతినిధి)** నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి . తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆశీస్సులతో మాజీ వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు చొరవతో నర్సంపేట లో చరిత్రలో నిలిచి పోయే విధంగా మెడికల్ కళాశాల, జిల్లా హాస్పిటల్, దయాలసిస్ సెంటర్, బ్లడ్ బ్యాంక్ , టీ దయాగ్నోస్టిక్స్ ఆర్టిపిసియర్ సెంటర్ , ఆక్సిజన్ సెంటర్, లాంటి ఎన్నో ఆధునిక వైద్య సేవలు అందించాము. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం కొరకు 58 పల్లె దవాఖానాలు నిర్మించడం జరిగింది . నేడు ప్రభుత్వ హాస్పిటల్ ను, పేద ప్రజల ఆరోగ్యాన్ని పట్టించుకున్నా నాథుడే లేడు.... పెద్దాసుపత్రి తో మెరుగైన వైద్యం లభిస్తుంది అనికున్నా ప్రజలకు నేడు నిరాశే మిగిలింది... పెద్దా ఆసుపత్రిలో మందుల కొరతతో పేదల ప్రాణం గాల్లో దీంపగా మారింది . రాష్ట్ర స్థాయిలో హెల్త్ హబ్ గా తీర్చిదిద్ద బడిన నర్సంపేట నేడు పేద ప్రజలకు వైద్యా సేవలను అందించడంలో కుట్రపూరితంగా వ్యవహరిస్తున్న గెలిచిన ప్రజా ప్రతినిధులు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గార్ల చేతుల మీద జిల్లా ఆసుపత్రి, మెడికల్ కళాశాల ప్రారంభించడం జరిగింది . ప్రారంభోత్సవం ఆరంభ వేడుకగా మిగిలి పోయింది. నేడు పర్యవేక్షణ కరువైంది . నేడు ఆసుపత్రి నందు మందు బిల్లలకు, ఐవి క్యాన్ల, సెట్లు కరువైనవి పాము కుట్టిన, తేలు కుట్టిన అందుబాటులో లేని సూదులు , మందులు కాంగ్రెస్ ప్రభుత్వం నర్సంపేట ప్రాంత ప్రజలకు దీపావళికి ఇచ్చిన కానుక ఇదేనానార్మల్ డెలివరీ లు చేయడంలో జాతీయ రాష్ట్ర స్థాయి గుర్తింపు పొందిన ఆసుపత్రి సీజనల్ వ్యాధులు, అంటువ్యాధులు బారినపడి వచ్చిన రోగులకు బెడ్లు కరువైనాయి , ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తే ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్ళండి అని చెప్పి పంపిస్తున్నారు. చిన్నపిల్లలకు సిరప్ లు కావాలన్నా కూడా బయటికి పంపిస్తున్నారు, కరోనా కష్ట కాల%శీ%లో కూడా ఆక్సిజన్ రెమిడీసీవియర్ అందించిన హాస్పిటల్ నేడు ఎర్రగోళి, పచ్చ గోలి కోసం ఎదురుచూస్తుందికేసిఆర్ ప్రభుత్వంలో వందల కోట్లతో నర్సంపేట హెల్త్ హబ్ గా తీర్చిదిద్దడం జరిగింది. కేసీఆర్ కిట్టు న్యూట్రిషన్ కిట్టుతో వేలాది మంది పేద గర్భిణి మహిళలకు పురుడు పోసిన ఆసుపత్రి ఆనాడు నర్సంపేటకు వచ్చిన పేరు ఖ్యాతి ఇప్పుడు దెబ్బతింటుంది, ఆరోగ్యం అనేది కనుమరుగైపోయింది కాంగ్రెస్ నమ్మితే అనారోగ్యమే ఎర్రగోలి పచ్చ గోలికి దిక్కులేదు సాధారణ ప్రజలకు హాస్పటల్ కి వచ్చే పేద ప్రజలకు ఇన్ పేషంట్ ఐ పి అవుట్ పేషంట్ ఓ పి నిర్వహించడంలో విఫలమైనాట్లుగా స్వయంగా అధికారులు తెలియజేస్తున్నారు. పేదలకు మెరుగైన వైద్యం అందించడంలో అధికారులు కానీ గెలిచిన ప్రజా ప్రతినిదులు సమీక్ష సమావేశం నిర్వహించక పోవడం విడ్డూరం.

## వనపర్తి ఎక్సైజ్ అధికారి ప్రభు వినయ్ సస్పెండ్



**తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా కేద్రం అక్టోబర్ 30** వనపర్తి ఎక్సైజ్ సూపరింటెండెంట్ ప్రభు వినయ్ ను సస్పెండ్ చేస్తూ ఎక్సైజ్ కమిషనర్ శ్రీధర్ గారు బుధవారం ఉత్తర్వులు విడుదల చేశారు, వివరాల్లోకి వెళితే ప్రభు వినయ్ కుమార్ గత 4 నెలల నుంచి విధులకు హాజరు కాకుండా హాజరు రిజిస్టర్ మరియు ఫైళ్లను ఇంటి వద్దకే తెప్పించుకుని సంతకాలు చేస్తూ జీతం తీసుకుంటున్నాడని సర్వీస్ రిజిస్టరులో పుట్టినతేదీ మార్చుకుని, చట్టవిరుద్ధంగా సర్వీస్ పొడిగించుకోవటంతో పాటు సీనియారిటీ లిస్టులో అక్రమాలకు పాల్పడ్డారని బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ వనపర్తి జిల్లా కలెక్టర్, ఎక్సైజ్ కమిషనర్ మరియు ప్రిన్సిపల్ సెక్రెటరీకి ఫిర్యాదు చేయడంతో ప్రభు వినయ్ అవినీతి అక్రమాలపై అక్రమాలపై విచారణ జరిపిన అధికారులు అతనిని బుదవారం సస్పెండ్ చేశారు. తన ఫిర్యాదుపై స్పందించి ప్రభు వినయ్ ను సస్పెండ్ చేసిన ప్రభుత్వానికి ఈ సందర్భంగా రాచాల కృతజ్ఞతలు తెలిపారు.

## అంతరాష్ట్ర చెక్ పోస్ట్ తనిఖీ.




**వెంకటాపురం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 30** వాజేడు మండలం లో జాతీయ రహదారి 163 పై చెరుకూరు గ్రామం వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను బుధవారం ములుగు జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి తనిఖీలు నిర్వహించారు. సరిహద్దుల్లోని చతిస్గడ్ ఇతర రాష్ట్రాల నుండి ఎటువంటి అనుమతులు లేకుండా ధాన్యం, ఇతర పంటలు అక్రమ రవాణా జరగకుండా చెక్ పోస్ట్ సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ఆదేశించారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు, సలహాలతో ఆదేశాలు జారీ చేసినట్లు వాజేడు తాసిల్దార్ డి వి బి ప్రసాద్ విలేకరులకు తెలిపారు.

## నూతన బొగ్గు గనుల తీసుకొచ్చే బాధ్యత - ఇతర పారిశ్రామిక రంగాల్లోకి సింగరేణి విస్తరణకు కృషి

**- తెలంగాణ ప్రభుత్వ కనీస వేతన మండలి చైర్మన్ జనక్ ప్రసాద్**





**నస్పూర్, అక్టోబర్ 30, తెలంగాణ పత్రిక:** ఐ ఎన్ టి యు సి నేతృత్వంలో బుధవారం ఎస్ ఆర్ పి - ఓ సి లో కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షులు-బ్రాంచ్ ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు అధ్యక్షతన గేట్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ యొక్క సమావేశానికి ముఖ్యఅతిథులుగా "తెలంగాణ ప్రభుత్వ కనీస వేతన మండలి" చైర్మన్ జనక్ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫిట్ కమిటీ నాయకులు జనక్ ప్రసాద్ కి స్వాగతం పలుకుతూ ముందుగా "మైసమ్మ గుడిలో" పూజలు చేయించారు. అనంతరం గజమాలతో ఘనంగా సన్మానించారు. తదనంతరం కార్మికులనుద్దేశించి జనక్ ప్రసాద్ మాట్లాడుతూ నిన్న మొన్నటి వరకు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నాయకులు సింగరేణి కార్మికులకిచ్చిన వాగ్దానాలని విస్మరించి మోదీతో అంటకాగి నేడు పచ్చి అబద్దాలను ప్రచారం చేస్తూ కార్మికులను మోసంచేయాలని చూస్తున్నారని వారిని కార్మికులు తిరస్కరించిన బుద్ధి రావడం లేదని ఎద్దేవా చేశారు. ఈరోజు సింగరేణి బతికి బట్ట కట్టలంటే నూతన బొగ్గు గనులు రావలని దానికోసం ఐ ఎన్ టి యు సి గా మేమే బాధ్యత వహిస్తామని రానున్న నాలుగేళ్ళలో 6 బొగ్గు గనులను ప్రారంభించేలా కృషి చేస్తామని అలాగే కార్మికుల సొంతింటి కళ పెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ రద్దు సి పి ఆర్ ఎం ఎస్ పెరుగుదల అందులో ని లోపాల సవరింపు జేఎంఈటి ల మరియు సీనియర్ ఓర్ మెన్స్ ప్రమోషన్ పాలసీలో జరుగుతున్న తాత్సారం మరియు అండర్ మేనేజర్ పరీక్షల్లో ప్రవేశానికి అర్హులైన అందరికీ అవకాశం కల్పించడానికి కృషి చేస్తామని అదేవిధంగా రాబోయే నాలుగు మాసాల్లో కాంట్రాక్టు కార్మికుల జీతాల పెంపు చేయకుంటే నా పదవికి రాజీనామా చేస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు, కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి సమ్మయ్య, కలవేణ శ్యామ్, కేంద్ర ఉప ప్రధాన కార్యదర్శి గరిగే స్వామి, జాతీయ సమితి సభ్యులు భీంరావు, ఏరియా కార్యదర్శి శీలం చిన్నయ్య, కేంద్ర నాయకులు జీవన్, జోయెల్ ఫిట్ కార్యదర్శి జాన్సన్, కేంద్ర కమిటీ బ్రాంచ్ కమిటీ నాయకులు కాల్వ శ్రీనివాస్, వెంకట స్వామి, ఓరెం జగన్, నీలం సదయ్య, కందుల శంకర్, సదయ్య, ఐరడ్డి తిరుపతి రెడ్డి, ల్యాగాల శ్రీనివాస్, సెంట్రల్ మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ తిరుపతి, రాజు, మారెపెల్లి బాబు, భీమ్ రవి, కొలిపాక సమ్మయ్య, చంద్ర మోహన్, ఏనుగు రవిందర్ రెడ్డి, మహెందర్ రెడ్డి, వీర ప్రతాప్, పోషం తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో నూతన మున్సిపల్ కమిషనర్ కు ఘన సన్మానం

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక):-** జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన గద్దె రాజు ను బుధవారం మున్సిపల్ కార్యాలయంలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రామకృష్ణాపూర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మున్సిపల్ నూతన మేనేజర్ గా బాధ్యతలు చేపట్టిన టి స్వామి ని సైతం శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ, మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు, కార్మికులకు నిరంతరం సేవలు అందించాలని, మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులో డ్రైనేజీ సమస్యలు, పారిశుద్ధ్య సమస్యలు, స్థానిక రోడ్ల నిర్మాణాలను నిరంతరంగా పర్యవేక్షణ జరపాలని కోరారు. అదే విధంగా గత కొన్ని సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న క్యాతనపల్లి ఆర్ అండ్ బి వంతెన నిర్మాణం పూర్తి కాకపోవడం వలన ప్రజలు కార్మికులు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలిపారు. అదేవిధంగా నవంబర్ 1 నుండి 7 వరకు క్యాతనపల్లి రైల్వే గేటును రైల్వే అధికారులు మూసివేయడం వంతెన నిర్మాణం పూర్తి కావాలని పనులపై ఇతర కారణాల వలన మంచిర్యాల వెళ్లే ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. వంతెన పూర్తి కాకపోవడంతో అనివార్య కారణాల వల్ల, ఆరోగ్య పరిస్థితి బాగాలేక



ఆసుపత్రులకు వెళ్లడం ఆలస్యమవడం వలన చాలామంది ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, గేటు వేయడం మూలంగా కొంతమంది కార్మికులు చనిపోయిన సంఘటనలు సైతం జరిగాయని తెలిపారు. ప్రజా ప్రతినిధులు, నూతనంగా బాధ్యతలు చేపట్టిన అధికారులు రైల్వే వంతెన పనులను పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేలా చొరవ చూపి, వంతెనను ప్రారంభించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి, ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్, ఉపాధ్యక్షుడు వి ఐలయ్య, వర్కింగ్ కమిటీ సభ్యుడు జోరుక వెంకటేష్, ఉపాధ్యక్షుడు అలవాల సంజీవ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి లింగాల రమేష్ లు పాల్గొన్నారు.

## మాదిగ ధర్మ యుద్ధ సభను విజయవంతం చేయండి

**ఏపూరి రాజు మాదిగ**



**ఎమ్మెస్పీ జిల్లా అధికార ప్రతినిధి.నడిగూడెం అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక ):** నల్లగొండ జిల్లా కేంద్రంలో నవంబర్ 4 న జె ఎస్ ఎం హాల్లో జరిగే మాదిగల ధర్మ యుద్ధ మహాసభను విజయవంతం చేయాలని ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇన్చార్జ్ ఏపూరి రాజు మాదిగ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఎమ్మెస్పి మండల అధ్యక్షులు మిట్టగనుపుల మోషయ్య మాదిగ అధ్యక్షతన నిర్వహించిన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు మేరకు రాష్ట్రంలో వెంటనే ఎస్సీ ల వర్గీకరణ అమలు చేయాలన్నారు. వర్గీకరణ అమలు చేసేంతవరకు ఎలాంటి ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వరాదని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సుప్రీంకోర్టు ఏడుగురు జడ్జిలు ఇచ్చిన తీర్పును స్వాగతించి నిండు అసెంబ్లీలో వర్గీకరణకు మేము కట్టుబడి ఉన్నామని, భారతదేశంలోనే మొట్టమొదటిగా వర్గీకరణ అమలు చేస్తామని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి ఎస్సీ ల వర్గీకరణను అమల్లోకి తీసుకురాకుండా ఉద్యోగాలు భర్తీ చేయటం మాదిగ జాతికి ద్రోహం ద్రోహం చేయటమేనన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఎదుర్కోవడానికి మరో పోరాటానికి మాదిగ, ఉపకులాల ప్రజలను గ్రామ,మండల స్థాయిలో ప్రజలను సిద్ధం చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి కుక్కల కృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ నడిగూడెం మండల నాయకులు చేకూరి నాగరాజు మాదిగ బన్నీ, శ్రీధర్,యశ్వంత్ , శ్రీపతి ,వంశీ మాదిగలు పాల్గొన్నారు

## సామాజిక ఆర్థిక సర్వేపై ప్రజాభిప్రాయ సేకరణ తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి

**పంచాయతీ కార్యదర్శులకు అంగన్వాడీ టీచర్లకు ఉపాధ్యాయులకు అవగాహన**

**మెదక్ జిల్లా వెల్దుర్తి ప్రతినిధితెలంగాణ పత్రిక అక్టోబర్30**మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం కేంద్రంలోని ఎంపీడీవో, వెలుగు సమైక్య,కార్యాలయంలో బుధవారం ప్రభుత్వం చేపట్టిన కుల గణన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రారెడ్డిముఖ్య అతిథిగా హాజరు. మండల పరిధిలోని అధికారులు ,అంగన్వాడీ టీచర్లు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులకు కుల గణనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన 50 ప్రశ్నలపై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని సిబ్బందికి సూచించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నవంబర్ మొదటి వారంలో ప్రారంభం కానున్న కుల గణన కార్యక్రమం ప్రభుత్వం నిర్వహించనుదని ఆయన అన్నారు. మండలంలో ప్రతి గ్రామంలో



ఇంటింటి సామాజిక ఆర్థిక సర్వే చేపట్టబోతున్న ఈసందర్భంగా కుల గణన కార్యక్రమంలో అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వెల్దుర్తి తాసిల్దార్ కృష్ణ, ఎంపీ ఓ విగ్నేశ్వర్, %=అ% జయభారత్ రెడ్డి , వెల్దుర్తి మాసాయిపేట మండలాల పంచాయతీ కార్యదర్శులు ,అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు

## విద్యుత్ వినియోగదారులకు టోల్ ఫ్రీ సేవలు మరింత విస్తృతం

**కుమ్రంభీం ఆసిఫాబాద్ సర్కిల్ సూపెరింటెండెంట్ ఇంజనీర్ వి.వాసుదేవ్**

**ఆసిఫాబాద్ అక్టోబర్ 30, (తెలంగాణ పత్రిక )**విద్యుత్ వినియోగదారులకు టోల్ ఫ్రీ సేవలు మరింత విస్తృతం చేయడం జరుగుతుందని కుమ్రంభీం ఆసిఫాబాద్ సర్కిల్ సూపెరింటెండెంట్ ఇంజనీర్ వి.వాసుదేవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు టోల్ ఫ్రీ నంబర్ 1912 ను అందుబాటులో ఉంచి నిరంతర సేవలు అందించడంతో పాటు సాంకేతికతను జోడించి సత్వర ఫిర్యాదుల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. టి.జి.ఎన్.డి.సి.ఎల్. పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించే క్రమంలో టోల్ ఫ్రీ సేవలను మరింత విస్తృత పరచడం జరుగుతుందని, కార్పొరేట్ కార్యాలయం నుండి టోల్ ఫ్రీ సేవలు నిర్వహించబడుతున్నాయని, కుమ్రంభీం ఆసిఫాబాద్ సర్కిల్ విద్యుత్ వినియోగదారులు ఈ టోల్ ఫ్రీ సేవలను సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు. సిబ్బంది సంఖ్యను పెంచి టోల్ ఫ్రీ సేవలను మరింత పటిష్టపరిచామని, ప్రతి ట్రాన్స్ఫార్మర్ పై ప్రజలకు తెలిసే విధంగా టోల్ ఫ్రీ నంబర్ ప్రదర్శిస్తున్నామని తెలిపారు.



ట్రాన్స్ఫార్మర్ల ఫేయిల్యూర్లు, విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తినా, బిల్లులో ఏమైనా హెచ్చుతగ్గులు ఉన్నా, ఫ్యూజ్ ఆఫ్ కాల్స్, విద్యుత్ మీటర్ల మార్పు, అన్ని రకాల కొత్త సర్వీసుల మంజూరుకు సంబంధించిన పేరు మార్పు, క్యాటగిరి మార్పు, లోడ్ మార్పు తదితర సమస్యల కొరకు టోల్ ఫ్రీ నంబర్ సంప్రదించి సేవలు పొందవచ్చని తెలిపారు. ఇందులో భాగంగా విద్యుత్ వినియోగదారుడు ముందుగా 1912కు ఫోన్ చేయగానే అట్టి ఫిర్యాదును స్వీకరించి, వివరాలు నమోదు చేసి, సమాచారాన్ని సంబంధిత అధికారికి అందించడంతో పాటు ఫిర్యాదుదారునికి మెసేజ్ రూపంలో అందుతుందని తెలిపారు. ఫిర్యాదులను ఉన్నత స్థాయి అధికారులు సమీక్షించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## ఎన్యూ మరేటర్లు కు శిక్షణ కార్యక్రమం

నడిగూడెం అక్టోబర్ 30( తెలంగాణ పత్రిక ) :నవంబర్ 6 నుంచి చేపట్టవలసిన సోషియో ఎకనామిక్ సర్వే పై మండల కేంద్రంలోని రైతు వేదిక నందు అధికారులు ఎన్యూ మరేటర్లు లకు బుధవారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా డీఎఫ్ఓ సతీష్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన గడువు మేరకు సోషియో ఎకనామిక్ సర్వే పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వం పేర్కొన్న 56 అంశాలపై పూర్తి సమాచారం సేకరించాలని శిక్షణ సందర్భంగా ఎన్యూ మరేటర్లు లను కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సరిత, ఎంపీడీవో సయ్యద్ ఇమామ్ ఎంపీఎస్ఓ ఉ పేందర్, ఏఈఓ పిచ్చయ్య ,ఎన్యూ మరేటర్లు తదితరులు పాల్గొన్నారు..

## ముస్లిం మైనార్టీలకు అండగా ఉంటా ఎమ్మెల్యే జారె

**అశ్వారావుపేట నియోజకవర్గ ప్రతినిధి, అక్టోబర్ 30, (తెలంగాణ పత్రిక)**అశ్వారావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా ముస్లిం మైనార్టీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని మైనారిటీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ సర్దార్ ఎమ్మెల్యేను కోరారు. అలాగే త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వం అందించబోయే ఇందిరమ్మ ఇండ్లలో ముస్లిం మైనారిటీలలో అర్హులైన వారికి లబ్ధి చేకూరేలా చూడాలని ముస్లిం మైనారిటీలకు అన్యాయం జరగకుండా ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని ఎమ్మెల్యే కు వినతి పత్రం అందించారు. ఈ క్రమంలో ముష్టిబండ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న మసీద్ నిర్మాణానికి సహకరించాలని అలాగే నియోజకవర్గ వ్యాప్తంగా శిదిలావస్థలో ఉన్న మసీద్ లు షాదీఖానాలు అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే ను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ



ముస్లిం మైనారిటీల అభివృద్ధికి కృషి చేస్తానని మైనారిటీల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అలాగే ముష్టిబండలో నూతనంగా నిర్మించే మసీదు నిర్మాణానికి సహకరిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ మైనారిటీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ సర్దార్, జిల్లా నాయకులు షేక్ గఫార్, దస్తగీర్, జానీ మియా, హబీబ్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు షేక్ బాజీ బాబు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ పోలీస్.. మీ పోలీస్..

### జిల్లా హెూం గార్డ్ ఆఫీసర్స్ పరేడ్ మరియు దర్బార్లో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల వారికి ఉన్న సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తాం.

నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్–30– తెలంగాణ పత్రిక:– జిల్లా పోలీస్ సాయుధ దళ ముఖ్య కార్యాలయంలో ఈరోజు హెూమ్ గార్డ్ ఆఫీసర్స్ తో పరేడ్ నిర్వహించారు. పరేడ్ నిర్వహించడం వల్ల సిబ్బందికి విధుల్లో క్రమశిక్షణ అలవర్చుకుంటారు మరియు శారీరక దృఢత్వం పెరుగుతుంది. తరువాత దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా .జి. జానకి షర్మిల సిబ్బంది యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల్ని త్వరితగతిన పరిష్కరించాలని సంబధిత అధికారులకు సూచించారు. ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ.. జిల్లా పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ స్టేషన్, ట్రాఫిక్ నియంత్రణ, క్రైం మరియు అన్ని ప్రధాన కార్యాలయాలలో హెూమ్ గార్డ్ విభాగం ఎంతో సమర్థవంతంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. ఎన్నో సమస్యాత్మక పరిస్థితుల్లో, పండుగల బందోబస్తు, ఎన్నికల బందోబస్తు నిర్వహణ, గణేష్ నిమజ్జనం ఊరేగింపు వంటి విధుల నిర్వహణలో వీరి పాత్ర చాలా ప్రశంసనీయం అని అన్నారు. అధికారుల యొక్క పిల్లలు చదువులో చదవాలని అలాగే రాష్ట్రీయ జాతీయస్థాయిలో ఆటల్లో క్రీడల్లో రాణించాలని దానికి తగినంత తోడ్పడు ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. హెూమ్ గార్డ్ ఆఫీసర్స్ యొక్క పిల్లలు ఉన్నత చదువుల కోసం మరియు ఉన్నత ఉద్యోగాల కోసం ఎగ్జామ్స్ ప్రిపేర్ అయ్యే వారికి సహాయం చేస్తామని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ విధులను క్రమశిక్షణాయుతంగా నిర్వర్తించి, బాధ్యత యుతంగా మెదగాలని తెలియజేశారు. ప్రతి ఒక్క సిబ్బంది విధులలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా క్రమశిక్షణతో విధులను నిర్వర్తించాలని తెలియజేశారు. పనిచేసిన వారికి గుర్తింపు ఉంటుందని అదేవిధంగా పనికి తగిన ఫలితం కూడా అందేలా చూస్తానని తెలియజేశారు. ప్రలోభాలకు లోను కావద్దని మరియు ఎవరైనా బాధ్యత రహిత కార్యకలాపాల కోసం ప్రోత్సహిస్తే వెంటనే అలాంటి వారి వివరాలు తెలియజేయాలన్నారు. ఉల్లాసంగా ఉండాలని మానసిక ఒత్తిడికి లోను కావద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పితో పాటు ఆర్ఐ లు శేఖర్, రామ్ నిరంజన్, రమేష్, రామ కృష్ణ,





ఆర్ఎస్ఐలు వినోద్, దేవేందర్, రవి కుమార్, రాజ శేఖర్, సాయి కృష్ణ మరియు హెూమ్ గార్డ్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

## కొదురుపాక పల్లె ప్రకృతి వనం ఎదురుగా వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీరు

### పైపులైన్ లీకేజ్, వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీరు



**బోయినిపల్లి. అక్టోబర్. 27.( తెలంగాణ పత్రిక)** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కొదురుపాక గ్రామంలో పల్లే ప్రకృతి వనం ఎదురుగా రోడ్డుపై మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ, అవడం వల్ల నీరు వృధాగా పోతున్న మంచినీరు కోదురుపాక నుండి వెంకట్రావుపల్లి రోడ్డు మార్గంలో కోదురుపాక రోడ్డు పక్కన వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీరు. చూసి చూడనట్లు ఉంటున్న అధికారులు ఈ పైప్ లైన్ లీకేజ్ ని యుద్ధ ప్రాతిపదికన పైప్ లైన్ లీకేజ్ ని అరికట్టి గ్రామస్తులకు మంచినీటిని అందుబాటులోకి తేవాలని కోదురుపాక గ్రామస్తుల విజ్ఞప్తి చేస్తున్నారు.

# శిధిల వ్యవస్థలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవనం నిర్మించాలని

### విద్యార్థి నిరుద్యోగ జెఏసి ఆధ్వర్యంలో 200 మంది విద్యార్థుల ఆందోళన ర్యాలీగా వెళ్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పిం చిన విద్యార్థి జేఏసీ పోన్న రమేష్



**సిర్పూర్ కాగజ్ నగర్ అక్టోబర్ 30, తెలంగాణ పత్రిక** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, సిర్పూర్(టి) నియో జకవర్గంలోని సిర్పూర్ కాగజ్నగర్ మండలంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల శిధిల వ్యవస్థలో ఉ న్నదని ఎప్పుడు ఏం జరుగుతుందో భయం గుప్పెట్లో విద్యార్థులు ఆందోళన చెందుతున్నా రని,ఈరోజు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు రోడ్డు బాట పట్టారు.విద్యార్థి నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో 200 మంది విద్యార్థులు ప్రభు త్వ జూనియర్ కళాశాల నుండి, సబ్ కలెక్టర్ కార్యా లయం వరకు ర్యాలీగా వెళ్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నూతన భవ నాన్ని నిర్మించాలని సబ్ కలెక్టర్ కార్యాలయ సిబ్బందికి వినతి పత్రం సమర్పించారు.అనంతరం కళాశాల విద్యార్థులు, కాం గ్రెస్ పార్టీ నాయకులు ముజ్జమిల్ ఉద్దీన్ అహ్మద్ లతో కలసి విద్యార్థి నిరు ద్యోగ జేఏసీ జిల్లా కన్వీనర్ పోన్న రమేష్ మాట్లాడు తూ! ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 14 గ్రూపులలో 707 మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ విద్యను అభ్యసిస్తున్నారని వీరికి 24 తరగతి గదులు అవసరం ఉండగా 2017 సంవత్సరంలో నిర్మించిన భవనం శిధిల వ్యవస్థలో ఉందని అందులో 8 తర గతి గదులు మాత్రమే ఉన్నాయని అవి కూడా శిథిల వ్యవస్థలో ఉండ డంతో ఎప్పుడు ఏం జరు గుతుందోనని విద్యార్థులు భయాందోళన చెందుతు న్నారని, ఈ విద్యా సంవ త్సరం ఎంపీసీ ఉర్దూ మీడియం తొలగించారని, (ఒకేషనల్) వృత్తివిద్య విద్యార్థులకు కంప్యూటర్ ల్యాబ్ తో పాటు,స్వీపర్, వాచ్మెన్ అటెండర్,లేరని స్వచ్ఛమైన మంచి త్రాగు నీరు కూడా లేనందున విద్యార్థుల సంఖ్య తగ్గు తూ వస్తుందని ప్రసాదం శిథిల వ్యవస్థలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల కి



అదనపు తరగతి గదుల నూతన కళాశాల భవనాన్ని మంజూరు చేయాలని విద్యార్థులు ఆందోళన చెందుతూ రోడ్డు బాట ర్యాలీగా వెళ్లి కాగజ్నగర్ డివిజన్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో సిబ్బందికి వినతి పత్రం సమర్పించి డిమాండ్ చేశారు.లేని యెడల విద్యార్థుల ఆధ్వ ర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ముమ్మరం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నిరుద్యోగ జేఏసీ జిల్లా కన్వీనర్ పోన్న రమేష్, కాంగ్రెస్ యూత్ నాయ కులు ముజ్జంమిల్ ఉద్దీన్ అహ్మద్,ప్రభుత్వ జూని యర్ కళాశాలకు చెందిన 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## మదర్ థెరిస్సా మానసిక వికలాంగుల సెంటర్లో నేరేడు శిరీష బర్త్డే వేడుక!



**(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా అక్టోబర్ 30):** నేరేడు శిరీష బర్త్డే సందర్భంగా తెరిసా మానసిక వికలాంగుల సెంటర్లో నూతన వస్త్రాల పంపిణీ అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు బర్త్డే అంటే కుటుంబ సభ్యులతోనే కాకుండా కొంతమంది మానసిక వికలాంగులతో బర్త్డే అని జరుపుకుంటే వారికి కొంత ఆనందాన్నిచ్చినట్టు మనము కూడా ఎంతో ఆనందాన్ని పొందుతాం అనే సదుద్దేశంతో ఈరోజు నేరడ శిరీష యొక్క జన్మదిన కార్యక్రమం ఎంతో ఘనంగా జరిగింది.

## నర్సంపేట నర్సింగ్ కాలేజ్ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ గా సువత్సల



**నర్సంపేట అక్టోబర్ 30( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**నర్సంపేట మెడికల్ కాలేజ్ కు అనుబంధ నర్సింగ్ కాలేజ్ నూతన ఇంచార్జ ప్రిన్సిపాల్ గా సువత్సల నియమితులయ్యారు. మరియు వైస్ ప్రిన్సిపాల్ గా చంద్రకళ నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారిద్దరు బుధవారం మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ మోహన్ దాస్ ని మర్యాదపూర్వకంగా కలిసి పదవీ బాధ్యతలు స్వీకరించారు.

# కిష్టంపేట లో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణి

**(చందుర్తి మండలం. తెలంగాణ పత్రిక. అక్టోబర్ 30)**చందుర్తి మండలం కిష్టంపేట గ్రామపంచాయతీ కార్యాలయం సమీపంలో బుధవారం నలుగురు లబ్ధిదారులకు లక్ష కు పైగా విలువైన సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కిష్టంపేట, బండపల్లి మాజీ ఎంపిటిసి మొకానపెల్లి మంజుల దేవరాజు,మాట్లాడుతూ,అనారోగ్యాల పాలై ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకోలేని పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం లాంటి దని, నిరుపేదల అభివృద్ధే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రూపకల్పన చేస్తున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో ప్రతి గడప గడపకు కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను చేరవేస్తుందని వ్యాఖ్యానించారు . నియోజవర్గ వ్యాప్తంగా ప్రజలు ప్రమాదాలకు గురైన, అనారోగ్యాలపాలై ఆసుపత్రుల్లో చేరిన స్థానిక నాయకులకు సమాచారం ఇవ్వాలని విన్నవించారు. నియోజకవర్గ ప్రజల క్షేమమే తమకు ధైర్యం అని చెప్పుకొచ్చారు.లబ్ధిదారులు దారులు వుగిలే అమ్మాయి, లింగపెల్లి సునీత, మ్యాదరి రమ్య,సిందే అమూల్య ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి మరియు, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కోమటిరెడ్డి సత్తి రెడ్డి .బాణాల గంగారెడ్డి.మాజీ ఉప సర్పంచులు వుగిలే శ్రీనివాస్. భూమాండ్ల కొమురయ్య. కాంగ్రెస్ మండల బిసి సెల్ మండల అధ్యక్షులు పోతుగంటి రంజిత్.కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పెద్దోళ్ల శ్రీనివాస్ .నాయకులు.బాణాల లక్ష్మారెడ్డి. మ్యాదరి లచ్చయ్య.చిగుర్ల మల్లేశం. ఖైరగోని గోపి. పిట్టల రవి.గసికంటి రాములు. కోమటిరెడ్డి నాగిరెడ్డి.కొమ్ము పోషయ్య.మర్రి కింది రాములు గడ్డం రమేష్. గంగుల పర్శరాములు.

చిలివేణి రవి. కరీం. పిట్టల రవి.రాజమధు.మొకానపెల్లి సంజీవ్.వుగిలే నాగేశం. లింగంపల్లి శ్రీను.మ్యాదరి రాములు.పోతుగంటి రఘుపతి.తదితరులు పాల్గొన్నారు



# పిజెఆర్ స్ఫూర్తి డిగ్రీ కళాశాలలో డిజిటల్ ఫ్రాడ్ పై అవగాహన సదస్సు

### - - హాజరైన ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 30. తెలంగాణ పత్రిక**కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పీజేఆర్ స్ఫూర్తి డిగ్రీ కళాశాలలో బుధవారం విద్యార్థిని విద్యార్థులకు డిజిటల్ ఫ్రాడ్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కామారెడ్డి ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ వరప్రసాద్, అసిస్టెంట్ మేనేజర్ వీరేంద్ర ప్రసాద్ లు హాజరయ్యారని కళాశాల చైర్మన్ గురువేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్లు మాట్లాడుతూ డిజిటల్ ఫ్రాడ్ కు గురి అయ్యే వారిలో ఎక్కువగా చదువుకున్న వారే ఉ ంటున్నారని వారికి సరైన అవగాహన లేకుండా లింకులను ఓపెన్ చేయడం వల్ల డిజిటల్ ఫ్రాడకు గురి అవుతున్నారు అన్నారు. మొబైల్ ఫోన్ వాడుతున్న సమయంలో మనం జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం కళాశాల

చైర్మన్ గురువేందర్ రెడ్డి మాట్లాడుతూ డిజిటల్ ఫ్రాడ్ పై విద్యార్థులకు విధిగా అవగాహన అవసరం అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి డిజిటల్ ఫ్రాడ్ పై అవగాహన కలిగి తోటి వారికి అవగాహన కలిగించేలా అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ విజయ్ కుమార్ గౌడ్, వైస్ ప్రిన్సిపల్ కృష్ణ ప్రసాద్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కనకయ్య, అధ్యాపక బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ పార్టీ విజయం సాధించడం గర్వంగా ఉంది

### ఎమ్మెల్యే కోవలక్ష్మి

**ఆసిఫాబాద్ అక్టోబర్ 30:(తెలంగాణ పత్రిక )**విద్యుత్ చార్జీల భారం ప్రజల పై పడకుండా ప్రభుత్వ కుట్రను బి ఆర్ ఎస్ పార్టీ విఫలం చేసి విజయం సాధించిన సందర్భంగా ఆసిఫాబాద్ ఎమ్మెల్యే శ్రీమతి.కోవలక్ష్మి వారి నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పది సంవత్సరాల కేసీఆర్ ప్రభుత్వంలో ఏనాడూ విద్యుత్ చార్జీలు పెంచకుండా 24గం.లు నాణ్యమైన విద్యుత్ అందిస్తే ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అమలు కానీ హామీలు ఇచ్చి గద్దెనెక్కి ప్రజలపై చార్జీల భారాన్ని మోపటానికి చేసిన ప్రయత్నాన్ని కేటీఆర్ చాకచక్యంగా వ్యవహరించారన్నారు, ఉమ్మడి రాష్ట్రం నుండి మొదలు కొని ఇప్పటి వరకు ప్రధాన ప్రతిపక్షం యొక్క వాదనలోని సహేతుకతను న్యాయాన్ని విని సంపూర్ణముగా ఛార్జీల పెంపును ఈ ఆర్ సి తిరస్కరించడం ఇదే



మొదటిసారని 18500 కోట్ల భారాన్ని ప్రజలపై పడకుండా బి ఆర్ ఎస్ పార్టీ విజయం సాధించడం గర్వంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ అలిబిన్ హైమద్,బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జబరి.రవీందర్,తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు బుర్సా. పోచయ్య,బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు అన్సర్,సాజిద్,రవి మాజీ సర్పంచులు,ఎంపిటిసిలు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# దేశ ప్రజలకు కల్పించిన గొప్ప ఆయుధం ఓటు హక్కు

### ట్రస్మా ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమం





మందమర్రి, అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక):–ఓటు హక్కు దేశ ప్రజలకు కల్పించిన గొప్ప అవకాశం ఆయుధం అని ట్రస్మా జిల్లా అధ్యక్షుడు దామెర్ల సిద్ధయ్య తెలిపారు. పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో బుధవారం ట్రస్మా మండల కమిటీ ఆధ్వర్యంలో పట్టణ మార్కెట్ కమిటీ సహకారంతో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిద్ధయ్య మాట్లాడుతూ, ఓటరు నమోదు కార్యక్రమం అక్టోబర్ 30 నుండి నవంబర్ 5 వరకు కొనసాగుతుందని తెలిపారు. ఓటరు నమోదు కోసం దరఖాస్తు చేసుకునేవారు తప్పనిసరిగా నవంబర్ 6 2021 కంటే ముందే గ్రాడ్యుయేట్ ఉత్తీర్ణత కలిగి ఉండాలని సూచించారు. గతంలో ఓటర్ నమోదు చేసుకున్నవారు సైతం మరల తప్పకుండా దరఖాస్తు చేసుకోవాలని, లేనిపక్షంలో వారు తమ ఓటు హక్కును కోల్పోతారని తెలిపారు. ఓటు హక్కు నమోదు చేసుకునేవారు తమ ఆధార్ కార్డు, డిగ్రీ మెమో లేదా ప్రొవిజనల్ సర్టిఫికెట్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో జిరాక్స్ లు, ఆధార్ లింక్ అయిన మొబైల్ నెంబర్ లతో నవంబర్ 6 లోపు ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు. యువత పట్టభద్రులు అందరూ ఓటు నమోదు చేసుకోవాలన్నారు. పట్టభద్రులైన అందరూ చట్టసభలోకి అర్హులైన వారిని ఎన్నుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా కోశాధికారి ఉదారి చంద్రమోహన్ గౌడ్, రాష్ట్ర జాయింట్ కార్యదర్శి రామ్ వేణు, మండల అధ్యక్షుడు ఉ ప్పలయ్య, గౌరవ అధ్యక్షుడు పోలు శ్రీనివాస్, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు తమ్మిశెట్టి విజయ్, మార్కెట్ కమిటీ సభ్యులు ట్రస్మా నాయకులు పి వెంకటేశ్వరరావు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, యువతీ యువకులు పాల్గొన్నారు.

# లవర్స్ కి అడ్డగా మారిన మిడ్ మానేర్ డ్యాం

బోయినపల్లి, తెలంగాణ పత్రిక అక్టోబర్ 30:రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి కొదురుపాక గ్రామం మిడ్ మానేర్ డ్యాం కట్ట పైన ఎటు చూసినా ప్రేమ జంటలు విచ్చల విడిగా ఉంటున్నారు వీరి వలన మిడ్ మానేరు చూసి వెళ్లే విహార యాత్రులకు వచ్చు వారికి మరియు పిల్లలకి ఇబ్బందిగా మారిపోయింది పైగా వారిని ఎవరైనా మందలిస్తే నాయకులు అధికారులు తెలుసు అని దురుసుగా ప్రవర్తిస్తున్నారు దయచేసి ఈ యొక్క సమస్య పై చర్యలు తీసుకోవాలి అని సంబంధిత అధికారులను అక్కడి ప్రజలు కోరుతున్నారు.

